WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, ఏప్రిల్ 11, 2024 | సంపుటి - 20 | సంచిక 211 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## కెటిఆర్ పోస్ట్‌కు సమంత కామెంట్
### వైరల్‌గా మరిన పోస్ట్





హైదరాబాద్,ఏప్రిల్10(నినాదం న్యూస్):

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటారు. రాజకీయ, సామాజికంగా, అత్యవసరమైన వారి అభ్యర్థనలకు సైతం స్పందిస్తుంటారు. అయితే, తాజాగా కేటీఆర్ ఓ ఇంట్రస్టింగ్ పోస్ట్ చేశారు. ఆ పోస్ట్‌కు సినీ నటి సమంత కామెంట్ చేశారు. దాంతో ఆ పోస్ట్ కాస్తా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు

- ఎడిటర్, నినాదం

## ఆర్థిక మాంద్యానికి అడ్డుకట్ట వేయాలి

ధరల పెరుగుదలను అరికట్టాలి

ప్రజలకు అందుబాటులోకి రావాలి

04

న్యూఢిల్లీ :

ధర పెరిగినంత మాత్రాన పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించ లేము. కనుక వాటికోసం మనం వెచ్చించే మొత్తం పెరిగింది. ఐతే కార్మికుల, ఉద్యోగుల వేతనాలు మొత్తం మీద పెరగలేదు. దీంతో మనం ఇతర వస్తువుల వినియోగాన్ని తగ్గించివేస్తున్నాం. ఇతర సరుకుల వినియోగం ఎప్పుడైతే తగ్గిందో, ఆ మేరకు ఆయా రంగాలలో మాంద్యం ఏర్పడుతుంది. దీనిని నివారించడానికి ప్రభుత్వం పూనుకోవాలి.



## దేవుడి ఫోటోతో కాదు.. మోడీ ఫోటోతో రండి

కరీంనగర్‌కు ఏం చేశారో వినోద్, బండి చెప్పాలి

అంజన్న ఆశిస్సులతో 17 ఎంపి స్థానాలు మావే

మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



జగిత్యాల: దేవుడు మీకేనా.. మాకు కాదా.., దేవాలయాలకు ఏం చేశావ్ బండి సంజయ్ అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. రాముడి పేరుతో రాజకీయాలు మానాలని అన్నారు. దేవుడు అందరికీ దేవుడేనని అన్నారు. మంగళ సూత్రాన్ని అమ్ముకున్న నీకు కోట్ల రూపాయల ఆస్తులు ఎక్కడివని నిలదీశారు.

04

## గుప్తనిధుల తవ్వకాలపై
# దర్యాప్తు ముమ్మరం

- జిల్లా పోలీస్ బాస్ స్పెషల్ ఫోకస్, రంగంలోకి నిఘా టీం
- నందులబోడ గుట్టల్లో కొనసాగుతున్న తవ్వకాలు ?
- తవ్వకాల వద్ద కుళ్ళిపోయిన మేక తల లభ్యం
- బంగారు విగ్రహాన్ని మహారాష్ట్రలో అమ్మినట్లు అనుమానాలు





జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి (నినాదం న్యూస్) :

చిట్యాల మండలంలోని వరికోలుపల్లి నందులబోడ గుట్టల్లో గుప్త నిధుల తవ్వకాలు కొనసాగుతూనే ఉన్నాయి. పురాతన బంగారు విగ్రహం లభ్యమైనట్లు, దానిని మహారాష్ట్రలో విక్రయించినట్లుగా పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గుప్తనిధుల కోసం ముఠా సభ్యులు తవ్విన చోట మేక తల లభ్యం కావడం అనేక అనుమానాలకు తావిస్తోంది. గుప్తనిధుల తవ్వకాలపై పోలీసులు సైతం ప్రత్యేక దృష్టి సారించి, దర్యాప్తును ప్రారంభించినట్లు తెలిసింది. ఈ ఘటనపై నిఘా వర్గాలు సైతం దృష్టి సారించినట్లు తెలిసింది. సమాచారం కోసం గ్రామంలోని ఏ వ్యక్తిని ఆరా తీసినా దాటవేయడంతో పై వాదనలకు బలం చేకూరుతోంది. గుప్తనిధుల తవ్వకాలు గత 15 రోజుల క్రితం జరిపినట్లుగా సంఘటన స్థలంలో ఉన్న మేక తల ను బట్టి తెలిసింది. గ్రామంలోని ఓ నలుగురు వ్యక్తులకు గుప్త నిధుల తవ్వకాలలో ప్రావీణ్యత ఉందని గ్రామస్తులు చెబుతున్నారు.

02

## ప్రతిష్టాత్మకంగా
# మల్కాజిగిరి

### వ్యూహాలు రచిస్తున్న సీఎం రేవంత్



మల్కాజిగిరి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి కీలకంగా మారింది. ఇక్కడి నుంచి ఎంపిగా గెలిచిన రేవంత్ రెడ్డి సిఎం కావడంతో.. ఇప్పుడీ సీటు ప్రతిష్టాత్మకంగా మారింది. అలాగే తెలంగాణ నుంచి ఎక్కువ సీట్లు గెలవడం కూడా సిఎం రేవంత్ రెడ్డికి అవసరం. లేకుంటే కాంగ్రెస్ ప్రతిష్ట మసకబారగలదు. తాజా ఎన్నికల్లో తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

బిజెపి కూడా పట్టుదలగా భావిస్తున్న సీటు

పలు నియోజకవర్గాల్లో గట్టి పోటీ

హైదరాబాద్,ఏప్రిల్10(నినాదం న్యూస్):

ఈ క్రమంలో అనేక సీట్లను దక్కించుకోవడం కోసం రేవంత్ సొంతంగా వ్యూహాలు రచిస్తున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ.. ఆ తర్వాత జరిగిన సార్వత్రిక బరిలో నిలిచిన రేవంత్ మల్కాజిగిరి నుంచి విజయం సాధించారు. రాజకీయంగా మరింత ఉన్నతస్థాయికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలోనే మల్కాజిగిరిలో ఈసారి అలాంటి సీన్ రిపీట్ కానుందా అనే ఆసక్తి నెలకొంది. రాష్ట్రంలో ప్రస్తుతం అత్యంత కీలక పదవుల్లో ఉన్న ఇద్దరు నేతలకు 2019 ఎన్నికలు పూర్తిగా కలిసి వచ్చాయని చెప్పవచ్చు. కొడంగల్‌లో ఓడిన రేవంత్‌రెడ్డి.. 2019 ఏప్రిల్‌లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో విజయదుందుభి మోగించారు. గ్రేటర్‌లోని మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి తన సమీప ప్రత్యర్థిపై 80,392 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. అలాగే, అంబర్‌పేటలో ఓడిపోయిన కిషన్‌రెడ్డి.. సికింద్రాబాద్ పార్లమెంట్ నుంచి బరిలోకి దిగి విజయకేతనం ఎగురవేశారు.

తరువాయి 2లో..

2018 డిసెంబర్ 7న జరిగిన శాసనసభ ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి చెందారు. అలాగే, నగరంలోని అంబర్‌పేట అసెంబ్లీ నుంచి ప్రస్తుత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పోటీచేసి కొద్దిపాటి తేడాతో ఓటమి పాలయ్యారు. అయితే, పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న ఇద్దరు నేతలను అసెంబ్లీ ఎన్నికలు తీవ్ర నిరాశకు గురిచేసినప్పటికీ.. పార్లమెంట్ ఎన్నికలు వరంగా మారాయి.

## హోర్డింగ్‌లకు సంబంధించిన
# లెక్కలు చెప్పాల్సిందే

ప్రచురణకర్తల పేర్లను తెలపాల్సిందే

రాజకీయ పార్టీలకు ఎన్నికల సంఘం షాక్




న్యూఢిల్లీ:

రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. హోర్డింగ్‌లకు సంబంధించిన లెక్కలను సైతం వెల్లడిరచాలని సూచించింది. దీనికి సంబంధించి ప్రచురణకర్తల పేర్లను ప్రకటించాలని ఆదేశించింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసే హోర్డింగ్స్ విషయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం జాయింట్ డైరెక్టర్ అనూజ్ చండక్ ఓ ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థుల ప్రచార ఖర్చును అంచనా వేయడానికి హోర్డింగ్స్‌పై ప్రచురణ కర్తల పేర్లు తప్పనిసరిగా ముద్రించాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇటీవల కాలంలో

తరువాయి 2లో..

## వర్షాకాలం ముగిసే వరకు నీటి ఎద్దడి
# రాకుండా చూడాలి

నిరంతరాయంగా ఇదే పద్ధతిని కొనసాగించాలి

కలెక్టర్లతో వేసవి నీటి ఎద్దడిపై సిఎస్ సమీక్ష



హైదరాబాద్, ఏప్రిల్10(నినాదం న్యూస్):

రాష్ట్రంలో తాగునీటి పరిస్థితి, వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, పాఠశాలల్లో అత్యవసర నిర్వహణ పనులు, వడ దెబ్బ నివారణ చర్యల పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈరోజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో తాగునీటి పరిస్థితిని నిశితంగా పరిశీలించి, నిరంతరాయంగా నీటి సరఫరా జరిగేలా అద్భుతమైన టీమ్ వర్క్ చేసినందుకు జిల్లా కలెక్టర్లను ఆమె అభినందించారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు కలెక్టర్ల వద్ద తగినన్ని నిధులు అందుబాటులో ఉంచామని ఆమె అన్నారు.

తరువాయి 2లో..

## కవిత కేసులో సిబిఐ ఇంటరాగేషన్
### సవాల్ చేస్తూ కవిత పిటిషన్

26కు వాయిదా వేసిన కోర్టు



వివరాలు 2లో..

## టెట్ దరఖాస్తులు 20వరకు
# పొడిగింపు

హైదరాబాద్:

టీఎస్ టెట్`2024కు దరఖాస్తు చేయలేక పోయినవారికి తెలంగాణ విద్యాశాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. టెట్ అప్లికేషన్ దరఖాస్తు సమర్పణ గడువును ఏప్రిల్ 20 వరకు పొడగిస్తున్నట్టు ప్రకటించింది. ఏప్రిల్ 11 నుంచి 20 వరకు అభ్యర్థులకు ఎడిట్ అప్షన్ ఇస్తున్నట్టుగా పేర్కొంది. ఈ మేరకు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ సర్క్యులర్ జారీ చేశారు. మార్చి 22న ప్రకటించిన నోటిఫికేషన్ ప్రకారం ఏప్రిల్ 10 అప్లికేషన్లకు గడువు ముగియాల్సి ఉంది.

## కేజ్రీవాల్ అభ్యర్థనను తోసిపుచ్చిన కోర్టు

లాయర్లను కలిసేందుకు అదనపు సమయం కోరిన కేజ్రీ



వివరాలు 2లో..

## రాధాకిషన్ రావుకు 12 వరకు
# రిమాండ్ పొడిగింపు

ఒక్కొక్కరే బయటకు వస్తున్న బాధితులు

షేర్లు బలవంతంగా రాయించుకున్నట్లు కేసు

హైదరాబాద్:

ఫోన్ ట్యాపింగ్ కేసు టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావుకు ఈనెల 12 వరకు నాంపల్లి కోర్టు రిమాండ్ పొడిగించింది. నేటితో రాధాకిషన్ రావు కస్టడీ ముగియడంతో ఆయనను ఉదయం నాంపల్లి కోర్టులో పోలీసులు హాజరుపరిచారు. దీంతో రాధాకిషన్‌కు ఈ నెల 12 వరకు రిమాండ్ కొనసాగిస్తున్నట్ల కోర్టు తెలిపింది.





# కాంగ్రెస్‌ను పడగొట్టే ఖర్మ మాకు లేదు

రాముడికి మొక్కుదాం.. బిజెపిని తొక్కుదాం

ఫోన్ ట్యాపింగ్ కాదు..మంచినీళ్లపై దృష్టి పెట్టండి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

02

హైదరాబాద్, ఏప్రిల్10(నినాదం న్యూస్):

రాముడు మాకు కూడా దేవుడే. రాముడికి మొక్కుదాం.. ఓటుతో ఎన్నికల్లో బీజేపీని తొక్కుదాం అంటూ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఘట్‌కేసర్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన ఖర్మ మాకు లేదు అన్నారు కేటీఆర్.

నినాదం



# కెటిఆర్ పోస్ట్‌కు సమంత కామెంట్

**మొదటిపేజీ తరువాయి**

సమంత కామెంట్‌కు నెటిజన్లు సమాధానాలు ఇస్తున్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తరువాత కేటీఆర్.. నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలు సైతం ఉండటంతో నిత్యం సభలు, సమావేశాల్లో పాల్గొంటున్నారు. మరోవైపు.. అధికార పక్షం నుంచి వస్తున్న విమర్శలు, ఆరోపణలు, కేసులను ఎదుర్కొంటూ బిజీ బిజీగా గడిపేస్తున్నారు. ఈ క్రమంలో ఇన్‌స్టాగ్రామ్‌లో కేటీఆర్ ఒక పోటో షేర్ చేశారు. చుట్టూ జనాల మధ్య తాను చిరునవ్వులు చిందిస్తూ ఉన్న ఫోటోను పోస్ట్ చేశారు కేటీఆర్. ఆ ఫోటోకు క్యాప్షన్ కూడా పెట్టారు. 'జీవితం మిమ్మల్ని ఎలాంటి పరిస్థితుల్లోకి నెట్టినా.. చిరునవ్వుతో ఎదుర్కోవాలి' అంటూ క్యాప్షన్ పెట్టారు. కేటీఆర్ ఫోటోకు ఫస్ట్ కామెంట్ సమంత చేసింది. కేటీఆర్ షేర్ చేసి ఫోటోను లైక్ చేయడమే కాకుండా.. ఆ ఫోటోకు 'నమస్తే' ఎమోజీని కామెంట్‌గా పెట్టింది సమంత. దీంతో ఈ ఫోటో కాస్తా వైరల్ అయ్యింది. సమంత కామెంట్‌పై నెటిజన్లు రకరకాల కమెంట్స్, అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# గుప్తనిధుల తవ్వకాలపై దర్యాప్తు ముమ్మరం

**మొదటిపేజీ తరువాయి**



తవ్వకాల కోసం విజయవాడ నుండి ప్రత్యేక పూజారిని రప్పించి తవ్వకాలు చేపట్టినట్టుగా అనుమానాలు వ్యక్తం అవుతున్నారు. తవ్వకాలలో పురాతన బంగారు లక్ష్మీ నరసింహ స్వామి రెండు ఫీట్ల విగ్రహం లభ్యమైనట్లు తెలిసింది. విజయవాడ నుండి వచ్చిన ముఠా సభ్యులకు గ్రామస్తులకు మధ్య విక్రయంలో సయోధ్య కుదరకపోవటంతో మహారాష్ట్ర కు తరలించి విక్రయించినట్లు తెలిసింది.లభ్యమైన బంగారు విగ్రహం విలువ సుమారు 25 నుండి 30 కోట్ల వరకు ఉంటుందని భావిస్తున్నారు. విజయవాడ నుండి వచ్చిన ముఠా సభ్యులు రూ 7 కోట్ల నుండి 8 కోట్ల వరకు బేరసారాలు కొనసాగించినట్లు గా తెలిసింది. ఏది ఏమైనా గుప్తనిధుల తవ్వకాల విషయం జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. గుప్తనిధుల తవ్వకాల విషయం లో పోలీసులు ప్రారంభించిన దర్యాప్తును వేగవంతం చేయాలని గ్రామస్తులు భావిస్తున్నారు.

## హోర్డింగ్‌లకు సంబంధించిన


# లెక్కలు చెప్పాల్సిందే

**మొదటిపేజీ తరువాయి**

ప్రచురణ కర్తల పేర్లు లేకుండా ఎన్నికల ప్రచారానికి సంబంధించిన బ్యానర్లు, హోర్డింగ్స్ ఎక్కువుగా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఎన్నికల సంఘం రంగంలోకి దిగి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికలు జరిగే అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలి ప్రాంతాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయని అధికారులు తెలిపారు. అలాగే ఎన్నికల సంబంధిత సామాగ్రి, హోర్డింగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఈసీ సూచించింది. ఛీఫ్ ఎలక్షన్ కమీషనర్ రాజీవ్ కుమార్, జ్ఞానేష్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అనూజ్ చండక్ తెలిపారు. ప్రజాప్రతినిధ్య చట్టం 1951 ప్రకారం ఎన్నికల ప్రచారంతో సంబంధం ఉన్న కరపత్రాలు, పోస్టర్లు, ప్లకార్డులు, బ్యానర్లపై ప్రచురుణ కర్త పేరు లేకుండా ముద్రించడానికి వీలులేదన్నారు. అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ప్రభుత్వ ఖర్చుతో రాజకీయ ప్రకటనలు ఇవ్వరాదని తెలిపారు. ప్రతి రాజకీయ పార్టీ తమ ప్రకటనలను ముందుగానే సర్టిఫికిషేన్ చేయించుకోవాలని ఎన్నికల సంఘం అధికారులు సూచించారు.

# రాధాకిషన్ రావుకు 12 వరకు రిమాండ్ పొడిగింపు

**మొదటిపేజీ తరువాయి**



జైల్‌లో లైబ్రరీకి వెళ్లేందుకు అనుమతించడం లేదని ఈ సందర్భంగా కోర్టుకు రాధా కిషన్ తెలిపారు. జైల్ సూపరింటెండెంట్‌ను కూడా కలవనీయడం లేదని ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులను కోర్టు ప్రశ్నించింది. లైబ్రరీతో పాటు జైలు సూపరింటెండెంట్‌ను కలిసేలా అనుమతిస్తూ కోర్టు ఆదేశించింది. ఇకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టు అయిన మాజీ టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధా కిషన్ రావు బాధితులు ఒక్కొక్కరిగా బయటకొస్తున్నారు. 2024 ఏప్రిల్ 4 బుధవారం నాడు టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావు పై మరో కేసు నమోదైంది. క్రియా హెల్త్ కేర్ సంస్థ డైరెక్టర్లతో కలిసి తనపై ఉన్న షేర్లు బలవంతంగా రాయించుకున్నారని చైర్మన్ వేణుమాధవ్ చెన్నుపాటి జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించారు. అంతే కాక తనపై ఉన్న యాజమాన్య హక్కులను కూడా మార్పిడి చేశారని బాధితుడు పోలీసులకు తెలిపారు. దీంతో జూబ్లీహిల్స్ పోలీసులు రాధా కిషన్ రావుతో సహా ఇన్ స్పెక్టర్ గట్టుమల్లు, ఎస్ ఐ మల్లికార్జున్ పలువురు పోలీస్ అధికారులపై కేసు నమోదు చేశారు. 2018 నవంబర్ లో తనను టాస్క్ ఫోర్స్ ఆఫీస్ తీసుకువెళ్లి పత్రాలపై బలవంతంగా సంతకాలు చేయించారని వేణుమాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాధా కిషన్ రావు అరెస్ట్ కావడంతో జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసానని తెలిపారు. రాధాకిషన్ తో సహా నలుగురు అధికారులపై ఐపీసీ సెక్షన్ 386,365,341, 120(బీ) రెడ్ విత్ 34 సె`టక్షైన్ల కింద కేసు నమోదు చేసినట్టు తెలుస్తుంది. మరోవైపు రాధా కిషన్ రావుకు ఏప్రిల్ 12వరకు రిమాండ్ పొడిగించింది నాంపల్లి కోర్టు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టైన ఆయన ప్రస్తుతం చంచల్ గూడ జైల్లో ఉన్నారు. ఇవాళ్టితో రాధా కిషన్ రావు కస్టడీ ముగియడంతో కోర్టులో హాజరుపరిచారు పోలీసులు. ఈ సందర్భంగా చంచల్ గూడ జైలులో జైలు సూపరిండెంట్ ను కలవనివ్వడం లేదని.. లైబ్రరీకి వెళ్లనివ్వడం లేదంటూ మేజిస్ట్రేట్ దృష్టికి తీసుకొచ్చారు రాధా కిషన్ రావు. సూపరిండెంట్ ను కలిసేందుకు అలాగే.. లైబ్రరీకి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని మేజిస్ట్రేట్ ఆదేశించింది. అనంతరం రాధా కిషన్ రావును చంచల్ గూడ జైలుకు తరలించారు పోలీసులు.

# వర్షాకాలం ముగిసే వరకు నీటి ఎద్దడి రాకుండా చూడాలి

**మొదటిపేజీ తరువాయి**

వర్షాకాలం ప్రారంభమయ్యే వరకు ఇదే విధమైన నిఘా కొనసాగించాలని, ప్రతిరోజూ పరిస్థితిని పర్యవేక్షించాలని ఆమె కలెక్టర్లను కోరారు. ప్రతి ఇంటికి సరిపడా నీటి సరఫరా ఉండేలా మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తాగునీటి పరిస్థితిని పర్యవేక్షించేందుకు నియమించిన ప్రత్యేక అధికారులు గ్రామాలను సందర్శించి నీటి సరఫరాలో జరుగుతున్న అంతరాయాల వివరాలను నేరుగా ప్రజల నుండి అడిగి తెలుసుకోవాలని ఆమె సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, దాన్యం శుభ్రపరిచే యంత్రాలు, టార్పాలిన్లు ఏర్పాటు చేశామన్నారు. పాఠశాలల్లో అత్యవసరంగా చేపట్టాల్సిన మరమ్మత్తు పనులపై ఆమె ప్రస్తావిస్తూ. నిధులు కూడా విడుదలయ్యాయని, పనులు ప్రారంభించేందుకు ఎన్నికల సంఘం నుంచి అవసరమైన అనుమతులు కూడా రావడంతో పనులు వేగవంతం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో నెలకొన్న వేడిగాలులపై జిల్లా టాస్కోఫర్స్ కమిటీలను ఏర్పాటు చేసి కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజరీ సిబ్బందికి అవగాహన కల్పించామన్నారు. ఆరోగ్య సదుపాయాలను పెంచడం తోపాటు వేడిగాలుల ఎక్కవ గా ఉన్న సమయంలో చేయకూడని పనులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఖడియో కాన్ఫరెన్స్ లో ప్రిన్సిపల్ సెక్రటరీ పీఆర్ అండ్ ఆర్డీ సందీప్ కుమార్ సుల్తానియా, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వెంకటేశం, సీడీఎంఏ దివ్య, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, సుదర్శన్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్న మాయం

**అధికారంలోకి రాగానే నయవంచన**
**జిత్తులమారి పార్టీలను తిప్పికొట్టాలి**
**గాడిదను గుర్రంగా నమ్మించే కుయుక్తులు**
**చంద్రముఖిగా వచ్చి రక్తం పీలుస్తాడు**
**వలంటీర్లను వద్దంటూనే పదివేలు ఇస్తాడట**
**నా పాలన బాగుందనడానికి ఇదే నిదర్శనం**
**మంచి జరగాలంటే మీ బిడ్డకే ఓటేయాలి**
**పల్నాడు ప్రచారంలో సిఎం జగన్ పిలుపు**

పల్నాడు:
జిత్తులమారి పార్టీలు మోసాలు, కుట్రలు చేస్తున్నాయంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. జిత్తులమారి చంద్రబాబు కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా 12వ రోజు బుధవారం సాయంత్రం పల్నాడు జిల్లా పిడుగురాళ్ల అయ్యప్పనగర్ బైపాస్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ మనం సిద్దం సిద్ధం.. అంటే.. వారికి యుద్ధంగా ప్రతిధ్వనిస్తోందన్నారు. ఈ ఎన్నికలు జగన్‌కు, చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కావు. ప్రజలకు, చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు. జగన్‌కు ఓటేస్తే.. ఇప్పుడున్న పథకాలు కొనసాగుతాయి. చంద్రబాబు అంటే ఎన్నికల ముందు గంగా.. అధికారం దక్కిన తర్వాత చంద్రముఖి. చంద్రబాబుకు ఓటేస్తే పేదవాళ్లు మోసపోతారు. ఇవి పేదల తలరాతను మార్చే ఎన్నికలు. మేం ఎప్పుడూ పేదల పక్షమే. జరుగుతున్న మంచి కొనసాగాలంటే జగన్‌కు ఓటేయాలి. బాబుకు ఓటేస్తే ఇప్పుడున్న పథకాలన్నీ ఆగిపోతాయి.. పచ్చమీడియా గాడిదను తీసుకొచ్చి గుర్రం అని ప్రచారం చేస్తాయని సీఎం జగన్ మండిపడ్డారు. అందుకే ఇవి కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కావని.. మనం వేసే ఓటుతో మన తలరాతలు మార్చే ఎన్నికలు అని సీఎం జగన్ అన్నారు. గత 58 నెలలుగా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను భరోసా అని అన్నారు. ఇది జగన్ కు చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కావని.. ప్రజలకు చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు అని అన్నారు. ఇందులో జగన్ పేదల పక్షపాతి అని అన్నారు. కాబట్టి, కుటుంబంలోని ప్రతి ఓటు వైఎస్ఆర్ సీపీకి వేయాలని పిలుపు ఇచ్చారు. ప్రతి ఒకరు లోతైన ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. జగన్ కు ఓటు వేస్తే ఇప్పుడు జరుగుతున్న మంచి అంతా కొనసాగుతుందని.. చంద్రబాబుకు ఓటు వేస్తే ఈ మంచి, పథకాలు అన్ని ఆగిపోతాయని అన్నారు. పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ల సమీపంలో అయ్యప్ప నగర్‌లో వైఎస్ఆర్ సీపీ మేమంతా సిద్ధం పేరుతో భారీ సభ నిర్వహించారు. చంద్రబాబు అంటేనే ఎన్నికల ముందు గంగ. అధికారం దక్కిన తర్వాత చంద్రముఖి. లకలక అంటూ పేదల రక్తాన్ని తాగే చంద్రముఖి. చంద్రబాబు గురించి ఎల్లో మీడియా చేస్తున్న ప్రచారం చూద్దాం. వీరు ఎంత ప్రమాదకారి అంటే.. వీరు చంద్రబాబుతో కూడబలుక్కొని ఒక గాడిదను తీసుకొస్తారు. ఆ గాడిదను గుర్రం అంటూ పదే పదే ఊదరగొడతారు. వీరి మోసపు రాజకీయాలు గత 30 ఏళ్లుగా చేసుకుంటూ వస్తూ ఉన్నారు. జాబు రావాలంటే బాబు రావాలని వీరు భ్రమ కల్పిస్తారు. 2014కు ముందు ఇవే చెప్పారు. చంద్రబాబు అధికారం లోకి ఇప్పటిదాకా మూడు సార్లు వచ్చారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్నారు. ఇంత సుదీర్ఘ సమయంలో మీ ఇంట్లో, చుట్టుపక్కల ఎవరికైనా గవర్నమెంట్ జాబు వచ్చిందా? మీ బిడ్డ జగన్ వచ్చాక ఏకంగా మీ గ్రామాల్లోనే సచివాలయాలు నిర్మించి అందులో లక్షా 30 వేల ఉద్యోగాలు నియామకం చేశాం. వారిలో నా ఎస్సీలు, నా బీసీలు, నా మైనారిటీలు 80 శాతం మంది పని చేస్తున్నారని జగన్ అన్నారు. మీ బిడ్డ అధికారంలోకి వచ్చాక ఒక్క వైద్య రంగంలోనే 54 వేల పోస్టులు భర్తీ చేశాడు. గతంలో ఇదే కాలంలో చంద్రబాబు కేవలం 32 వేల ఉద్యోగాలను మాత్రమే నియామకం చేశారు. మరి జాబు కావాలంటే బాబు ఒప్పుకున్నాడు. ఇన్నాళ్లూ వాలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు విషం చిమ్మారు. ఇప్పుడు వాలంటీర్లకు రూ. 10వేలు ఇస్తామంటున్నారు.. ఇంతకంటే జగన్ పాలనకు మీరిచ్చే సర్టిఫికెట్ ఏం ఉంటుంది?. ప్రజలు తిరగబడే సరికి చంద్రబాబు మారిపోయాడు. ఇప్పుడు వాలంటీర్లను మెచ్చుకుంటున్నారు. మంచి చేశాం కాబట్టే ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్నాం' అని సీఎం జగన్ పేర్కొన్నారు. దోచుకోవడం, దోచుకున్నది దాచుకోవడం బాబు మనస్తత్వం. అవ్వాతాలకు ఇంటి వద్దే అందాల్సిన పెన్షన్ ఆపారు. నిమ్మగడ్డ రమేష్‌తో ఈసీకి చంద్రబాబు ఫిర్యాదు చేయించారు. అవ్వాతాతలను ఇబ్బంది పడేలా చేశారు' సీఎం జగన్ ధ్వజమెత్తారు.

# జగన్‌ను భూస్తాపితం చేస్తేనే పీడవిరగడ

**రాష్ట్రంలో అగ్నికి వాయువు తోడైంది**
**నాకు అనుభవం ఉంది..పవన్‌కు పవర్ ఉంది**
**మా జెండాలు వేరైనా జఅఎండా ఒక్కటే**
**చీకటి పాలన అంతం కోం ఓట్లు చీకుండా పొత్తు**
**తణుకు ఉమ్మడి ప్రచారంలో టిడిపి అధినేత చంద్రబాబు**

తణుకు:
సీఎం జగన్ పాలనలో ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా మారాయని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని, జగన్‌ని భూస్థాపితం చేసి.. రాష్ట్రంలో చీకట్లను పారదోలుతామని స్పష్టం చేశారు. తణుకులో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో కలిసి బాబు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..'నాకు అనుభవం ఉంది.. పవన్ కళ్యాణ్ కు పవర్ ఉంది. రాష్ట్రంలో అగ్నికి వాయువు తోడైంది.రాష్ట్రానికి ఇక అన్నీ మంచి రోజులే. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి మూడు పార్టీలు కలిశాయి. జెండాలు వేరైనా.. అజెండా ఒక్కటే. జగన్ ను భూస్థాపితం చేయడమే ప్రధాన లక్ష్యం. చీకటి పాలనను అంతం చేయడానికి ఓట్లు చీలకూడదని చెప్పిన మొదటి వ్యక్తి పవన్ కళ్యాణ్. యువత కన్నెర్ర చేస్తే జగన్ లండన్ కు పారిపోతాడు. జగన్ చేతిలో చిప్ప పట్టుకుని ఎక్కడికి పోతాడో అప్పుడే చెప్పను.. పవన్ కళ్యాణ్, నేను చేసి చూపిస్తాం. 2014 నుంచి 2019వరకు ఏం జరిగిందో అర్థం చేసుకోండి. ఇప్పుడు ఏం జరుగుతుందో తెలుసుకోండి. వాలంటీర్లను ఉద్దేశించి తణుకు సభలో బాబు మాట్లాడారు. 'వాలంటీర్లు కంగారు పడవద్దు.. వాలంటీర్ల వ్యవస్థ కొనసాగుతుంది. రాజీనామాలు చేయవద్దు. మీకు అండగా ఉంటాం.అవసరమయితే పది వేలు కాదు, లక్ష రూపాయలు సంపాదించే మార్గం చూపిస్తా. కారుమూరి రూ.840 కోట్ల టీడీఆర్ బాండ్ల పేరుతో దోచుకున్నారు. తణుకులో జనసేన కార్యకర్తలపై దాడి చేశారు. అదే పవన్ కళ్యాణ్ కన్నెర్ర చేస్తే, ఆయన ఎక్కడ ఉంటారో తెలీదు. ధాన్యం తడిసిపోయిందని రైతులు అంటే వారిని బూతులు తిడతారు. అలాంటి మంత్రికి రైతులు బుద్ధి చెప్పాలి. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలి. అప్పుడే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

# కేజ్రీవాల్ అభ్యర్థనను తోసిపుచ్చిన కోర్టు

**న్యూఢిల్లీ:**
మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన ఢల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు తాజాగా మరో ఎదురుదెబ్బ తగిలింది. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న సమయంలో తన లాయర్లను కలిసేందుకు అదనపు సమయం ఇవ్వాలని కోరుతూ ఢల్లీ ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తిని ఢల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు బుధవారం కొట్టివేసింది. ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్న కేజ్రీవాల్‌కు వారానికి రెండుసార్లు మాత్రమే తన లాయర్లను కలవడానికి అనుమతి ఉంది. అయితే.. వారానికి ఐదుసార్లు కలిసేలా అనుమతి ఇవ్వాలని ఆయన కోర్టుని కోరారు. ఆ విజ్ఞప్తిని న్యాయస్థానం రిజెక్ట్ చేయడంతో.. ఇంతకుముందులా వారానికి రెండుసార్లు మాత్రమే లాయర్లను కలవడానికి వీలుంటుంది. మరోవైపు.. తన అరెస్ట్, రిమాండ్‌ని సవాల్ చేస్తూ ఢల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన కేజ్రీవాల్‌కు నిరాశే ఎదురైంది. అరెస్టు, రిమాండ్ చట్టవిరుద్ధం కాదని.. మనీలాండరింగ్‌పై ఈడీ తగిన ఆధారాలు చూపించిందని.. గోవా ఎన్నికలకు డబ్బు ఇచ్చినట్లు అప్రూవర్ చెప్పారని హైకోర్టు స్పష్టం చేసింది. తమ ముందు ఉంచిన ఫైల్స్, మెటీరియల్‌ని బట్టి చూస్తే.. 'మాండేట్ ఆఫ్ లా'ను ఇఆ అనుసరించిందని స్పష్టమవుతుందని తెలిపింది. ముఖ్యమంత్రికి ఒక న్యాయం, సామాన్యులకు మరో న్యాయం ఉండదని జస్టిస్ స్వర్ణకాంత శర్మతో కూడిన ధర్మాసనం తేల్చి చెప్పింది. దీంతో.. కేజ్రీవాల్ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. ఈమేరకు.. సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసినట్లు కేజ్రీవాల్ తరపు న్యాయవాది వివేక్ జైన్ తెలిపారు. తన అరెస్ట్‌పై హైకోర్టు చేసిన వ్యాఖ్యలె కూడా ఆ పిటిషన్‌లో అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇదిలావుండగా.. కేజ్రీవాల్ అరెస్ట్‌పై ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. తమ నేతని ఎదుర్కొనే ధైర్యం లేకే ఇలా అరెస్ట్ చేయించారంటూ ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించారు. తాజాగా ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం ఢల్లీ ముఖ్యమంత్రిని జైల్లో ఉంచాలని కోరుకుంటోంది. రెండు రోజుల క్రితం కేజ్రీవాల్ తన లాయర్‌ని కలిశారు. అప్పుడు ఆయన ఓ సందేశం ఇచ్చారు. ఎమ్మెల్యేలంతా తమ ప్రాంతాలకు వెళ్లి, ప్రజల సమస్యలను వినాలని ఆదేశించారు. దీని ఆధారంగా.. కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా విచారణ జరిపిస్తున్నారు. కుటుంబ సభ్యులు, న్యాయవాదుల్ని కలవకుండా అడ్డుకుంటామని బెదిరింపులకు పాల్పడుతున్నారని చెప్పుకొచ్చారు.

# కవిత కేసులో సిబిఐ ఇంటరాగేషన్

## - సవాల్ చేస్తూ కవిత పిటిషన్

**న్యూఢిల్లీ:** ఢల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సీబీఐ ఇంటరాగేషన్ చేయడాన్ని కవిత తరపు న్యాయవాదులు తప్పుబట్టారు. సీబీఐ ప్రశ్నించడాన్ని సవాల్ చేస్తూ ఢల్లీ రౌజ్ అవెన్యూ కోర్టులో కవిత పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై బుధవారం కోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై ఈనెల 26న సీబీఐ ప్రత్యేక కోర్టులో విచారణ జరుగనుంది. ఇప్పటికే కోర్టులో వాదనల సందర్భంగా కవితను తీహార్ జైల్లో విచారించామని కోర్టుకు సీబీఐ తెలిపింది. అయితే పిటిషన్‌పై రిప్లై కాపీ ఇవ్వలేదు. దీనిపై రిప్లై ఇవ్వాల్సిన అవసరం లేదని సీబీఐ తెలిపింది. అటు కవిత తరపున రాణా, మోహిత్ రావు వాదనలు వినిపించారు. సీబీఐ తమకు రిప్లై కాపీ ఇవ్వలేదని కవిత తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. సీబీఐ విచారణపై శనివారం సాయంత్రం 5:30 గంటలకు ఆర్డర్ వచ్చిందని తెలిపారు. అయితే కవితను 6వ తేదీన మధ్యాహ్నం 12:30 గంటలకే సీబీఐ విచారించిందని చెప్పారు. ఆర్డర్ రాకుండానే సీబీఐ విచారణ జరిపిందని కవిత తరపు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. ముందుగా విచారించాలంటే మరోసారి అప్లికేషన్ దాఖలు చేయాల్సి ఉంటుందని జడ్జి సూచించారు. దీంతో 26వ తేదీన వాదనలు వినిపించేందుకు సిద్ధంగా ఉన్నామని సీబీఐ చెప్పింది. ఈ క్రమంలో ఈ కేసు తదుపరి విచారణను కోర్టు ఈనెల 26వ తేదీ మధ్యాహ్నం 12:30 గంటలకు వాయిదా వేసింది.



# కాంగ్రెస్‌ను పడగొట్టే ఖర్మ మాకు లేదు

**మొదటిపేజీ తరువాయి**

ఫోన్ ట్యాపింగ్ మీద పెట్టిన శ్రద్ధ.. మంచినీళ్ల మీద పెట్టమని హితవు పలికారు. రైతు బంధు, దళిత బంధు, రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్, బతుకమ్మ చీరలు సహ అన్ని రద్దు చేశారని విమర్శించారు. రాహుల్ భారత్ జోడో యాత్ర అని దేశమంతా తిరుగుతుంటే రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ నా పెద్దన్న అంటారని ఎద్దేవా చేశారు. లిక్కర్ స్కామ్ జరగలేదని రాహుల్ అంటే లేదు లిక్కర్ స్కామ్ జరిగిందని రేవంత్ అంటున్నారని చెప్పారు. కాంగ్రెస్?లో రాహుల్, రేవంత్ రెండు నాలుకలు అని విమర్శించారు.ఖచ్చితంగా రేవంత్ రెడ్డి కేసులు తప్పించుకోవడం కోసం బీజేపీలో చేరుతారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక్క సీటు కూడా రాదన్న రేవంత్ రెడ్డి తాను విసిరిన ఛాలెంజ్ పట్ల సప్పుడు చేయలేదన్నారు. ఈటలకు ఓటు వేసినా ఇక్కడ ఉండరు.. హుజురాబాద్ వెళ్ళిపోతారని విమర్శనాస్త్రాలు సంధించారు. బీఆర్ఎస్ తరపున బరిలో నిలిచిన లోకల్ అభ్యర్థి రాగిడిని గెలిపించాలని కోరారు. రాముడిని మొక్కుదాం.. బీజేపీని తొక్కుదాం.. అంటూ నినాదాలు చేశారు. రాముడి పేరు చెప్పుకుని రాజకీయం చేసే బీజేపీని ఓడిరచాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్, ప్రధాని మోదీ ఇద్దరూ కలిసి తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.



# అభివృద్ధికి ఆమడ దూరంలో... రామిరెడ్డి పాలెం

- త్రాగడానికి నీరు ఉండదు
- రాత్రి వేళలో కనిపించని విధి దీపాలు
- సరైన డ్రైనేజీ లేక ఇబ్బందులు
- ప్రతిరోజు ఇక పాములతో పరేషాన్
- నరకం అనుభవిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు
- రామిరెడ్డి పాలెం కాలనీవాసుల ఆవేదన




**కోదాడ, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** అటు కోదాడ మున్సిపాలిటీలో సగం ఇటు అనంతగిరి మండలంలో సగం ఆ వార్డును కలిపారు. దీంతో అభివృద్ధికి నోచుకోక ఆ వార్డు ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వాలు మారిన వారి బతుకులు మాత్రం మారకపోవడంతో మరోసారి తమ గోడును ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళమంటూ నినాదం దృష్టికి తీసుకు వచ్చారు. కోదాడ మున్సిపాలిటీ పరిధిలో కొంతమేర అనంతగిరి మండల పరిధిలో కొంతమేర ఉన్నటువంటి రామిరెడ్డి పాలెం కాలనీ అభివృద్ధికి మాత్రం ఆమడ దూరంలో ఉందని చెప్పాలి. 2008వ సంవత్సరంలో ఏర్పడిన ఈ కాలనీలో సుమారు 400 మంది పైగా జీవనం కొనసాగిస్తున్నారు. ఆ కాలనీలో వీధులలో విద్యుత్ దీపాలు లేకపోవడంతో ప్రజలు రాత్రి వేళలో బయటికి రావాలంటే జంకుతున్నారు. ఎందుకంటే ఆ కాలనీ అడవిని తలపించేలా ఉంటుంది. కాలనీ చుట్టూ అడవి ప్రాంతం తలపించేలా ఉండడంతో భయంకరమైన విష పాములు సంచరిస్తుంటాయి. పగటి సమయంలోనే ఇండ్లల్లోకి పాములు చొరబడి అనేక మందిని పాముకాటుకు గురిచేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇక రాత్రి సమయంలో అయితే చెప్పనక్కరలేదని వారు వాపోతున్నారు. ఇక డ్రైనేజీ పరిస్థితి మరింత దారుణంగా ఉందని డ్రైనేజీ లేకపోవడంతో ఇండ్లల్లో వాడిని వ్యర్థపు నీరు రోడ్డుపైన నిలువ ఉంటుందని, దీంతో దుర్వాసన వెదజల్లుతూ రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక ప్రధానమైన సమస్య త్రాగునీటి సమస్య, త్రాగునీటి కోసం ప్రస్తుతం ఆ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అటు కోదాడ మున్సిపాలిటీ వారికి చెప్పిన ఇటు వెంకట్రాపురం గ్రామపంచాయతీ అధికారులకు చెప్పిన పట్టించుకోక,దీంతో చాలా దూరంగా ఉన్నటువంటి పొలాల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకుని తమ దాహార్తి తీసుకోవాల్సి వస్తుంది. ప్రతి నెల ప్రభుత్వం ఇచ్చే రేషన్ కోసం సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న కోదాడ పట్టణానికి వెళ్లవలసి వస్తుందని, మరి కొంతమంది రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న వెంకట్రాపురం గ్రామానికి వెళ్ళవలసి వస్తుందని తెలిపారు. ఆ కాలనివాసులకు మరొక తీవ్రమైన సమస్య కోదాడ మున్సిపాలిటీ వారు ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్.

ఈ డంపింగ్ యార్డ్ నుండి వచ్చే దుర్వాసనతో వారు ప్రతిరోజు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో భయంకరమైన దుర్వాసన వస్తుందని శ్వాసకోశ సంబంధ వ్యాధులతో బాధపడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ జనసంచారం లేని చోటికి మార్చాలని అనేకమార్లు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న పట్టించుకోవటం లేదని వాపోయారు.ఇలా ఒకటి కాదు రెండు కాదు అనేక సమస్యలతో ఆ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పరిష్కరించాలని గత ప్రభుత్వాలను వారు వేడుకున్నప్పటికీ వారి సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు. ఎన్నికల ముందు ఆ కాలనీలో పర్యటించేటువంటి పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు తప్పకుండా మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ఓట్లు వేయించుకొని ఇప్పుడు కనపడకుండా పోయారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి కనీసం మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆ కాలనీ ప్రజలు వేడుకుంటున్నారు.

### అభివృద్ధి జరగలేదు

**: పర్వతం శీను, రామిరెడ్డి పాలెం కాలనీవాసుడు**



కాలనీ ఏర్పడి అనేక ఏండ్లు గడిచాయి. కానీ అభివృద్ధి మాత్రం ఏమీ జరగలేదు. అటు మున్సిపాలిటీ పరిధిలో ఇటు అనంతగిరి మండలం వెంకట్రాపురం పరిధిలో ఉండడంతో నిత్యం నరకం అనుభవిస్తున్నాం. త్రాగునీటి సమస్య పారిశుద్ధ్య సమస్య ఇలా ఒకటి కాదు అనేక సమస్యలు. నేటికీ అవి పరిష్కారం కాలేదు. కోదాడకు కుతవేటు దూరంలో ఉన్న మా కాలనీ డెవలప్మెంట్లో మాత్రం జీరో.. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

### నీటి సమస్యతో తీవ్ర ఇబ్బంది పడుతున్నాం

**వాంకుడోత్ నాగమణి, రాంరెడ్డిపాలెం కాలనీవాసురాలు**



ప్రస్తుతం వేసవికాలం కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. అటు కోదాడ మున్సిపాలిటీ అధికారులు, ఇటు వెంకటాపురం గ్రామపంచాయతీ అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. రాత్రి సమయంలో వీధి దీపాలు లేకపోవడంతో పెద్దలు చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. కాలనీలో విష సర్పాలు తీవ్రంగా ఉన్నాయి. పారిశుద్ధ్యం సంగతి అయితే ఇంకా చెప్పాల్సిన అవసరం లేదు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి.


**SMFG Grihashakti** Nayi Asha. Naya Vishwas.

**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
**(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)**
కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051, మహారాష్ట్ర.
రిజిస్టర్డ్ కార్యాలయం: మేఫ్ టవర్స్, 3వ అంతస్తు, ఓల్డ్ నెం. 307, న్యూ నెం. 165, పూనమల్లే హై రోడ్, మధురవోయల్, చెన్నై-600095, తమిళనాడు.

**స్థిరాస్తి కొరకు స్వాధీనతా నోటీసు** [(అనుబంధం-IV) రూల్-8(1)]

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)**, ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ [నేషనల్ హౌసింగ్ బ్యాంక్ వద్ద రిజిస్టర్ చేయబడి (పూర్తిగా ఆర్‌బిఐ సొంతమైన)] (ఇకపై **"SMHFC"**గా అని రెఫర్ చేయబడుతుంది) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలకు **(పేర్లు క్రింద తెలుపబడమైనది)** జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజులలోగా** తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద తనకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు **లాంఛనము ప్రాయముగా స్వాధీనము** చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒకవేళ జరిపినట్లయితే **"SMHFC"** వారికి చెందవలసిన క్రింద తెలియజేసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు, రుణ ఖాతా సం. | సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి) | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 01. | రుణ ఖాతా నెం.: 607439210792477<br>1. ఎల్లెందుల సాయి కిరణ్, తండ్రి: జగదీష్<br>2. ఎల్లెందుల సాయి జగదీష్, తండ్రి: రామచంద్రం<br>3. సాయి కిరణ్ మిల్క్ డిస్ట్రిబ్యూటర్ (ప్రొప్రైటర్) | ఎస్ఆర్ఓ కరీంనగర్ అధికార పరిధి క్రింద కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సిటీ లిమిట్స్ లోపల కరీంనగర్ సిటీలోని మారుతీ నగర్ వద్ద సర్వే నెం. 218/సిలో 313 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 262.92 చ॥మీ॥ల భూమి విస్తీర్ణము గల ప్లాట్ నెం. 1లో 910.50 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఆర్.సి.సి. ఇ.నెం. 5-6-402 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 2 & 3, **పడమర:** 9 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 6, **దక్షిణం:** 19 అడుగుల వెడల్పు రోడ్డు. | తేది: 09-01-2024<br>రూ. 50,00,891/- (రూపాయలు యాభై లక్షల ఎనిమిది వందల తొంభై ఒక్కటి మాత్రమే) వడ్డీతో సహా | 05-04-2024 (లాంఛనప్రాయ స్వాధీనతా) |

సం/-
ప్రదేశం: కరీంనగర్, తెలంగాణ
తేది: 05.04.2024
అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)


# నారాయణపురం గ్రామంలో ప్రారంభానికి నోచుకోని గ్రామపంచాయతీ

**పట్టించుకోని అధికారులు - కాంట్రాక్టర్ నిర్లక్షంతో 7 ఏళ్లుగా పూర్తి కాని భవనం**



**కేసముద్రం, ఏప్రిల్ 10, (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అని, గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి అంటూ నేతలు పలు సందర్భాల్లో చేస్తున్న ప్రసంగాలు మనం వింటూనే ఉంటాం, ఎన్ని ప్రభుత్వాలు మారిన నారాయణపురం గ్రామపంచాయతీ భవనం తుది దశ లోనే ఉండడం గమనార్హం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి 2018 జూలై 5న ఎం జీ ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధుల ద్వారా సుమారు 13 లక్షల వ్యయంతో మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ శంకుస్థాపన చేశారు. ఇప్పటికీ ఏడేళ్లు కావస్తున్నా గ్రామపంచాయతీ భవనం తుది దశలో దర్శనమిస్తుందని గ్రామస్తులు బహిరంగంగానే విమర్శలు గుపిస్తున్నారు. గ్రామ అభివృద్ధి కోసం పాలకవర్గం సభ్యులు నిర్వహించాల్సిన సమావేశాలకు భవనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా ఏడేళ్లు కావస్తున్న నేటికీ భవనం పూర్తిగా కాక ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని స్థానిక ప్రజలు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. ఇది గ్రామపంచాయతీ భవనమా లేక ఇంటి కోసం నిర్మాణం చేపట్టారా అని ప్రజలు అంటున్నారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేసిన భవనాల నిర్మాణాలను పూర్తి చేసి మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు జరిపారు. కానీ నారాయణపురం గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి కాంట్రాక్టర్ బిల్లు వచ్చిన తుది దశలో నిలిపివేశారని స్థానికులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నారాయణపురం గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు వేగవంతం చేసి ఉపయోగం లోకి తేవాలంటూ స్థానికులు కోరుతున్నారు.

# వేద విజ్ఞానంతో శాస్త్ర విజ్ఞానం పోటీపడలేదు

## శ్రీ వశిష్ట విద్యాసంస్థల అసోసియేట్ డీన్ దశరథ



**హైదరాబాద్ ఏప్రిల్ 10 (నినాదం న్యూస్) :** శాస్త్ర సాంకేతిక రంగం ఎంత అభివృద్ధి చెందినా వేద విజ్ఞానంతో అది పోటీ పడలేదని, శాస్త్రజ్ఞులు ఏది కనుగొన్న దానికి వేదవాఙ్మయమే మూలమని ప్రముఖ కవి, గాయకుడు, ఆధ్యాత్మికవేత్త, శ్రీ వశిష్ట విద్యాసంస్థల అసోసియేట్ డీన్ కొంపెల్లి దశరథ అన్నారు. కొత్తపేటలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు, ప్రముఖ జ్యోతి శాస్త్రవేత్త కూచి రాజేశ్వర శర్మ ఏర్పాటుచేసిన క్రోధి నామ సంవత్సర ఉగాది పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ""సైన్సు ఎంత అభివృద్ధి చెందినా న్యూసెన్స్ సైతం అదే మొత్తంలో పెరిగి సమాజానికి దుష్ఫలితాలు ఇస్తున్నాయని దానిని అధిగమించాలంటే వేద విజ్ఞానాన్ని జన బహుల్యానికి అందించాల్సిన నేటితరం బాధ్యత నేటితరానిదే అన్నార. క్రోధి నామ సంవత్సరాన్ని ఆహ్వానిస్తు తన స్వీయ రచన ను రాగ యుక్తంగా ఆలపించి సభను దశరథ అలరింప జేశారు.ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు ప్రధాన అర్చకులు శ్రీ కూచి రాజేశ్వర శర్మ, పంచాంగం యొక్క విశిష్టతను తెలియజేశారు. ప్రతి ఒక్కరూ హిందువుల సంస్కృతి సాంప్రదాయాలను నిలబెట్టి ముందు తరాలకు అందించాలనికొరారు.భక్తులంతా దేవాలయ అభివృద్ధికి తమ వంతుగా సహకరించాలని పిలుపు నిచ్చారు .దేవాలయ అభివృద్ధికి ఇతోధి కంగా సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియ జేశారు. కార్యక్రమంలో హనుమాన్ భక్తులు, విశ్రాంత బిఎస్ఎన్ఎల్ ఉద్యోగి పేరం వీరయ్య, వీణ, చిత్కల సాయి అంజని, సాయి వైభవ్ ,హరీష్ ,రేణుక, దేవినాథ్, అపర్ణ ,పిల్లి నవీన్ కుమార్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లచెరువు మట్టిని తోడేస్తుండ్రు

- రైతుల పేరుతో పర్మిషన్ ఇటుక బట్టీలకు తరలింపు
- : మామిడి తోటలో డంపు
- చెరువులో నీరు రాకుండా అడ్డుకున్న మట్టి దందాదారులు
- లాభార్జనే ధ్యేయం గా వ్యాపారం రైతులను పట్టించుకునే నాధుడే లేకపాయే!
- నీటిపారుదల శాఖ అధికారుల అనుమతిపై అనుమానాలు?
- అక్రమ మట్టి తవ్వకాన్ని అడ్డుకున్న యువకులు



**దోర్నకల్ ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ శివారులోని నల్లచెరువు మట్టిని అక్రమంగా తరలిస్తుండడంతో పట్టణ యువకులు బుధవారం అడ్డుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, రైతుల పేరుతో వ్యవసాయ పొలాలకు మట్టి తరలింపు అనుమతులు పొంది, అక్రమంగా ఇటుక బట్టీలకు మట్టిని డంపు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే జాతీయ రహదారికి ఇరువైపులా పదుల సంఖ్యలో వెలసిన అక్రమ ఇటుక బట్టీలతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.గతంలోనూ ఇటుక బట్టీల నిర్వహకులు భారీగా నల్లచెరువులోని మట్టిని అక్రమంగా తరలించి డంపు చేశారని గుర్తు చేశారు.అప్పుడు డంపు చేసిన మట్టి ఖాళీ అవుతుండడంతో ఇటుక బట్టీల నిర్వహకులు మట్టి తరలింపునకు ఇలా తెర తీశారని మండిపడ్డారు. ఇట్టి అక్రమ ఇటుకబట్టీ పరిశ్రమలపై అధికారులకు ఎన్నిసార్లు పిర్యాదుచేసినా గానీ ఫలితం లేదని ఆందోళన వ్యక్తం చేశారు నల్లచెరువులో నీరు ఉంటే మట్టిని తరలించేందుకు వీలుపడదని గుర్తించిన కొందరు అక్రమార్కులు చెరువుకు వచ్చే ఎస్సారెస్పీ జలాలను నిలిపివేయడం దుర్మార్గమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మట్టి కోసం నల్లచెరువును ఎండబెట్టి,రైతులకు సాగునీరు లేకుండా చేశారని ఆరోపించారు.మండలంలో అన్ని చెరువులకు సాగు జలాలు వస్తుండగా, నల్లచెరువుకు మాత్రమే సాగునీరు నిలిచిపోవడం దారుణమన్నారు.అంతేకాకుండా ఒకే రైతుకు రెండు వందల యాభై ట్రిప్పుల మట్టిని నల్లచెరువు నుండి తరలించేందుకు నీటిపారుదల శాఖ అధికారులు అనుమతులు ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తుం దన్నారు. అధికారులు పర్మిషన్ ఇచ్చిన లెటర్ పై కేవలం అధికారుల సంతకాలు మాత్రమే ఉండడం ఆ అనుమానాలను బలపరుస్తుందని వివరించారు. చెరువు నుండి తీసిన మట్టిని సమీపంలోని మామిడి తోటలో డంపుగా వేశారని, కొన్ని రోజుల అనంతరం అదే మట్టిని తమ సొంత మట్టిగా ఇటుక బట్టీలకు చేరవేస్తారని వారు ఆరోపించారు.అధికారులు మట్టిని అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో అలువాల యుగంధర్, ఉడుగుల రాజు, రేఖ రమేష్, గుండగాని నరేష్, గుండగాని స్టాలిన్, శివ, భరత్ ,కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రథమ వర్ధంతికి హాజరైన కాంగ్రెస్ నాయకులు

**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)** నెన్నెల మండలం మైలారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గురునాథం మల్లగౌడ్ సతీమణి గురునాథం తనుజ ప్రథమ వర్ధంతి కి బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు హాజరై ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమే తమ పార్టీ నాయకులు,తన భర్త మల్లగౌడ్ కు చేసిన సేవలను కొనియాడారు,అనంతరం వారు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో మండలంలో మల్లగౌడ్ కు,పార్టీకి ఆమె అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్,కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గట్టు మల్లేష్,నాయకులు రవి,ప్రమోద్ గౌడ్,జనగామ తిరుపతి,దుర్గం రవి,సింగర్ తిరుపతి,శ్రీనివాస్ గౌడ్,మాజీ వార్డ్ మెంబర్ రమేష్,చంద్ర మొగిలి,మెండ రాగులయ్య,ఉయ్యాల లింగయ్య,మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అనాధాఆశ్రమంలో ఘనంగా సామూహిక జన్మదిన వేడుకలు

**- అనాథ పిల్లలతో ఉగాది పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉంది**

**- సామాజిక కార్యకర్త అంబాల రజనీకాంత్**




**జమ్మికుంట, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని స్పందన అనాధాశ్రమంలో గల పిల్లలతో కలిసి ఉగాది పండుగను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఇదే పండుగ రోజు ఇక్కడ ఉన్న పిల్లలందరికీ పుట్టిన రోజు వేడుకలు చేయడం మరింత ఆనందాన్ని వస్తుందని సామాజిక కార్యకర్త అంబాల రజనీ కాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మికుంట మండలం తనుగుల గ్రామానికి చెందిన అంబాల రజనీకాంత్ గత కొన్ని ప్రతి ఉగాది పండుగను పట్టణంలోని స్పందన అనాధాశ్రమం లో పిల్లలతో కలిపి జరుపుకోవడం సంతోషంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త ఫెర్టిలైజర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షుడు అంబాల రజనీకాంత్ మాట్లాడుతూ నేను చేస్తున్న సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్న మా మిత్ర బృందానికి ఈ ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్నాను అని ఈ ఉగాది పండుగ అందరి జీవితాల్లో నవవసంతాలు నింపాలని మండల ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో రైతులు పాడిపంటలతో వ్యాపారులు తమ వ్యాపార అభివృద్ధి చెందుతూ అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన అనంతరం తన మిత్ర బృందం సభ్యులతో కలిసి అనాధాశ్రమంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి పిల్లలందరికీ కలిపి సామూహిక జన్మదిన వేడుకలు ఘనంగా జరుపించి అనంతరం పిల్లలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, ఫ్రూట్స్,బ్రీడ్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో గోపాల్ రావు , తిరుపతి , జూపాక సందీప్, వోల్లలా శ్రీకాంత్, ,సంపంగి రాకేష్, రాజు,మహంకాళి శివ, దొడ్డె రాజు, మ్యాడగని సురేష్, పులల సురేష్, రాజు ,అనిల్ , మిడిదొడ్డి సాయిరాం, సాయి,అభి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వేశం... ప్రత్యేక రంగ పాషం

- నామమాత్రపు విధులు, విద్యార్థులకు వెతలు
- విచారణజరపాలంటూ పలువురి డిమాండ్

**తుంగతుర్తి,ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** నాగారం ఎం ఆర్సీలో పనిచేసే ఓ ఉద్యోగి ఓ తెలుగు సినిమాలోని డైలాగ్ ను గుర్తుచేస్తున్నాడు. ఏక కాలంలో ప్రభుత్వ,ప్రత్యేక రంగాల్లో పనిచేస్తూ తెలుగు భాషలెక్క ఈడా ఉంటా, ఆడా ఉంటా నంటున్నాడు. ఓ వైపు ప్రభుత్వ కార్యాలయంలో విధులపేరుతో ప్రతీనెలా నిధులు పొందుతూ మరో ప్రత్యేక రంగంలో చెలామనీ అవుతూ అక్కడ దొరికే పాషం కూడా పొందుతున్నాడు. తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన సదరు వ్యక్తి మండలంలోని పాఠశాలలో స్పెషల్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్‌గా చెవిటి, మూగ, దివ్యాంగులకు పాఠాలు బోధించే బాధ్యునిగా ఉన్నాడు. విధుల విషయానికొస్తే ప్రతిరోజూ కార్యాలయానికి కేవలం హాజరు కోసమే వస్తాడనే ఆరోపణలు న్నాయి. ఉదయమే ప్రభుత్వ వేశం ముగించుకుని ఆపై తాను పూర్తి సమయం కేటాయించే ప్రత్యేక రంగ పాషం కోసం పరుగెడతాడు. అలా హాజరుతో స్వామికార్యం కాగానే పార్టీ మీటింగ్‌లు, ప్రెస్ మీట్‌లకి తప్పక హాజరవుతాడు.వేలల్లో ప్రభుత్వ వేతనం పొందుతూ విధులకు హాజరు కాకుండా ప్రెస్ మీట్‌లు, విందులకు హాజరవుతూ పిల్లల భవిష్య త్తును అంధ కారంలోకి నెడుతున్నాడు. కాగా ఇతగాని తతంగంపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



**ఇతర రంగంలో ఉన్నట్లు తేలితే చర్యలు తీసుకుంటాం**

**-: ఎంఇఓ బాలు నాయక్**

సదరు విషయమై ఎంఈవో బాలు నాయక్ ఫోన్ లైన్‌లో వివరణ కోరగా, అతనిపై డిఈవోకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సదరు వ్యక్తి గుర్తించి విచారణ జరిపి నిజమని తేలితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.


**IN THE COURT OF HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-II ADDITIONAL METROPOLITAN MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI**

O.S.NO.278 OF 2024

**BETWEEN:**
VEESAMSHETTY BHAVANI
And others
... PLAINTIFFS

**AND**

The Tahsildar,
Kapra Mandal
And others
... DEFENDANTS

To
D-2 ALL CONCERNED

**NOTICE**

The Plaintiffs had filed the above suit for Declaration to declare them as the LEGAL HEIRS of Late Veeshamshetty Srinivas who died on 05.02.2024. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 24.04.2024 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

**[BY ORDER OF THE COURT]**

Sd/-
P.ACHUTHAM REDDY,
G.RAJENDER REDDY,
N.ADITHYA VARDHAN REDDY
Advocates,
H.No.1-8-732/16,
1st Floor, Bhagyanagar Jr.College Building, Vegetable Market Road,
Nallakunta, Hyderabad.
Phone: 9848896888

నినాదం

## సంపాదకీయం

# మోడీ గ్యారెంటీ అంటే జైలుకు పంపడమేనా!

మోడీ గ్యారెంటీ అంటే...విపక్ష నేతలను జైళ్లకు పంపించడమేనని బెంగాల్ సిఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు సత్యదూరం కాదు. జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్, కేజ్రీవాల్ అరెస్ట్ తరవాత విపక్షాల్లో కొంత భయం వచ్చింది. అయితే తప్పులు చేయనిదే ఇడి, సిబిఐ ఏవీ చేయలేవని తెలుసుకోవాలి. అలాగే చట్టాలకు తాము అతీతం అన్న భ్రమలను పాలకులు వీడాలి. ఢల్లీ హైకోర్టు కేజ్రీవాల్ విషయంలో ఇదే వ్యాఖ్య చేసింది. సిఎం అయినంత మాత్రాన అవినీతి కేసుల్లో తప్పించుకోలేరని, అందరిలాగే సిఎంకు కూడా చట్టం వర్తిస్తుందని తెలిపింది. అవినీతి చర్యలకు పాల్పడే వారు ఎంతటి ఉన్నతస్థానంలో ఉన్నా శిక్షకు గురి కావాల్సిందే. జగన్, కెసిఆర్ విషయంలోనూ అవినీతి కేసులను తవ్వి తీయాల్సిందే. అలాగే విపక్షాలు కూడా విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయి. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అప్పులు చేసి, ఆస్తులు కూడబెట్టామని ప్రగల్భాలు పలుకుతున్నాయి. వేలకోట్ల అక్రమంగా సంపాదించి వ్యక్తిగత ఖజానాను నింపుకుంటున్నాయి. తమ ముందున్న అన్ని మార్గాలను ఇందుకు వేదికగా చేసుకుని అక్రమాలకు పాల్పడుతున్నాయి. ఇందకు ప్రత్యక్ష ఉదాహరణ తెలుగు రాష్ట్రాలని చెప్పవచ్చు. తెలంగాణను లూటీచేసి, అప్పుల పాలు చేసిన కెసిఆర్ అధికారం కోల్పోవచ్చు గాక..చేసిన నష్టం పూడ్చడ మెలా అన్నది కూడా ముఖ్యమే. ఎపిలో ఇంతకంటే దారునమైన పరిస్థితులు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రాంతీలయ పార్టీల నేతలు చేస్తున్న అక్రమాలను నిలదీసేదెవరన్నదే ముఖ్యం. నిలదీయడమే కాదు.. అప్పులను ఎలా కడతారు..ఎవరు కడతారన్నది కూడా ముఖ్యమే. అధికారం అనుభవించి, అప్పులు చేసిన వారు జవాబుదారీ తనం లేకుండా పోతే ఎలా? ఇకపోతే ప్రతిపక్షాలను వెంటాడే ముందు అధికార పక్షంలో అవినీతి జలగలను కూడా వదిలించాలి. అప్పుడే మోడీ చర్యల నిజాయితీ తెలుస్తుంది. ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్య వ్యవస్థను సృష్టించడం సాధ్యం కాదు. తెలంగాణలో కెసిఆర్ కూడా ఇలాగే చేసి దెబ్బ తిన్నారు. విపక్ష కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలను అణగదొక్కితే తమకు తిరుగులేదని భావించారు. కాంగ్రెస్ ముక్త భారత్ కోసం మోడీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం వేయని ఎత్తులు లేవు. ఆర్థికంగా ప్రతిపక్షం పీకనొక్కడం ద్వారా కాంగ్రెస్ ముక్త్ భారత్' అన్న మోడీ 'కల' నెరవేర్చుకునేందుకు పన్నాగం పన్నుతూనే ఉన్నారు. దీంతో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు రూపాయి పుట్టకుండా చేశారు. ఖాతాలను స్తంభింప చేశారు. దేశంలో అధికార పక్ష నేతల నుంచి కార్పొరేట్ సంస్థల అధి నేతల వరకు ఎంతో మంది పన్నుఎగవేత దారులున్నారు. అంతెందుకు నిన్నగాక మొన్న నీరవ్ మోడీ ఆస్తులు వేలానికి లండన్ కోర్టు అనుమతి ఇచ్చింది. ఇలా పన్నులు ఎగవేస్తున్న నేతల చిట్టా తీయాలి. మన దేశానికి చెల్లించాల్సిన పన్ను బకాయి లెంతగా ఎగవేశారన్నది కూడ ఆపారిపోయిన వారి విషయంలో లెక్కలు వేయాలి. దేశం వదిలి పారిపోయిన విజయ్ మాల్యా లాంటి వారిని ఎందుకు ఇంక ఉపేక్షిస్తున్నామో తెలుసుకోవాలి. కార్పొరేట్ కంపెనీటలకు పన్నులు మాఫీ చేయడం వంటి చర్యలు సహించరానదిగా భావించాలి. అలాంటి వారిని వదిలేసి దేశంలో అనేకులపైన దాడులు చేస్తున్నారు. రాజకీయ పార్టీలకు జరిమానాలు విధిస్తూ, నోటీసులు మీద నోటీసులు జారీ చేయడం దేనికి సంకేతం? అంటే..మమతా బెనర్జీ చెప్పినట్లుగా విపక్షాలను బొక్కలో తోయమడే తమ లక్ష్యమని నిరూపించుకుం టున్నాని అనుకోవాలి. 370 సీట్లు గ్యారంటీ అంటూ మోడీ లెక్కలు వేయడం వెనకా ఈ కుట్ర దాగివుందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. మొత్తంమీద కాంగ్రెస్‌కు సంబంధించిన 11 బ్యాంకు ఖాతాలను స్తంభింప చేసింది. ఎన్నికలు జరగనున్న సమయంలో ఇలా ప్రధాన ప్రతిపక్ష పార్టీ బ్యాంకు ఖాతాలు జప్తు చేయడం అంటే ఆ పార్టీని ఆర్థికంగా నిస్తేజం చేయడమే. అంటే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ తమ నాయకుల పర్యటన కోసం కనీసం రైలు టికెట్లు కొనే స్థితిలో కూడా లేకుండా చేయాలని మోడీ ప్రభుత్వం కుట్రగా ఉందిన రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు గమనార్హం. లెక్కలు చూపడంలో కాం గ్రెస్ అలస్యం చేసిన మాట వాస్తవం. అయితే పద్ధతి ప్రకారం, చట్టం ప్రకారం కాగ్రెస్‌పై చర్యలు తీసుకుని ఉంటే విమర్శలు రావు. 2017`18 నాటి లెక్కలు చూపనందుకు కూడా కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను జప్తు చేశారని రాహుల్ తెలిపారు. నిజానికి రాజకీయ పార్టీలు ఆదాయం పన్ను లెక్కలు కరెక్ట్‌గా చూపాలి. లెక్కలు ఆదాయపు పన్ను శాఖకు అందజేయాలి. ఈ విషయంలో కాంగ్రెస్ పొరపాటు చేసిందనే అనుకున్నా బ్యాంకు ఖాతాలు జప్తు చేయించడానికి ఎన్నుకున్న సమయం ప్రభుత్వ ఉద్దేశం ఏమిటో స్పష్టంగానే తెలుస్తోంది. ఇంత తీవ్రమైన చర్య తీసుకోవడం వెనక విపక్షాలను ఎన్నికల సమయంలో ఆర్థికంగా దెబ్బ చేయాలన్న కుట్ర దాగి ఉందను కోవడానికన్నా మించిన కారణం ఏవీ కనిపించడం లేదు. ప్రజాస్వామ్యం గొంతునొక్కడానికే తమ బ్యాంకు ఖాతాలు జప్తు చేశారని కాంగ్రెస్ ఆక్రోశిం చింది. కాంగ్రెస్ విషయంలోనో, వామపక్షాలపైనో ఈ దుర్నీతికి పాల్పడిరదని సరిపెట్టుకోవడానికి వీల్లేదు. తప్పు చేసిన వారిని శిక్షించండంలో వెనకాడవద్దు. ప్రజాస్వామ్యంలో విశ్వాసం ఉన్న వారందరూ తీవ్రంగా పట్టించు కోవలసిన అంశమిది. ఎన్నికల బాండ్లలో బీజేపీ బండారం బయట పడిన వెనువెంటనే కేంద్రం కాంగ్రెస్‌పై ఆదాయ పన్నుశాఖ ను ఉసిగొల్పిందన్న విమర్శలూ ఉన్నాయి. ఎన్నికల ముంగిట లెక్కా పత్రం,హద్దూ పద్దూ లేని జరి మానాలు విధించి ప్రతిపక్షాలను ఎన్నికల ప్రచారం కూడా చేసుకో నీయకుండా ముందే ముందరి కాళ్లకు బంధాలు వేస్తోంది. మరో వైపు జార్ఖండ్ సీఎం సోరెన్, ఢల్లీ సీఎం కేజ్రీవాల్‌లను అరెస్టు చేయడం,ఇతరులను దర్యాప్తుల పేరుతో వేధించడం, ఇదంతా గమనిస్తే ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా కమలదళం వేస్తున్న ఎత్తుగడలుగా భావించాలి. చట్టం అందరికీ ఒకేలా ఉండాలి. అందరినీ ఒకేలా చూడాలి. అధికార, విపక్షం అన్న విభేదాలు అస్సులు రాకూడదు. అవినీతి విషయంలో కూడా అందరినీ ఒకే గాటన కట్టాలి. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం మనగులుగుంది.

# సందేశ్‌ఖాలీ దుర్ఘటనలు

**సిబిఐకి కేసు అప్పగిస్తూ హైకోర్టు ఆదేశాలు**

కోల్‌కత : పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో మహిళలపై నేరాలు, బలవంతపు భూ కబ్జాల ఆరోపణలపై సిబిఐ దర్యాప్తునకు కలకత్తా హైకోర్టు బుధవారం ఆదేశించింది. సిబిఐ దర్యాప్తును న్యాయస్థానం పర్యవేక్షిస్తుందని చీఫ్ జస్టిస్ టిఎస్ శివజ్ఞానం నేతృత్వంలోని డివిజన్ బెంచ్ బుధవారం ప్రకటించింది. వ్యవసాయ భూములను చట్టవిరుద్ధంగా చేపల చెరువులుగా మార్చడంపై లోతుగా దర్యాప్తు జరిపి సమగ్ర నివేదికను సమర్పించాలని సిబిఐని డివిజన్ బెంచ్ ఆదేశించింది. మహిళలపై నేరాలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై కూడా దర్యాప్తు జరిపి నివేదికను ఇవ్వాలని సిబిఐని కోరింది. కేసు తదుపరి విచారణను మే 2వ తేదీకి వాయిదా వేసిన డివిజన్ బెంచ్ ఆలోగా నివేదికను సమర్పించాలని సిబిఐని ఆదేశించింది. రేషన్ పంపిణీ కుంభకోణానికి సంబంధించిన కేసులో తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు షాజహాన్ షేక్‌ను ప్రశ్నించేందుకు జనవరి 5న సందేశ్‌ఖాలీకి వెళ్లిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారుల బృందంపై దాడి జరిగింది. తదనంతర పరిణామాల నేపథ్యంలో సందేశ్‌ఖాలీలో షాజహాన్ షేక్, అతని అనుచరులు అక్కడి మహిళలపై అత్యాచారాలకు, భూ కబ్జాలకు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.

# ఆర్థిక మాంద్యానికి అడ్డుకట్ట వేయాలి

**ధరల పెరుగుదలను అరికట్టాలి**
**ప్రజలకు అందుబాటులోకి రావాలి**

న్యూఢిల్లీ :

ధర పెరిగినంత మాత్రాన పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించలేము. కనుక వాటికోసం మనం వెచ్చించే మొత్తం పెరిగింది. ఐతే కార్మికుల, ఉద్యోగుల వేతనాలు మొత్తం మీద పెరగలేదు. దీంతో మనం ఇతర వస్తువుల వినియోగాన్ని తగ్గించివేస్తున్నాం. ఇతర సరుకుల వినియోగం ఎప్పుడైతే తగ్గిందో, ఆ మేరకు ఆయా రంగాలలో మాంద్యం ఏర్పడుతుంది. దీనిని నివారించడానికి ప్రభుత్వం పూనుకోవాలి. కాని అలా జరగడం లేదు.పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగి నప్పుడల్లా వాటిమీద వసూలు చేసే పన్నుల మొత్తం కూడా పెరుగుతోంది. ప్రస్తుత సంక్షోభాన్ని నివారించాలంటే ప్రజల కొనుగోలుశక్తిని పెంచే మార్గాలు అన్వేషించాలి. ఉపాధికల్పన మార్గాలను అన్వేషించాలి. కనీసం పెట్రో ఉత్పత్తుల మీద పన్నులను పెంచడం తగ్గిస్తే ప్రజల కొనుగోలుశక్తి పెరుగుతుంది. అప్పుడే ఆర్థికంగా నిలదొక్కుకోగలం. అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పెట్రో ధరల పెరుగుదల వలన అదనపు ఆదాయం సమకూరుతోంది. ఆవిధంగా వచ్చిన అదనపు ఆదాయాన్ని ఉపాధి కల్పన వంటి రంగాలకు ఖర్చు చేయడం బదులు, కార్పొరేట్లకు మరిన్ని రాయితీల్వడానికో, వారి బకాయిలను మాఫీ చేయడానికో వినియోగిస్తోంది. వాస్తవానికి మన దేశంలో పెట్రోలు ధరలో 45.5 శాతం, డీజిల్ ధరలో 39.8 శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులకే పోతుంది. పన్ను రూపంలో వసూలు చేసేదానిలో కేంద్రం రాష్ట్రాలతో భాగం పంచుకోవాలి. అందుచేత మోడీ ప్రభుత్వం నేరుగా పన్ను రూపంలో కాకుండా స్పెషల్ డ్యూటీ, రోడ్ సెస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెస్ వంటి పేర్లతో వసూలు చేస్తోంది. తరచూ ఆర్థిక మాంద్యం ఏర్పడడం వల్ల సరుకుల వినిమయం తగ్గిపోతుంది. అదే విధంగా ద్రవ్యోల్బణం పెరుగుతూ వుంటుంది. మన రూపాయి విలువ పడిపోయినా, సరుకుల ధరలు పెరిగినా అది ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం 8 శాతం దాటింది. టోకు ధరల సూచి జనవరి 2021తో పోల్చితే జనవరి 2022 నాటికి 13 శాతాన్ని దాటింది. వీటికి తోడు మన దేశ వార్షిక జిడిపి వృద్ధి రేటు ముందు అంచనా వేసినట్టు 9.2 శాతం కాకుండా 8.9 శాతమే ఉండబోతుందని తాజా అంచనాలు వెల్లడిస్తున్నాయి. ఒమిక్రాన్, ఉక్రెయిన్ యుద్ధం ఆర్థిక వ్యవస్థమీద ప్రభావం చూపనున్నాయని అంటున్నారు. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి ఆర్థి దుస్థితికి తాజా ఉదాహరణాలు. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. ఐతే మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారులమీదకు నెట్టివేస్తున్నారు. ఇకపోతే పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడం వలన దాని ప్రభావం రవాణా రంగం మీద పడుతుంది. దాని కారణంగా ఇతర సరుకుల ధరలు కూడా పెరుగుతాయి. ఇవన్నీ కలిసి ద్రవ్యోల్బణం పెరుగుతుంది. దీని పర్యవసానంగా శ్రామిక ప్రజల కొనుగోలుశక్తి తగ్గిపోతుంది. దానివలన సరుకుల వినియోగం తగ్గిపోతుంది. మార్కెట్ లోని సరుకులు చెల్లుబాటు కావు. అందువలన ఆర్థిక మాంద్యం ఏర్పడుతుంది.



# ఇరుకున పడ్డ బిజెపి ఎంపి అభ్యర్థి

**ప్రచారంలో మహిళకు ముద్దు**
**విమర్శలు గుప్పించిన తృణమూల్**

కొల్‌కత్తా:
బెంగాల్ సిఎం దీదీ ఇలాకాలో కమలం పార్టీ ఇరుకున పడిరది. ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం చేస్తూ.. ఓ మహిళకు ముద్దు పెట్టాడు. దాంతో బీజేపీపై దాడి కోసం ఎదురు చూస్తున్న అధికార తృణముల్ కాంగ్రెస్ పార్టీకి.. అవకాశం అంది వచ్చినట్లు అయింది. అంతే ముద్దు ఘటనతో బీజేపీపై సోషల్ మీడియా వేదికగా దీదీ పార్టీ విమర్శలు గుప్పిస్తోంది.లోక్‌సభ ఎన్నికలకు సమయం సమీపిస్తోంది. దీంతో పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర మాల్దా లోక్‌సభ నుంచి ప్రస్తుత ఎంపీ కగేన్ ముర్ముకు బీజేపీ మరోసారి అవకాశం ఇచ్చింది. దాంతో ఆయన ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలో సోమవారం సదరు లోక్ సభ నియోజకవర్గ పరిధిలో చంచల్ సమీపంలోని శ్రీహిపుర్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. అయితే అక్కడి స్థానిక మహిళ బుగ్గపై ముర్ము ముద్దు పెట్టారు. అందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేశాయి. అయితే ఇప్పటికే సందేశ్ కాలీ ఘటనలో అధికార తృణముల్ కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటుంది. అలాంటి వేళ బీజేపీ నాయకుడు మహిళను ముద్దు పెడుతోన్న ఫోటోలు వైరల్ కావడంతో.. దీదీ పార్టీ నాయకులు ఆగమేఘాల మీద రంగంలోకి దిగిపోయారు. ఈ క్రమంలో బీజేపీపై దీదీ పార్టీ నాయకులు ఘాటైన విమర్శలు గుప్పించారు. ఆ పార్టీలో మహిళ వ్యతిరేక రాజకీయ నాయకులకు కొదవ లేదన్నారు.ఇదే ఘటనపై మాల్దా జిల్లా టీఎంసీ ఉపాధ్యక్షుడు దులాల్ సర్కార్ సైతం స్పందించారు. ఈ ఘటనను ఖండిరచారు. ఇది బెంగాల్ సంస్కృతికి వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఇలాంటి పనులు చేసి ఓట్లు అడుక్కుంటున్నారంటూ బీజేపీ నాయకులపై విరుచుకు పడ్డారు. అయితే ఎవరు కావాలో నిర్ణయించుకోవాలంటూ ఆయన ప్రజల విజ్ఞతకే వదిలేశారు. అయితే మహిళకు ముద్దు పెట్టిన ఘటనపై బీజేపీ ఎంపీ అభ్యర్థి ముర్ము స్పందించారు. ముద్దు పెట్టిన మహిళ.. చిన్న పిల్ల అని చెప్పారు. అమెకు ముద్దు పెట్టడం వెనుక ఎలాంటి కుట్ర లేదన్నారు. అయితే తాను ముద్దు పట్టిన ఘటనపై అధికార తృణముల్ కాంగ్రెస్ పార్టీ నానా యాగీ చేస్తుందని విమర్శించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని ముర్ము ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మరోవైపు ఈ ముద్దు ఘటనపై రాజకీయంగా రచ్చ రచ్చ జరుగుతోంది. దీంతో ముద్దు పెట్టించుకొన్న మహిళ సైతం స్పందించింది. ఆయన తనను తన సొంత కుమార్తెగా భావించి ముద్దు పెట్టారని పేర్కొంది. అందులో ఇబ్బంది ఏముందని ప్రశ్నించింది. అయితే ఈ ఘటనకు సంబంధించిన ఫోటోను ప్రజలు.. సోషల్ మీడియాలో వైరల్ చేస్తుండడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది వారి మురికి మనస్తత్వానికి నిదర్శనమని ఆమె అభివర్ణించింది. బీజేపీ ఎంపీ ముర్ము.. తనను కుమార్తెగా భావించారని.. అందుకే ఆయన తనను ప్రేమతో ముద్దు పెట్టారని చెప్పింది. తన తల్లిదండ్రులు ఉన్న సమయంలోనే ఆయన తనకు ముద్దు పెట్టారని గుర్తు చేసింది. అదే సమయంలో ఈ ఫొటో తీశారని ఆ మహిళ స్పష్టం చేసింది. బెంగాల్ లోఎని నార్త్ మాల్దా లోక్ సభకు బీజేపీ ఎంపీ ఖగేన్ ముర్మూ పోటీచేస్తున్నారు. ఏప్రిల్ 8 ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. తన నియోజకవర్గ పరిధిలోని శ్రిహిపూర్ గ్రామంలో ప్రచారానికి వెళ్లారు. ఈ క్రమంలో ఓ యువతి చెంపపై ముద్దు పెట్టారు. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాజకీయంగా పెద్ద దుమారం రేపుతోంది. దీనిపై ట్విట్టర్లో స్పందించిన తృణమూల్ కాంగ్రెస్ పార్టీ బెంగాలీ మహిళలపై వేధింపులు ఆపాలని సూచించింది. బీజేపీ అభ్యర్థులు చేష్టలు ప్రచారంలోనే ఇలా ఉంటే..అధికారంలోకి వస్తే ఇంకా ఎలా ఉంటాయో ఆలోచించుకోవాలని విమర్శలు చేసింది. అయితే ఈ ముద్దు ఘటనపై స్పందించిన ఎంపీ ఖగేన్ ముర్మూ ఆ యువతి తనకు కూతురు లాంటిది..కూతురికి ముద్దుపెడితే తప్పేంటి.? కుట్రపూరితంగా వివాదం చేస్తున్నారు. టీఎంసీపై ఫిర్యాదు చేస్తానని అన్నారు. అలాగే యువతి కూడా బీజేపీ ఎంపీకి మద్దతిచ్చింది. ఆయన తన కూతురిలా ముద్దుపెట్టుకుంటే తప్పేంటని ప్రశ్నించింది.ఆ ఫోటో తీసేటప్పుడు తన అమ్మానాన్న కూడా ఉన్నారని అన్నారు.

# కరువుకు కారణం నాటి కెసిఆర్ ప్రభుత్వమే

**కావాలనే తప్పుదోవ పట్టించే నాటకాలు**
**బిఆర్ఎస్‌పై మంత్రి కొండా సురేఖ ఆగ్రహం**

మెదక్:
రైతుల పంటలు ఎండిపోవడానికి కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మంత్రి కొండా సురేఖ విమర్శించారు. గత ఏడాదిగా ప్రణాళిక లేకుండా నాటి ప్రభుత్వం ప్రవర్తించినందువల్లనే కరువు వచ్చిందని అన్నారు. అవినీతి అక్రమాలు వెలుగు చూడడంతో బిఆర్ఎస్ తప్పించుకునే క్రమంలో కరువు డ్రామాలు ఆడుతోందని అన్నారు. రైతులకు కరువు ఎలా, ఎప్పుడు వస్తుందో తెలియని అమాయకులు కారని అన్నారు. కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మెదక్ పార్లమెంట్ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆమె పాల్గొన్నారు. రైతుల పంటలు పండుతున్నాయంటే కారణం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన నాగార్జునసాగర్ సాగర్ ప్రాజెక్టుతోనే అన్నారు. రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. గత కేసీఆర్ ప్రభుత్వం వాళ్ల కుటుంబం, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల కోసమే పని చేసిందన్నారు. గత ప్రభుత్వం పాలనలో పూర్తిగా విఫలమైందన్నారు. మరోసారి మోసం చేసేందుకు కేసీఆర్ ప్రజల వద్దకు వస్తున్నారని, ఆయన మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసి తీరుతుందన్నారు


# హుజూరాబాద్‌లో చెల్లని రూపాయి ఈటెల

**మల్కాజిగిరిలో ఎలా చెల్లుతుంది**
**ప్రచారంలో పాడి కౌశిక్ రెడ్డి విమర్శలు**

మేడ్చల్ మల్కాజ్‌గిరి:
ఈటల రాజేందర్ మోసగాడని, తాను సంపాదించుకున్న అక్రమ ఆస్తులను కాపాడుకునేందుకే మల్కాజ్‌గిరిలో పోటీ చేస్తున్నాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఈటల రాజేందర్‌ను గెలిపించేందుకు ఆయన వద్ద రేవంత్ రెడ్డి రూ. 25 కోట్లు తీసుకున్నాడని కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. మల్కాజ్‌గిరిలో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ మోసాలు చెప్పేందుకే ఇక్కడకు వచ్చాను. మీ అందరికి ఒక్కటే మాట చెబుతున్నా.. హుజురాబాద్ నియోజకవర్గంలో చెల్లని రూపాయి.. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఎలా చెల్లుతుందనేది ఆలోచించండి. 20 ఏండ్లు హుజురాబాద్ ఎమ్మెల్యేగా ఉండి అభివృద్ధి చేయలేదు. హుజురాబాద్ ప్రజలను మోసం చేసిండు.. గజ్వేల్ ప్రజలను మోసం చేసిండు. అన్నం పెట్టిన కేసీఆర్‌ను మోసం చేసిండు. ఇవాళ మల్కాజ్‌గిరిలో మిమ్మల్ని మోసం చేయడానికి వస్తుండు తస్మాత్ జాగ్రత్త అని కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.తాను సంపాదించుకున్న అక్రమ సొమ్మును కాపాడుకునేందుకు బీజేపీ అభ్యర్థిగా మల్కాజ్‌గిరిలో పోటీ చేస్తున్నాడు ఈటల రాజేందర్. భూములను కాపాడుకోవాలని వచ్చాడు. దయచేసి ఈ విషయాన్ని మరిచపోవద్దు అని కౌశిక్ రెడ్డి సూచించారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. దేవుడిని మొక్కుతా.. నమ్ముతా.. గుడి కట్టాలని చెబుతున్నారు. 20 ఏండ్లలో ఏ ఒక్కనాడు కూడా బొట్టు పెట్టుకోలేదు రాజేందర్. సిగ్గు లేకుండా ఇవాళ దేవుడి గురించి మాట్లాడుతున్నాడు. ఆయనకు ఇంగ్లీష్, హిందీలో మాట్లాడటం రాదు. కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డికి కూడా ఇంగ్లీష్, హిందీలో మాట్లాడటం రాదు. మరి వీరు పార్లమెంట్‌లో ఏం మాట్లాడుతారు. అదే రాగిడి లక్ష్మారెడ్డికి ఇంగ్లీష్, హిందీలో అద్భుతంగా మాట్లాడుతారు.. పక్కా లోకల్ వ్యక్తి అయిన అతను మీ గొంతుకగా పార్లమెంట్‌లో మాట్లాడుతారు. కాబట్టి ఆలోచించి ఓటు వేయాలని కౌశిక్ రెడ్డి కోరారు.

# దేవుడి ఫోటోతో కాదు.. మోడీ ఫోటోతో రండి

**కరీంనగర్‌కు ఏం చేశారో వినోద్, బండి చెప్పాలి**
**అంజన్న ఆశిస్సులతో 17 ఎంపి స్థానాలు మావే**
**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**



జగిత్యాల:
దేవుడు మీకేనా.. మాకు కాదా.., దేవాలయాలకు ఏం చేశావ్ బండి సంజయ్ అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. రాముడి పేరుతో రాజకీయాలు మానాలని అన్నారు. దేవుడు అందరికీ దేవుడేనని అన్నారు. మంగళ సూత్రాన్ని అమ్ముకున్న నీకు కోట్ల రూపాయల ఆస్తులు ఎక్కడివని నిలదీశారు. కొండగట్టు అంజన్నను లిక్కర్ రాణి మోసం చేసిందని, పెద్ద విగ్రహం పెడతామని శఠగోపం పెట్టిందన్నారు. అందుకే అంజన్న అగ్రహించాడని, బీఆర్ఎస్, బీజేపీలవి మోసపూరిత హామీలని మండిపడ్డారు. బీఅర్ఎస్, బీజేపీలవి మోసపు హామీలని పొన్నం ప్రభాకర్ దుయ్యబట్టారు. ఇకపోతే డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఉన్నచోట్ల కాంగ్రెస్ ఓట్లు అడగదని.. ఇందిరమ్మ ఇండ్లు ఉన్నచోట బీఆర్ఎస్ ఓట్లు అడగవద్దంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. మంత్రి కొండగట్టు అంజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు పొన్నం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని.. కాంగ్రెస్ పార్టీ వాగ్దానం ఇస్తే ఎట్టి పరిస్థితుల్లోనైనా పక్కాగా అమలు చేసి తీరుతుందని చెప్పారు. కొండగట్టు అంజన్న ఆశీస్సులతో తెలంగాణలో 17 ఎంపీ స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. 10 ఏళ్లలో కేసీఆర్, వినోద్ కుమార్ కరీంనగర్ పార్లమెంటుకు ఏం చేశారో చెప్పాలని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు. బండి సంజయ్ మత పరమైన అంశాలు కాకుండా ప్రజలకు ఏం చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ఎన్నడూ కారులోంచి కాలు కింద పెట్టని వినోద్ కుమార్... ఇవాళ మార్నింగ్ వాక్ పేరుతో ఓటర్లను ప్రజలను మోసం చేస్తున్నారని పొన్నం విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని, అప్పుడే పేదల కష్టాలు తీరుతాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ పార్లమెంటు స్థానానికి పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసం అందరం కలిసి కృషి చేస్తామని చెప్పారు. కొండగట్టు అంజన్న సన్నిధి నుండే ఎన్నికల పోరును ప్రారంభిస్తున్నానని తెలిపారు. బండి సంజయ్, వినోద్ కుమార్ లు అబద్దాల ప్రచారం మానుకొని నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలని హితవు పలికారు.బీజేపీ ఎంపీ బండి సంజయ్ పై తీవ్ర విమర్శలు చేశారు. నరేంద్రమోదీ ఫోటో పెట్టుకుని ఎన్నికలకు వెళ్ళే దమ్ముందా బండి సంజయ్? అంటూ ప్రశ్నించారు.

# పంచాంగ శ్రవణం కన్నా, రాజ్యాంగ పఠనం మిన్న అనే అంశంపై చర్చ

**కాప్రా, ఏప్రిల్ 10(నినాదం న్యూస్):**
ఉగాది పండుగ ను పురస్కరించుకొని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూపు ఆధ్వర్యంలో మంగళవారం కమలానగర్ ఆఫీసులో "పంచాంగ శ్రవణం కన్నా, రాజ్యాంగ పఠనం మిన్న"అనే అంశంపై చర్చ కార్యక్రమం నిర్వహించారు. రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జయప్రకాష్ అధ్యక్షత వహించగా, సమన్వయం గొడుగు యాదగిరిరావు చేశారు. చర్చ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ ముఖ్యంగా ఉగాది పండగ ప్రకృతి పరమైన పండగ అయితే దానిని బ్రాహ్మణవాద మనువాదులు దాని లో పంచాంగం అనే పేరిట చొప్పించి, ప్రజలను తమ ఆధిపత్యం లోకి తీసుకోవటానికి పెద్ద పన్నాగంతో అందరిపై రుద్దారు. దాని ఫలితంగా ప్రజలలో వైశ్యమ్యాలు ఏర్పడి మూఢనమ్మకాల్లోకి కొట్టుకుపోయేటట్టుగా చేస్తున్నారు. దానికి విరుగుడుగా ప్రజలందరూ ఒక్కటే అని బోధించే రాజ్యాంగం ఏర్పడింది. అయితే దాన్ని బేఖాతరు చేస్తూ





మూఢనమ్మకాలను పెంచి పోషించే ప్రక్రియలో నేటికీ అదే పైత్యం పాలకులు పెంచి పోషిస్తున్నారు. రాజ్యాంగం మనలను ఐక్యం చేయడానికి ప్రయత్నిస్తుంటే ఈ బ్రాహ్మణీయ మనువాదం ప్రజలను చీల్చేందుకు ప్రయత్నిస్తుందనన్నారు. నేటి పాలకులు భారత రాజ్యాంగాన్ని లోపల ఉన్న అంశాలను ఒక్కటి ఒక్కటిగా నాశనం చేస్తున్నారని, తిరిగి అత్యధిక మెజార్టీతో పరిపాలన ఇస్తే పూర్తిగా రాజ్యాంగం మౌలిక సూత్రాలని మార్చివేస్తారని, రాజ్యాంగం ప్రసాదించిన రిజర్వేషన్లు ఒకటొకటిగా తూట్లు పొడిచి ఉద్యోగాలు లేకుండా చేస్తున్నారు. కాబట్టి ప్రజలను విడదీసే ధోరణితో ఉండే మనువాదులను దాన్ని రాజకీయ పార్టీ బీజేపీని ఓడించాలని అన్నారు. శ్రీమన్నారాయణ, జయప్రకాష్, నరసింహారావు, సావిత్రి, కర్రె మల్లేశం, ప్రసాద్ బాబు, నర్సింగ్ రావు, జయ రాజు లు మాట్లాడారు. సురేష్, జయరాజు, కవితలు చదివి వినిపించారు.ముఖ్యంగా పంచాంగం శ్రవణం కన్నా, రాజ్యాంగ పఠనం మిన్న అని వక్తలందరూ ఏకకంఠంతో ఉద్బోధించారు.హాజరైన సభ్యులందరూ కలిసి రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞగా చేశారు. అనంతరం శారద ఉగాది పచ్చడి అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోమటి రవి, లక్ష్మయ్య, పి బి చారి, జి శివరామకృష్ణ, జె చంద్రశేఖర్, శివన్నారాయణ, శారద, గోవిందరావు, గగన్ కుమార్, నరసింహారావు, నర్సింగరావు, ఉన్నికిష్ణన్, వెంకటేశ్వం రావు, రషీద్, రాజమల్లు, బాలు, మల్లేశం, రుక్కయ్య, కృపాసాగర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ధారూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా శ్రీకాంత్ రెడ్డి నియామకం



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 నినాదం న్యూస్:**
మంగళవారం నాడు వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో ధారూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గా ఎబ్బనూరు గ్రామం మాజీ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ అధ్యక్ష పదవి ఇచ్చిన జిల్లా పార్టీ అధ్యక్షులకు ధన్యవాదాలు తెలియజేస్తూ మండలంలో పార్టీని పటిష్ట పరుస్తూ సమన్వయంతో ముందుకు తీసుకువెళ్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, సొసైటి చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు, రాజేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వెంకటయ్య, రాజు గుప్తా, చంద్రమౌళి, అంజయ్య, అంజయ్య, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలు వేసవిలో వాహనదారులు, బాటసారులకు ఎంతో దోహదం

### -ప్రారంభించిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):**
చలివేంద్రాలు ఏర్పాటు చేయడం వలన వేసవిలో వాహనదారులు బాటసారిలకు ఎంతగానో దోహదపడతాయని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.షాపూర్ నగర్ హమాలి సంఘం కార్మికులు షాపూర్ నగర్ అడ్డ వద్ద ఏర్పాటు చేసిన చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఏఐటీయూసీ,సీఐటీయూ నాయకులతో కలిసి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్మికులే కలిసి ఎండాకాలంలో ప్రజల దాహార్తి తీర్చడానికి స్వచ్ఛందంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చెయ్యడం అభినందనీయమన్నారు. అందరు సమన్వయంతో ఒకరికొకరు సహకరించుకోవడం వల్ల సుహృద్భావ వాతావరణం ఏర్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, సీపీఎం కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ హమాలి కార్మికులు ఒక కుటుంబంగా జీవిస్తూ,తమ సంపాదనలో చేతనైనంత సహాయం ఇతరులకు చెయ్యడం ఆదర్శనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం చేసి ఆపదలో ఉన్నవారికి సహాయం చెయ్యడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి, సీఐటీయూ నాయకులు దేవదానం,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, డీ వై ఎఫ్ ఐ నాయకులు అంజయ్య, ఏఐటీయూసీ,సీఐటీయూ నాయకులు నర్సింహారెడ్డి, మహేందర్, శ్రీనివాస్, జార్జ్,చంద్రమౌళి,మహేందర్, గురప్ప, యాగంటి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కౌన్సిలర్ శంకర్ నాయక్ జన్మదిన వేడుకలు

### -వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ దుండిగల్ తాండ లో కౌన్సిలర్ శంకర్ నాయక్ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు ఆత్మీయులు అభిమానులు పార్టీ శ్రేణుల మధ్య నిర్వహించారు. కౌన్సిలర్ శంకర్ నాయక్ పుట్టినరోజు వేడుకలకు ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు హాజరై కేక్ కట్ చేయించి మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన ప్రజలు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను నియోజకవర్గంకు పలువురు నాయకులు, పలు కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజలు బుధవారం షాపూర్ నగర్ లోని ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఉగాది నూతన సంవత్సర శుభాకాంక్షల తో పాటు పలు ఆహ్వాన పత్రికలు అందచేశారు. పలు కాలనీలకు చెందిన ప్రజలు సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిదులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# 13న కేసీఆర్ సభను జయప్రదం చేయండి

- జిల్లా బహుజన ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించండి
- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎన్నికల ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 నినాదం న్యూస్:**
వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి పట్లోళ్ల కార్తిక్ రెడ్డి, వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు దఫాలుగా కెసిఆర్ కారు గుర్తుపై జిల్లాలో పరిచయం లేని వ్యక్తులను కూడా గెలిపించడం జరిగిందని, పార్టీ ఎంతో ప్రాధాన్యతను కల్పించిన అలాంటి వ్యక్తులు పార్టీకి నమ్మకద్రోహం చేసి వేరువేరు పార్టీల నుండి మరోసారి అభ్యర్థులుగా నిలబడి మన ప్రాంతాన్ని మోసం చేయాలని చూస్తున్నారని చేవెళ్ల ప్రజలు వాళ్లు నమ్మవద్దని, బహుజన ముద్దుబిడ్డ జిల్లాకు సుపరిచితులు గత 40 సంవత్సరాలుగా సామాజిక ఉద్యమాలు నిర్వహిస్తూ పేద ప్రజల పక్షాన నిలబడుతున్న కాసాని జ్ఞానేశ్వర్ ను బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలపడం జరిగిందని కాసాని జ్ఞానేశ్వర్లు భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు, వందరోజుల అసత్య అసమర్థ కాంగ్రెస్ పాలన ప్రజలకు అర్థమైందని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చేది లేదు రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు అయ్యేది లేదని ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాకపోతే ఆరు గ్యారంటీలు అమలు కావని చెప్పడం సిగ్గుచేటు అన్నారు, వందరోజుల పాలనలో ఒక్క గ్యారెంటీని 100% అమలు చేయలేదని రైతుబంధు 500 గ్యాస్ సిలిండర్ వ్యవసాయానికి నీళ్లు త్రాగునీళ్లు అన్నిట్లో ప్రభుత్వం విఫలమైందని, ఉచితంగా మహిళలకు బస్సు ప్రయాణ భారం మొండి బకాయిలు ఆర్టీసీకి ఎవరిస్తారని ప్రశ్నించారు, వికారాబాద్ జిల్లా వాసిగా ముఖ్యమంత్రి జిల్లాకు ఎన్ని నిధులు తీసుకువచ్చారని జిల్లాను అభివృద్ధి ఎలా చేస్తారో చేతల్లో చేసి చూపెట్టాలన్నారు, బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి ఉంటే ఎస్సీ నియోజకవర్గమైన వికారాబాద్ లో ప్రతి దళిత కుటుంబం లబ్ధి పొందేదని స్పీకర్ గా ఉన్న ప్రసాద్ కుమార్ నియోజకవర్గంలో ఉన్న దళిత కుటుంబాలను ఇప్పుడు ఏ విధంగా ఆదుకుంటారో సమాధానం చెప్పాలన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయికి తగ్గట్టు మాట్లాడడం నేర్చుకోవాలని చౌకబార్ మాటలు మానుకోవాలన్నారు, ఒక్క సారిగా కెసిఆర్ ప్రభుత్వం కుప్పకూలిపోగానే కొత్త హామీలు అమలవడం పక్కకు పెడితే ఉన్నా అందే లబ్ధి కూడా ప్రజలకు అందడం లేదని ప్రజలు తీవ్రమైన వ్యతిరేకతతో ఉన్నారన్నారు, తెలంగాణ పిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో జరిగిన చేరికలు చెల్లవని మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు స్టేట్మెంట్ లు గ్రూపుల్లో వైరల్ అయ్యేంతవరకు వచ్చాయంటే కాంగ్రెస్ పార్టీ దిగజారిపోయిందని విలువలు లేని రాజకీయాలు కాంగ్రెస్ లో కొనసాగుతున్నాయన్నారు, చేవెళ్ల పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలుపు నివ్వాలని, 13న చేవెళ్ల జరగబోయే భారీ భాహిరంగసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ధరూర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, బంటారం మండల ప్రధాన కార్యదర్శి అల్లపురం శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లు చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ అనంత్ రెడ్డి, గోపాల్, రాజుగుప్త సీనియర్ నాయకులు పడిగళ్ళ అశోక్ రాములు, వెంకటయ్య , అంజయ్య, యాదయ్య, మోహన్ రెడ్డి, అశోక్, నయాబ్ గౌడ్ ,గయాజ్, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్లు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):**
ఉగాది పండుగ సందర్భంగా ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ను కుత్బుల్లాపూర్ జంట సర్కిల్ లకు చెందిన పలువురు కార్పొరేటర్లు మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అందులో భాగంగా గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి, డివిజన్ జనరల్ సెక్రెటరీ నవాబు, అజయ్ గుప్తా తదితర టిఆర్ఎస్ నాయకులతో కలిసి శంబిపూర్ రాజు శాలువా కప్పి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 నినాదం న్యూస్:**



జిల్లాలోని ముస్లిం సహోదరులు వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ కోటిరెడ్డి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు. ఇట్టి సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇట్టి పండుగ సందర్బంగా ముస్లిం సోదరులకు సంతోషం, శాంతి మరియు శ్రేయస్సు కలగాలని, జిల్లాలో ఎక్కడ కూడా ఎలాంటి అవంఛానీయమైన సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణం లో పండుగను జరుపుకోవాలని ఎస్పీ తెలిపినారు.

# చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం

- ఉత్తరాంధ్ర సేవాసమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు
- ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నె సుబ్రమణ్యం

**కాప్రా, ఏప్రిల్ 9(నినాదం న్యూస్):**
వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థల ముందుకు వచ్చి మరిన్ని చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నె సుబ్రహ్మణ్యం కోరారు. ఉత్తరాంధ్ర సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం కుషాయిగూడ పారిశ్రామిక వాడలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ కూలర్ చలివేంద్రాన్ని మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉత్తరాంధ్ర సేవాసమితి ఆధ్వర్యంలో గత 14 సంవత్సరాలుగా చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు మాట్లాడుతూ మండుతున్న వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు ముందుకు వచ్చి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



ఉత్తరాంధ్ర సేవా సమితి ఫౌండర్ అధ్యక్షులు దండుగుల తారకేశ్వరరావు, వంజరపు సింహాచలం, టెంబూరు ఎర్రం నాయుడు, బైరి లక్ష్మణ్, వి. చిన్నికృష్ణ, కాళ్ల లక్ష్మీనారాయణ, బి. శివ, బి. చిట్టిబాబు, బోడ శ్రీనివాసరావు (అప్పన్న), టి. శేషగిరి, జి. కోటేశ్వరరావు, జి. రాము, కె. అనిల్ కుమార్, బి. ఆనంద్ రెడ్డి, ఎల్. శంకర్ నారాయణ, కుమ్మన శంకర్, బట్ట ఉమామహేశ్వరరావు, నక్క తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ దంపతులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్లు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దంపతులు కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని కార్పోరేషన్ కి చెందిన కొందరు కార్పొరేటర్లు పార్టీ ముఖ్య నేతలు మర్యాద పూర్వకంగా కలిసి క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మేయర్ దంపతులు వారందరికీ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ రెడ్డి,ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ,రమేష్ యాదవ్,తలారి సాయి ముదిరాజ్ ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్‌ను ముస్లీంలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**కాప్రా, ఏప్రిల్ 10(నినాదం న్యూస్) :**
ఉప్పల్ నియోజకవర్గం లోని మస్జిద్ లకు ఇమామ్ మరియు మోజన్ లకు రంజాన్ సందర్భంగా బి సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఎంతో నిష్ఠగా, కఠోర ఉపవాసాలు ఉండి పండుగ జరుపుకుంటున్న సందర్భంగా ఇమామ్, మోజన్ లకు సాంప్రదాయ నూతన దుస్తులను పంపిణీ చేస్తున్న బిల్ఆర్ ట్రస్ట్ వారికి అభినందనలు తెలిపారు. రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దుస్తులు పంపిణీ చేస్తామని, లాస్ట్ ఇయర్ మినిస్టర్ క్వార్టర్స్ లో మాజీ హోం శాఖ మంత్రి మహమ్మద్ అలీ చేతుల మీదుగా ఇచ్చామని ఈసారి స్పీకర్ చేతుల మీదుగా ఇచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ చైర్మన్




మహమ్మద్ బద్రుద్దీన్, నాయకులు ఎస్ ఏ రహీం, మహేమోద్, నయీమ్, సలీం, కరీం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకలకు హాజరుకావాలని మేయర్ దంపతులకు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్) :**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దంపతులు కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన నిజాంపేట్ శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవస్థానం అర్చకులు.ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించే శ్రీరామ నవమి వేడుకలకు ముఖ్య అతిధులుగా హాజరు కాగలరని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ రెడ్డి,ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ,తలారి సాయి ముదిరాజ్ ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 నినాదం న్యూస్:** వికారాబాద్ జిల్లా ముస్లిం సోదర సోదరీమణులందరికీ పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు, చేవెళ్ల నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ అయ్యూబ్ అన్సారి శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మండుటెండల్లోనూ ఎంతో నియమనిష్ఠలతో నెల రోజుల పాటు ఉపవాస



దీక్షలు నిర్వర్తించడం గొప్ప విషయమని అల్లా దీవెనలతో అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలతో జీవించాలని, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. నెల రోజుల పాటు ప్రత్యేక ప్రార్థనలు, ఉపవాస దీక్షలు, దాన ధర్మాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో నిమగ్నమైన ముస్లిం సోదరులు, అదే స్ఫూర్తితో గురువారం నాటి ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ను కూడా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచిస్తూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## చెరువు మట్టికి రైతులు దరఖాస్తు చేసుకోండి

### -కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం ప్రతినిది,నినాదం న్యూస్:**
చెరువుల్లో పేరుకుపోయిన చెత్తను పూడిక తీయడం ద్వారా చెరువులో నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు రైతు పొలల్లో సారవంతమైన ఎరువుకు ఉపయోగపడుతుందని ఇట్టి ప్రక్రియను పారద్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి వ్యవసాయ, ఇర్రిగేషన్ శాఖల అధికారులతో చెరువుల పూడికతీత, రైతుల అవసరాలకు చెరువుమట్టి సరఫరాపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ చెరువులలో పేరుకుపోయిన పూడికను తొలగించడం ద్వారా చెరువు నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు పూడిక ద్వారా తీసిన మట్టిలో పంటలకు కావలసిన పౌష్టికమైన ధాతువులు పంట దిగుబడికి దోహదపడతుందన్నారు. ఇట్టి సమాచారం రైతులకు తెలియజేయాల్సిన అవసరం ఇర్రిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులపై ఉందన్నారు. అవసరమైన రైతులు తమ పరిధిలోని రైతువేదికలలో ఉండే వ్యవసాయ విస్తరణ అధికారు(%ాజుూ%)లను సంప్రదించి తమ అవసరాలకనుగుణంగా వివరాలను దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతులు ఇర్రిగేషన్ శాఖ అధికారుల వద్దకు వెళ్లాల్సిలన అవసరం ఉండదని వ్యవసాయ శాఖ అధికారులు వివరాలను ఇర్రిగేషన్ శాఖ అధికారులకు వివరాలను తెలియజేసి సారవంతమైన, పూడిక తీసిన మట్టిని సమకూర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఇరిగేషన్ ఎస్.ఇ. నరసింగరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, ఇరిగేషన్ ఇ.ఇ. మంగళంపూడి వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఇంజనీర్లు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం ఏప్రిల్10,( నినాదం న్యూస్ ):**
రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) పండుగను గురువారం జరుపుకోనున్న సందర్భంగా ఉభయ జిల్లాలతో పాటు రాష్ట్రంలోని ముస్లింలందరికీ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులు ఎంతో నిష్ఠ తో ఉపవాసాలు(రోజా) ఉండి.. ఆకలిదప్పుల విలువ తెలుసుకొని.. పవిత్రంగా జరుపుకునే ఈద్ ఇదని పేర్కొన్నారు. సహనం, త్యాగం, జాలి, దయ, సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే దృఢ సంకల్పంతో..పిల్లలు, యువతకు దిశా నిర్దేశం చేసిన మాసం ఇదని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త (స) ఆదేశానుసారం.. అనాది నుంచి నేటి వరకు ఫిత్రా పేరిట ఆహారం, వస్త్రాలు, నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్రదాయం ఎంతో గొప్పదని మంత్రి పొంగులేటి అభివర్ణించారు. అంతటా ఈద్గాలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థనల నడుమ రంజాన్ పండుగను సంబరంగా జరుపుకోవాలని, ఈద్ ముబారక్ ఆత్మీయ శుభాకాంక్షలతో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## పల్లె దావఖానాలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

### - వివి పాలెం లో దావఖానను పరిశీలించిన కలెక్టర్



**ఖమ్మం, ఏప్రిల్ 10, ( నినాదం న్యూస్):**
పల్లె దవాఖానలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్, రఘునాథపాలెం మండలం వి. వెంకటయపాలెం గ్రామంలోని పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. షుగర్, బి పి. వ్యాధిగ్రస్థులకు ప్రతి నెలా మందులు ఇవ్వాలన్నారు. వ్యాధినిరోధక టీకాలు ఎంతమంది పిల్లలకు ఇచ్చినది, ఇంకా ఎంత మందికి ఇవ్వాల్సింది అడిగి తెలుసుకున్నారు. వ్యాధినిరోధక టీకాలు ఇవ్వాల్సిన ప్రతి ఒక్క పిల్లవాడికి అందించాలన్నారు. పాము, కుక్క కాట్లకు మందులు అందుబాటులోఉంచాలన్నారు. ఇడిడి చార్ట్ ప్రదర్శించాల న్నారు. గర్భిణులకు అవసరమైన పరీక్షలు సమయానుసారం చేయించాలని ఆయన తెలిపారు. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఎండ వేడి నుంచి కనీస జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పట్టణాలు, గ్రామాల్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాల్లో స్థానిక ప్రజలను వేసవి జాగ్రత్తలపై అవగాహన పరచాలని అధికారులను సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మాలతీ, డాక్టర్ బాలకృష్ణ మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గండి యాదన్న కుటుంబానికి రూ.45వేల ఆర్థిక చేయూత



**ఇల్లందు,ఏప్రిల్10(నినాదం న్యూస్):**
నియోజకవర్గ ప్రజా నాయకుడు,విప్లవోద్యమం కోసం జీవితాన్ని అంకితం చేసి పేదరికంతో మృతి చెందిన యాదన్న కుటుంబానికి ఏజెన్సీ గౌడ్ హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో రూ.45 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.బుదవారం పట్టణంలోని సంజయ్ నగర్ లో నివాసముంటున్న యాదన్న కుటుంబసభ్యుల వద్దకు వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న భార్యను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇల్లందు ఏజెన్సీలో అన్ని వర్గాల ప్రజలకు పోడు భూముల సాధన,గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన,గౌడుల వృత్తి పరి రక్షణ కోసం అనేక రకాలుగా పోరాడిన యోధుడుగా యాదన్న ప్రజల అభిమానాన్ని పొందిన నాయకుడు గా నిలిచారన్నారు.పరిరక్షణ కమిటి నాయకులు వెంకన్న, నాగయ్య, సత్యం, శ్రీరామ్ కోటయ్య, ఆంజనేయులు, వెంకన్న, యాకయ్య, శంకర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నోడల్ అధికారులు విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

**ఖమ్మం, ఏప్రిల్ 10, ( నినాదం న్యూస్ ):**
ఎన్నికల నోడల్ అధికారులు, తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా చేపట్టాలని, రాబోయే ఎన్నికలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల నోడల్ అధికారులతో, ఎన్నికల సన్నద్ధతపై జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ సహాయక కేంద్రాల ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్, ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన పై సమీక్ష నిర్వహించారు.

# భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర

- దేశ ప్రతిష్ఠతను దిగజార్చుతున్న కేంద్రం
- ప్రజాస్వామ్యాన్ని సెక్యులరిజాన్ని నాశనం చేస్తున్న మోదీ
- పత్రికా సమావేశంలో మంత్రి సీతక్క



**మణుగూరు ఏప్రిల్ 10 ( నినాదం న్యూస్) :** దేశంలో 10 ఏళ్ల బిజెపి పాలనలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజ్యాంగ ఏతర శక్తిగా మారి భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్నారని పంచాయతీరాజ్ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం మణుగూరు డివిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల ప్రసార సభలో పాల్గొని ఆమె పత్రిక సమావేశంలో మాట్లాడారు. పోరు గు దేశం పాకిస్తా తో భారతను పోల్చుతూ దేశ ప్రతిష్టను దిగజార్చుతున్నారని ఆమె అన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ దేశంలో ఉన్న సెక్యులరిజాన్ని ఐక్యమత్యాన్ని దిగజార్చుతూ మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెడుతూ పైశాచిక ఆనందాన్ని పొందుతూ దేశంలో అన్ని కులాలు మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని ఆమె విమర్శించారు. యుగ యుగాల ఔన్నత్యాన్ని లౌకిక వాదాన్ని అణచివేస్తూ సనాతన ధర్మాన్ని నాశనం చేస్తున్నారని విమర్శించారు. దేశంలో ఎప్పుడు పార్లమెంట్ ఎన్నికలు వచ్చినా మోడీ తన దీనస్థితి చాటుకుంటూ సైనికులు రాజ్యాంగం అంటూ ప్రసంగాలు ఇస్తూ దేశ ఔన్నత్యాన్ని నవ్వులపాలు చేస్తున్నారని ఆమె విమర్శించారు. దేశానికి స్వాతంత్రం వచ్చే ముందు భారత దేశం దీనస్థితిలో ఉందని అటువంటి మన దేశంలో రైల్వే స్టేషన్లో విమానాశ్రయాలు భారీ ప్రాజెక్టులను నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనిని ఆమె అన్నారు. అటువంటి రైల్వే స్టేషన్లలో చాయి వాల గా ఉండి దేశానికి ప్రధానమంత్రి అయ్యావు అంటే కాంగ్రెస్ పార్టీ పుణ్యమై నని ఆమె గుర్తు చేశారు .ఓట్ల కోసం దేశంలో మత ద్వేషాలు రెచ్చగొడుతూ కులాల మధ్య చిచ్చులు పెడుతూ బావ స్వేచ్ఛను నాశనం చేస్తూ లబ్ధి పొందాలని బిజెపి మొదటినుంచి ఉన్న పథకమేనని ఆమె అన్నారు. గత ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే 10 కోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తామని మోదీ వాగ్దానం చేయడం జరిగిందని అన్నారు కానీ ఇప్పటికీ పదేండ్లు నుంచి అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ఎన్ని కోట్లు ఉద్యోగాలు ఇచ్చారో తెలపాలని ఆమె డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో తన ఔన్నత్యాన్ని చాటుకునేందుకు కులమతాలను భిన్నత్వంలో ఏకత్వం చేసి దేశంలో రామరాజ్య పాలనను అందించిందని ఆమె తెలిపారు. దేశం కోసం ప్రజల కోసం ప్రాణ త్యాగాలు చేసింది కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశంలో ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించి పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఉచితంగా ఇస్తామని ఆమె స్పష్టం చేశారు. మోడీ ప్రజలపై భారం మోపుతున్నారని పేదల కట్టుకునే బట్టల పై జీఎస్టీ భగవంతునికి భక్తునికి అనుసంధానం చేసే అగర బత్తులు పై కూడా జీఎస్టీ టాక్స్ వేసి ముక్కు పిండి వసూలు చేస్తుందని ఆమె విమర్శించారు. దేశంలో రాజ్యాంగ ఏతర శక్తులను బాగు చేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి బిఎస్ఎన్ఎల్ ఎల్ఐసి ఉన్నత విద్యాలయాల ను ప్రవేటికరిస్తుందని ఆమె విమర్శించారు. మరలా కేంద్రంలో మోడీ ప్రభుత్వం వస్తే ఎస్ టి ఎస్ సి మైనార్టీలు రిజర్వేషన్లు మొత్తం ఎత్తివేసే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. అలాగే తెలంగాణ సెంటిమెంట్ ని అడ్డం పెట్టుకొని పదేళ్లపాటు కెసిఆర్ పాలన ను అందించి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ఆమె విమర్శించారు. పదేళ్లపాటు రాష్ట్రంలో ఇష్టారాజ్యంగా పరిపాలన చేస్తూ రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పు లోకి నెట్టు వేయడం జరిగిందని ఆమె అన్నారు. రాష్ట్రంలో 40 వేల కోట్ల రూపాయలు కాంట్రాక్టర్ పెండింగ్ బిల్లును పెట్టేసి రాష్ట్రంలో కాంట్రాక్టర్ వ్యవస్థని నాశనం చేశారని ఆమె విమర్శించారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబ సభ్యులు వందల కోట్లు దోచుకొని దాచుకొని పగటి వేషాలు లాగా నటన చేస్తున్నారని ఆమె విమర్శించారు. లిక్కర్ కేసులో కేసీఆర్ కూతురు కవిత చిక్కుకొని వందల కోట్లు అవినీతి చేసినట్టు ఈ డి సి బి ఐ ద్వారా తెలుస్తుందని ఆమె విమర్శించారు. ఫోన్ టాపింగ్ వ్యవహారం రాజ్యాంగ విరుద్ధమని తెలిసినా ఉన్నత వ్యక్తుల ఫోన్లను టాపింగ్ చేసి కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులు అప్పటి అధికారులు తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నారని ఆమె మెర్సించారు. మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ అభ్యర్థిస్తూ చేతి గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. చేతి గుర్తుపై ఓటు వేయడం అంటే రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమేనని ఈ సెంటిమెంటును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పో రిక బలరాం నాయక్ మాట్లాడుతూ....... గతంలో కేంద్ర మంత్రిగా ఉండి పినపాక నియోజకవర్గానికి 2000 కోట్ల రూపాయలు మంజూరు చేశామని తద్వారా బూర్గంపాడు నుంచి ఏటూరు నాగారం వరకు బీటీ రోడ్డుగా మార్చమని ఆయన తెలిపారు. మరలా గెలిపిస్తే ఆరు గ్యారంటీతోపాటు నిరుపేదలకు పోడు భూములకు పట్టాలి ఇప్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. గతంలో ఎల్ డబ్ల్యు స్కీం ద్వారా 100 కోట్ల రూపాయలు మంజూరు చేయించామని తద్వారా అనేక అభివృద్ధి పనులు ఈ పార్లమెంట్ నియోజకవర్గంలో చేయటం జరిగిందని గుర్తు చేశారు. భద్రాచలంలో ఉన్న ఐటీసీ ఫ్యాక్టరీ 40 కోట్లు ఖరీదైన భూమిని ఐ టి సి కి ఇప్పించడం ప్రథమ భూమికి పోషించడం జరిగిందని ఆయన తెలిపారు. మరల మహబూబాబాద్ పార్లమెంటు నుంచి గెలిపిస్తే ఐ టి సి తరఫున 5000 మందికి ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. భద్రాచలం ప్రాంతాన్ని టూరిజం ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు నా వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. చేతి గుర్తుకే ఓటు వేస్తే రాహుల్ గాంధీకి వోటేసినట్టేనని ఆయన అన్నారు.అనంతరం స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో పదేళ్ల పాలనలో రాష్ట్ర మొత్తం ధ్వంసం చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేసిన కళ్యాణ లక్ష్మి దళిత బంధువు డబల్ బెడ్ రూమ్ ఇల్లు భారీ ఎత్తులో గత ప్రభుత్వం దోచుకోవటం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పరిపాలనలో ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలలో ఇప్పటికే ఐదు గ్యారెంటీలో అమలు చేశామని పార్లమెంటు ఎన్నికల్లో అనంతరం ఇచ్చిన హామీలను నెరవేర్చి కాంగ్రెస్ పార్టీ నిబద్ధతను నిలబెట్టుకుంటుందని ఆయన అన్నారు. ఈ పదేళ్ల కాలంలో పినపాక నియోజకవర్గం లో గత పాలకులు దౌర్జన్యాలు భూ దందాలు ఇసుక దందాలు కోట్ల రూపాయలు దోసుకున్నారని త్వరలో వారిపై పై చట్ట ప్రకారంగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి బలరాం నాయక్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో మండల ప్రెసిడెంట్ నవీన్ మండల కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు భువనగిరి శివ సైదులు పాలమూరు రాజు సామా శ్రీనివాస్ రెడ్డి గాండ్ల సురేష్ దొబ్బల వెంకటప్పయ్య సోమేశ్వర్ గౌడ్ త్రిమూర్తులు పినపాక కరకగూడెం అశ్వాపురం మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# చిరస్మరణీయుడు మహ్మద్ రజబ్ అలీ

**నినాదం న్యూస్ ఖమ్మం ప్రతినిధి:**
ఖమ్మం: సుదీర్ఘకాలం శాసనసభ్యునిగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషిచేసిన మహ్మద్ రజబ్లీ చిరస్మరణీయుడని సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. తెలంగాణ సాయుధపోరాటయోధునిగా, కమ్యూనిస్టుపార్టీ నాయకునిగా రజబ్ అలీ ప్రజల హృదిలో నిలిచిపోయారని ఆయన తెలిపారు. మహ్మద్ రజబ్ అలీ 28వ వర్థంతి సందర్భంగా ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన రజబ్ అలీ తొలినాళ్ళల్లో ఉర్దు తెలుగు అనువాదకునిగా పనిచేశారని, తెలంగాణలో నాటి ప్రత్యేక పరిస్థితులను చూసి కమ్యూనిస్టుపార్టీలో చేరారన్నారు. ఖమ్మం జిల్లాలో జరిగిన ఆంధ్రమహాసభ రైతాంగ ఉద్యమంలో, బండిపట్టాల ఉద్యమంలోను చురుకుగా పాల్గొన్నారని హేమంతరావు తెలిపారు. సాయుధ తెలంగాణ పోరాట కాలంలో మూడున్నర సంవత్సరాల పాటు రజర్అలీ జైల్ జీవితం గడిపారని, ఖమ్మం నియోజకవర్గం నుండి రెండు సార్లు సుజాతనగర్ నియోజకవర్గం నుంచి 4 సార్లు శాసనసభకు ఎన్నికయ్యారన్నారు. చట్టసభలలో పేదల వాణి వినిపించి ప్రజల మనిషిగా పేరొందరన్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ నిర్వహించిన పలు ప్రజా ఉద్యమాలకు రజబ్ అలీ నాయకత్వం వహించారని గణేశ్వరం, వినోభానగర్ తదితర చోట్ల చారిత్రిక భూ పోరాటాలకు నాయకత్వం వహించి వందలాది ఎకరాలను పేదలకు పంపిణీ చేశారన్నారు. ముఖ్యంగా గిరిజన సమస్యల పరిష్కారం కోసం ఆయన



చేసిన కృషి వెలకట్టలేనిదని గిరిజనులు ఆయనను ముద్దుగా లంబాడోళ్ళ రాందాసుగా పిలుచుకునేవారని హేమంతరావు గుర్తుచేశారు. పాలకుల, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడమే రజబ్ అలీకి మనమిచ్చే నివాళీ అన్నారు. ఈ సభలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గసభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, సి. హెచ్. సీతామహాలక్ష్మి, మేకలశ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు గాదె లక్ష్మినారాయణ, ఇటికాల రామకృష్ణ, యనాలి సాంబశివారెడ్డి, ఏనుగాంధీ, బోడా వీరన్న, ఎస్.కె. సైదా నాయకులు మేకల రవి, జ్వాల నర్సింహారావు, ఎస్.కె.చానా తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు నామ నాగేశ్వర్ రావు రంజాన్ శుభాకాంక్షలు

- ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలి
- పంటలు సమృద్ధిగా పండి, రైతులు ఆనందంగా జీవించాలి



**ఖమ్మం ప్రతినిది, నినాదం న్యూస్, :**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముస్లిం సోదరులందరికీ బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో పవిత్ర రంజాన్ ( ఈద్ – ఉల్ – ఫితర్ ) పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఉపవాస దీక్ష మనిషిలో త్యాగం, కరుణ, సానుభూతి, ప్రేమను పెంచి, సర్వ పాపాలు తొలగిపోయేలా చేస్తుందని నమ్ముతారని అన్నారు. రంజాన్ ఉపవాస దీక్షల ద్వారా పరిఢవిల్లిన క్రమశిక్షణ, పరోకారం, సోదరతత్వం, దైవభక్తి, ఆధ్యాత్మిక చింతన స్ఫూర్తితో ఈద్ –ఉల్ –ఫితర్ పర్వదిన వేడుకలను కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి సంతోషంగా జరుపు కోవాలన్నారు.అల్లా దీవెనలతో తెలంగాణ రాష్ట్రం, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.మంచి వర్షాలు పడి, రైతులు సమృద్ధిగా పంటలు పండేలా వారిని ఆశీర్వదించాలని నామ ఆకాంక్షించారు. అల్లా అందరి జీవితాల్లో ఆనందాలు నింపి,వారి ఆశలు నెరవేర్చాలని అన్నారు. పవిత్ర రంజాన్ మాసం ఓ అద్బుత ప్రయాణమని, అందులో ఈద్ – ఉల్ – ఫితర్ ఓ అద్భుత ఘట్టమన్నారు. రంజాన్ అంటే క్షమాపణ కోరడానికి మరో అవకాశమన్నారు. అల్లా ఆశీస్సులు ,అనుగ్రహం ఎల్లవేళలా సదా అందరిపై ఉండి , ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరికి శాంతి,శ్రేయస్సును ప్రసాదించాలన్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి కష్టాన్ని అధిగమించే శక్తి అల్లా ఇవ్వాలని అన్నారు. ప్రేమ,దయ,సహనం, సంతోషాల కలయికే రంజాన్ మాసమని నామ అన్నారు. లోకంలో ఎంతో మంది అభాగ్యులు , నిరుపేదలు ఆకలితో అలమటిస్తూ దుర్భరమైన జీవితాలను వెల్లబుచ్చుతున్న వారి కోసం మానవత్వంతో విధిగా తమ సంపాదనలో కొంత దానం చేయడం ద్వారా ముక్తి ,శుభ ఫలితాలు లభిస్తాయని పవిత్ర ఖురాన్ స్పష్టం చేస్తుందని అన్నారు. మానవీయ విలువలను తెలియజేసే పవిత్ర ఖురాన్‌ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని, చదవాలని, వినాలని నామ అన్నారు. అల్లాపై విశ్వాసం ఉంచి,స్వచ్ఛమైన మనసుతో ఉపవాసం చేయడం ద్వారా నిర్దేశిత లక్ష్యం ఫలిస్తుందనే విశ్వాసం ఉందని అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో అల్లా దీవెనలతో ప్రతి ఒక్కరూ కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని, అన్ని విధాలా అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. వారికి అల్లా అన్ని విధాలా అండగా ఉండి, వారిని ముందుకు నడిపించాలన్నారు. పవిత్ర రంజాన్ పండుగ వెనుక అద్భుతమైన సందేశం దాగి ఉందని అన్నారు. ప్రపంచ మానవాళికి మంచి చేసే ఉద్దేశం ఉందన్నారు. ఇది క్రమశిక్షణను, దాతృత్వాన్ని, ధార్మిక చింతనను ప్రజలకు బోధిస్తుందన్నారు. ఖురాన్ పఠనంతో మనస్సు, శరీరం, ఆత్మ అన్నీ పరిశుద్ధమవు తాయని చెప్పారు. పవిత్ర గ్రంథమైన ఖురాన్ ఈ మాసంలోనే ఆవిర్భవిం చిందన్నారు. అందుకే ఈ మాసమంటే ముస్లింలకు అత్యంత ప్రవిత్రమైనదిగా భావిస్తారని అన్నారు. దివ్య ఖురాన్ మానవుడు ఎలా బతకాలి? ఎలా బతకవద్దనే విషయాలను చాలా స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. వరాల మాసంగా రంజాన్‌ను పేర్కొంటారని, జీవితాన్ని, జీవిత గమనాన్ని పవిత్రంగా మార్చి మనసుకు ప్రశాంతత ఇచ్చేదే రంజాన్ అని అన్నారు. మనసులోనే స్వర్గం అనుభూతిని కలిగించేది రంజాన్ నెల అని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## చెరువుల్లో పేరుకుపోయిన పూడిక పనులను వెంటనే చేపట్టాలి



**ఖమ్మం ఏప్రిల్,10, ( నినాదం న్యూస్ ):**
చెరువుల్లో పేరుకుపోయిన చెత్తను పూడిక తీయడం ద్వారా చెరువులో నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు రైతు పొలల్లో సారవంతమైన ఎరువుకు ఉపయోగపడుతుందని ఇట్టి ప్రక్రియను పారద్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి వ్యవసాయ, ఇర్రిగేషన్ శాఖల అధికారులతో చెరువుల పూడికతీత, రైతుల అవసరాలకు చెరువుమట్టి సరఫరాపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెరువులలో పేరుకుపోయిన పూడికను తొలగించడం ద్వారా చెరువు నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు పూడిక ద్వారా తీసిన మట్టిలో పంటలకు కావలసిన పౌష్టికమైన ధాతువులు పంట దిగుబడికి దోహదపడతుందన్నారు. ఇట్టి సమాచారం రైతులకు తెలియజేయాల్సిన అవసరం ఇర్రిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులపై ఉందన్నారు. అవసరమైన రైతులు తమ పరిధిలోని రైతువేదికలలో ఉండే వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి తమ అవసరాలకనుగుణంగా వివరాలను దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతులు ఇర్రిగేషన్ శాఖ అధికారుల వద్దకు వెళ్లాల్సిలన అవసరం ఉండదని వ్యవసాయ శాఖ అధికారులు వివరాలను ఇర్రిగేషన్ శాఖ అధికారులకు వివరాలను తెలియజేసి సారవంతమైన, పూడిక తీసిన మట్టిని సమకూర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇరిగేషన్ ఎస్.ఇ. నరసింగరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల పాల్గొన్నారు.

## ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాడుదాం

### - టిజిఓ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాసరావు




**ఖమ్మం ఏప్రిల్10, ( నినాదం న్యూస్ ):**
రాష్ట్ర ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం టీజీవో పోరాటం చేస్తుందని టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు అన్నారు.సోమవారంస్థానిక టి జి ఓ భవన్లో టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు టీజీవో ఖమ్మం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉంది కాబట్టి ఉద్యోగుల సమస్యలపై తీసుకున్న కార్యాచరణ కొంత వేగం తగ్గింది. తప్ప సమస్యలపై తమ ప్రాతినిధ్యం నిరంతరం కొనసాగుతుంది అని తెలియజేశారు. ఉద్యోగుల సమస్యలపై నిన్నటిదాకా నాయకులు గా చలామణి అయిన వారు తమ స్వార్థ ప్రయోజనాలకు వాడుకుని ఉద్యోగుల సమస్యలను గాలికి వదిలేసి నేడు మాట్లాడుతుండటం సిగ్గుచేటు అని తెలిపారు. బకాయిపడిన డిఏలు 1 -7- 2022 నాటికి 6,40,000 మంది ఉద్యోగులకు 2500 కోట్లు రెండవ డి ఏ 01-01-2023 నాటికి 1800 వందల కోట్లు 1 -7 -2023 నాటికి 1100 కోట్లు మొత్తం 5400 కోట్లు ఉద్యోగులకు అందాలని ....నాలుగవ డిఏ పిఆర్సి లో కలుస్తుంది.. కాబట్టి వీటన్నింటినీ దశలవారీగా ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత సాధించుకుంటామని తెలిపారు.. ముఖ్యంగా నగదుతో సంబంధంలేని సమస్యలు చాలా ఉన్నాయి. మొదటిది 317 జీవో అందులో భార్యాభర్తలు తల ఒకచోట పనిచేస్తూ ఉన్నారు.. కనీస మానవత్వం లేకుండా 317 జీవోతో ప్రభావితం అయిన ఉద్యోగులకు కౌన్సిలింగ్ కూడా నిర్వహించకుండా ఎక్కడో సంగారెడ్డి వారిని భద్రాచలంలో సత్తుపల్లిలో అత్యంత దూరంగా పోస్టింగ్లు ఇవ్వడం తో వారి మనోవేదన అరణ్య రోదన అయింది.. ఈ విషయమై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి సమస్యలు అన్నీ కూడా వివరించడం జరిగింది.. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఏపీ నుండి 10 సంవత్సరాల తర్వాత నాలుగో తరగతి ఉద్యోగులను తెలంగాణకు తీసుకువచ్చిన ఘనత ప్రస్తుత టీజీవో నాయకత్వానికి చెందుతుంది.. కాబట్టి ఉద్యోగులను అవమానించడం అనేది గత పది సంవత్సరాలుగా చూసాము ఆ పరిస్థితులు మారడం కోసం ఉద్యోగుల ఆత్మ గౌరవం కాపాడటం కోసం ప్రస్తుత ఉద్యోగ సంఘాల నాయకత్వం పనిచేస్తుంది. అని తెలిపారు.. వైద్య ఆరోగ్య శాఖకు చెందిన 142 జీవోను పున సమీక్షించాలి అని మధ్యంతర భృతిని ఐదు శాతం నుండి 20 శాతం వరకు పెంచాలి అని... ఎన్నికల కోడ్ ముగియగానే సాధారణ బదిలీలను కౌన్సిలింగ్ పద్ధతిలో నిర్వహించాలని, అదేవిధంగా జిల్లాస్థాయి డివిజన్ స్థాయి మండల స్థాయి అధికారుల పట్ల అవమానకరంగా అనుచితంగా ప్రవర్తిస్తున్న కొంతమంది జిల్లా కలెక్టర్ల పైన తగు చర్యలు తీసుకోవాలి అని అన్నారు.20 24 మార్చి 31వ తేదీ లోపు పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులు రీ షెడ్యూల్ చేయాలి అని.. రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఓ మహిళా నాయకురాలు సుధారాణి విజయలక్ష్మి డిపి గణేష్ సతీష్ మోదుగు వెంకటేశ్వర్లు పి వీరస్వామి ఎన్.వి.కృష్ణారావు పుష్ప రాజ్ వి రమేష్ సంజీవరెడ్డి నాగేశ్వరరావు రమణ మరియు టీఎన్జీవో నాయకులు కొణిదల శ్రీనివాసరావు గుంటుపల్లి శ్రీనివాసరావు గంగవరపు బాలకృష్ణ జైపాల్ దుర్గాప్రసాద్ తాళ్లూరు శ్రీకాంత్ వెంకట్రావు రాజకుమార్ భీముడు తేజావత్ శ్రీనివాస్ విజయ్ గోపయ్య డ్రైవర్ల సంఘం నుండి ఎండి హకీమ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నుండి బిక్కు నాయక్ అస్మత్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్‌లో భాగంగానే పంటల ఎంపిక

- నిజామాబాద్ జిల్లాలో పసుపు
- కామారెడ్డి జిల్లాలో మామిడి
- చాయ్ పే చర్చలో రైతులతో ఎంపీ అరవింద్



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
మనది మోదీ కుటుంబం లో భాగంగా ఆర్మూర్ పట్టణంలో చాయిపే చర్చ కార్యక్రమం బుధవారం ఉదయం జరిగింది. నిజామాబాద్ ఎంపీ, బిజెపి అభ్యర్థి ధర్మపురి అర్వింద్, రైతులు, స్థానికులు ఈ చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి అరవింద్ మాట్లాడుతూ ఫర్టిలైజర్, యూరియా లు వంటి వాటి మీద రైతులకు రూ. 18వేలు రైతులకు , ప్రతి ఎకరాకు రూ. 6వేలు కిసాన్ సమ్మాన్ నిధి కింద అందిస్తున్నారు అన్నారు. నిజామాబాద్ జిల్లాకు పసుపు, జగిత్యాల జిల్లా కు మామిడి ని వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ కింద ఎంపిక చేశాం అన్నారు. ఈ రెండు పంటల ఎగుమతులపై కేంద్రం చర్యలు తీసుకుంది అన్నారు. అందులో భాగంగానే పసుపు ను ఇతర దేశాలకు ఎగుమతి చేశాం.. మంచి ధర లభించిందిన్నారు. పసుపు బోర్డు వస్తే.. విత్తనాలు, భూసార పరీక్షలు మొదలు.. అన్ని అంశాలపై దృష్టి ఉంటుంది అనీ తెలిపారు. పరిమితిలో ఎరువులు వాడితే పసుపు ఎగుమతులకు డిమాండ్ ఉంటుందని, గోదాములు, పసుపు శుద్ధి కర్మాగారాలు వస్తాయి అని పేర్కొన్నారు. రైతులు, వినియోగదారులను కలిపే వ్యవస్థ ఏర్పాటు అవుతుందని, రైతుల వద్దకే కొనుగోలుదారు వచ్చి పంట కొనేలా వ్యవస్థ ఏర్పాటు అవుతుంది అనీ ఎంపీ అరవింద్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కేవలం ఒకే ఒక్క రైల్వే బ్రిడ్జి ఉండేది.. నేను వచ్చాక ఏడు తీసుకొచ్చాను అని అవినీతి కారణంగానే పార్లమెంట్ పరిధిలోని చక్కెర పరిశ్రమలు తెరుచుకోవడం లేదు అన్నారు. తెలంగాణలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు నిజామాబాద్ సరైన ప్రదేశం అణువుగా ఉందన్నారు. మోది రాక ముందు వరి మద్దతు ధర రూ. 1300 ఉంటే.. మోది వచ్చాక రూ. 2 వేలు దాటిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి కొమ్ము కాస్తోంది అన్నారు. ఆర్మూర్ లోని జీవన్ మాల్ విషయంలో అధికారం వచ్చిన వెంటనే నోటీసులు ఇచ్చి కాంగ్రెస్ హడావుడి చేశారని, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి.. కాంగ్రెస్ నాయకులు, అధికారులకు కొంచెం చెల్లించగానే మళ్ళీ సపుడు లేదు అన్నారు . స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ కు రూ. 50 కోట్లు కట్టాలి, కరెంట్ డిపార్ట్మెంట్ కు ఒక కిస్తి మాత్రమే కట్టాడు, ఇంకా ఆర్టీసీ, మున్సిపాలిటీ కి కట్టాలి కానీ ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. నిజామాబాద్ మార్కెట్ యార్డు తెలంగాణా లోనే పెద్దదని, పసుపు లావాదేవీల మీదనే యార్డు కు రూ 10-12 కోట్లు ఆదాయం వస్తుంది... ఏటా 20 కోట్ల ఆదాయం ఉంటుంది అన్నారు. కానీ ఆ నిధులు నిజామాబాద్ మార్కెట్ యార్డులో ఖర్చు చేస్తలేరని కొన్నేళ్లుగా ఆ నిధులు మొత్తం సిరిసిల్ల, సిద్ధిపేట కు వెల్లియిపోయాయి అని ఆరోపించారు. నిజామాబాద్ మార్కెట్ యార్డులో ఒక్క సౌలత్ ఏర్పాటు చెయ్యలేదు అనీ ఆవేదన వ్యక్తం చేశారు. సీఏఏ 2019 లో తెస్తే... కాంగ్రెస్ లొల్లి పెట్టింది ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముస్లిం లకు సైతం పౌరసత్వం ఇవ్వాలని ఆందోళన చేశాడు అన్నారు. ఇప్పుడు సీఏఏ అమలు చేస్తుంటే ఎన్నికలు ఉన్నాయని హిందువుల ఓట్ల కోసం జీవన్ రెడ్డి మౌనంగా ఉన్నాడు అన్నారు.

## నీటి సమస్య పరిష్కారానికి హెల్ప్‌లైన్ సెంటర్ ఏర్పాటు

- మునిసిపల్ కమీషనర్ యూసుఫ్..



**మిర్యాలగూడ, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
మిర్యాలగూడ పట్టణ పరిధిలో నీటి సమస్యలు ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని స్థానిక మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసఫ్ ఒక ప్రకటనలో కోరారు. పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. నీటి సమస్య ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 9010164671కు ఫోన్ చేయాలని కోరారు. నీటి వృధా చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఈద్గాలో రంజాన్ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ భార్గవ్



**మిర్యాలగూడ, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
మిర్యాలగూడ పట్టణంలోని బంగారిగడ్డలోని పురాతన ఈద్గాలో రంజాన్ నమాజ్ ఏర్పాట్లను మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ పరిశీలించారు. ఈద్గా వద్ద మున్సిపల్ నిధులతో జరుగుతున్న పనులను పనులను, చేయబోయే పనులను భార్గవ్, మున్సిపల్ కౌన్సిలర్లు ఇలియాస్ ఖాన్, ఎం.ఎ.సలీంఖాద్రి, జమీయతే ఉల్మా మిర్యాలగూడ అధ్యక్షులు మౌలానా మొహమ్మద్ వలిఉల్లా తో కలిసి పరిశీలించారు. హై మాస్ట్ లైట్ల గ్రావెల్ పనులు త్వరగా పూర్తి చేయాలని మునిసిపల్ అధికారులను చైర్మన్ ఆదేశించారు. కార్యక్రమంలో ఈద్గా కమిటీ సభ్యులు మోయిజ్ వసీం, పహీముద్దీన్ మాజీ కౌన్సిలర్ జానీ, పర్వేస్ సమీర్ పనులను పరిశీలించి హైమాస్ లైట్లు గ్రావెల్ పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

## విద్యార్థులు వినూత్న ప్రదర్శన



**కోదాడ టౌన్, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
పట్టణంలోని తేజ టాలెంట్ స్కూల్ లో విద్యార్థులు రంజాన్ పండుగ సందర్భంగా వినూత్న రీతిలో రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఈద్ ముబారక్ పేరుతో కూర్చొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం అప్పారావు , సెక్రెటరీ సంతోష్ కుమార్ రామ్మూర్తి సోమనాయక్ నవ్య ఝాన్సీ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విప్లవ కళారంగ సారధి కానూరి



**కోదాడ టౌన్, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
లాల్ బంగ్లాలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో అరుణోదయ వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు 9వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు దోపిడీ, పీడన, అసమానతలు లేని సమాజం కోసం తన కలాన్ని, గళాన్ని పీడిత ప్రజల బతుకులలో మార్పుకోసం అంకితం చేసాడని అన్నారు. కళ కళ కోసం కాదు, కళ ప్రజల కోసమని నమ్మిన ఆచరణశీలి, అరుణోదయ సంస్థ వ్యవస్థాపకుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అనేక జిల్లాలు తిరిగి ఎంతోమందికి శిక్షణ ఇచ్చి కళాకారులుగా మలిచి విప్లవోద్యమ విస్తరణకు తోడ్పాటుఅందించాడు. తన సొంత జీవితాన్ని వదిలిపెట్టి ప్రజల మధ్యనే నూరేళ్లు జీవించి అస్తమించిన నిరాడంబర త్యాగజీవి అని కొనియాడారు. నిత్య నూతనమైన కానూరి జీవితం నేటితరం కళాకారులకు ఆదర్శం అన్నారు. దేశంలో రాష్ట్రంలో పాలకులు అవలంబిస్తున్న పాసిస్తు ప్రజా వ్యతిరేక విధానాలపై కామ్రేడ్ కానూరి అందించిన విప్లవ కళాస్ఫూర్తితో ప్రశ్నించే గొంతుకల అవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి వి నరసింహారావు, పి వై ఎల్ జిల్లా నాయకులు అనంతరామయ్య, కామళ్ళ ప్రతాప్, మైసయ్య, విజయ్, రామారావు, ఖాసిం, నరసింహారావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు



**కోదాడ, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
అనంతగిరి మండల కేంద్రంలోని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆస్తాన పంచాంగ శ్రవణం, అనంతరం పండితులకు సన్మానం, కార్యక్రమం లో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, సింగిల్ విండో చైర్మన్ దేగబాబు, ట్రస్ట్ సభ్యులు పందిరి వీరయ్య, గవిని రామకృష్ణ, ఈదుల యాదగిరి, కొండపల్లి రామకృష్ణ, గాదం శ్రీను, గరిడేపల్లి ఉపేందర్, దేగ కొండయ్య, పండితులు తీర్థం వెంకటేశ్వర శర్మ, పీతాంబర నందాచార్యులు, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక సంతృప్తితోనే జీవితం పరిపూర్ణం

- అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్త



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని విఠళేశ్వర ఆలయం నుండి శ్రీ జగద్గురు స్వామి నరేంద్రచార్యజీ మహారాజ్ పుణ్య పాదుకలను ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. హారతి కార్యక్రమం అనంతరం స్వామి వారి పాదుకలను దర్శించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతు స్వామి వారి పుణ్యపాదుకలు ఇందూర్ నగరానికీ రావడం వాటిని దర్శించుకోవడం మనందరి అదృష్టం అని,శ్రీ నరేంద్ర మహారాజ్ స్వామి వారి దైవ స్వరుపులని,దేశంలో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, విద్య, వైద్యం అన్ని రంగాలలో ప్రజలకు సేవాలాందించడం నిజంగా దేశ ప్రజలందరి అదృష్టం అని,అలాగే అలాంటి దైవ స్వరూపని మాట మానవుడు విజ్ఞానం వల్ల మానవుడు అన్ని రకాల సుఖాలు పొందుతున్నప్పటికి ఆధ్యాత్మిక సంతృప్తి అనేది లేకపోతే జీవితం పరిపూర్ణం కాదని, ప్రతి మానవునిలో ఆధ్యాత్మికత పెంపొందించుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా సేవ సమితి ఆధ్వర్యంలో పేద మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, కార్పొరేటర్స్ పంచారెడ్డి ప్రవలిక శ్రీధర్, ఇల్లేందుల మమతా ప్రభాకర్,నాయకులు భాస్కర్, ఆనంద్, కృష్ణ, మురళి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా మాజీ సర్పంచ్ గుగులోత్ రాంలాల్ నాయక్

- పార్టీ అధికారంలోకి లేకున్నా కార్యకర్తలను కాపాడుకుంటాం
- రోడ్డు ప్రమాదంలో గాయపడిన కార్యకర్తలకు పరామర్శ



**డోర్నకల్, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి లేకున్నా కార్యకర్తలకు అండగా నిలుస్తామని కురవి మండలం లింగ్యా తండా (బి) గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గుగులోత్ రాంలాల్ నాయక్ అన్నారు.లింగ్యా తండా గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ యూత్ ఉప అధ్యక్షులు మాలోత్ బాబు నాయక్,కార్యకర్త ఇస్లావత్ వీరేష్ ఓ పెళ్లి వేడుకకు హాజరై వెళుతుండగా ద్విచక్ర వాహనం నుండి జారిపడి తీవ్ర గాయాలవ్వగా మహబూబాబాద్ జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారిని లింగ్యా తండా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గుగులోత్ రాంలాల్ నాయక్ పరామర్శించి, ఆర్థిక సహాయం చేశారు. కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని వారిని ఎప్పుడూ కూడా పార్టీ అండగా ఉంటుందని, అలాగే నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు.కార్యకర్తలకు కష్టాలు వస్తే అండగా ఉండి కాపాడుకుంటానన్నారు.పార్టీ గెలుపు కోసం కష్టపడే కార్యకర్తలను ఎట్టి పరిస్థితుల్లో వదులుకోనన్నారు.ఈ పరామర్శలో మాజీ వార్డ్ మెంబర్లు భూక్యా నగేష్ నాయక్, మంగీలాల్ నాయక్ పాల్గొన్నారు.

## రంజాన్ పండగ నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ మళ్లింపు

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
నేడు రంజాన్ పండుగ సందర్భంగా ఖిల్లా ఈద్గా, బోధన్ బస్టాండ్ ఈద్గా, పులాంగ్ ఈద్గాలలో, ముస్లీం సోదరులు ప్రార్థనల నేపథ్యంలో ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ట్రాఫిక్ దారి మళ్లింపు ఉంటుందని సిపి కల్మేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బోధన్ వైపు వెళ్లేవారు ఆర్.టి.సి బస్ స్టాండ్ నుండి ఫ్లై ఓవర్ బ్రిడ్జి శివాజీ చౌక్, గంజ్, నిజాం కాలని మీదుగా అర్సాపల్లి నుండి బోధన్‌కు వెళ్లాలని, హైదరాబాద్ నుండి బోధన్ వైపు వెళ్లేవారు మాదవనగర్ బైపాస్ నుండి కంఠేశ్వర్ బైపాస్, న్యూ కలెక్టరేటు ద్వారా అర్సపల్లి మీదుగా బోధన్ కు వెళ్లాలని అన్నారు. అదేవిధంగా బోధన్ నుండి నిజామాబాద్ వచ్చేవారు అర్సవల్లి సర్కిల్ నుండి న్యూ కలెక్టరేటు మీదుగా కంఠేశ్వర్ బైపాస్ , ఎన్.టి.ఆర్ సర్కిల్, ఆర్.టి.సి బస్టాండ్ వరకు వెళ్లాలన్నారు. కావున నగర ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి సహకరించలని కోరారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**మల్హర్ రావు, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచెర్లలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. కే సారపు నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాదిగలని మోసం చేసింది. మాదిగలను జనాభా లెక్కల్లో లేకుండా చేస్తుంది కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంలో 80 లక్షల మంది మాదిగలకు ఒక్క ఎంపీ సీటు కూడా ఇవ్వకుండా మోసం చేస్తోంది. ఈ విధంగా రేవంత్ రెడ్డి పాలనకు సమాధి కడతామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసరపు నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారమళ్ళ నవీన్,కే సారపు బాలయ్య,పులిగంటి రాములు,ఇందారపు సీద్దు, ఇందారపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరకాల పోలీస్ వారి ఆధ్వర్యంలో బస్టాండ్‌లో చలివేంద్రం ఏర్పాటు..



**పరకాల, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
పరకాల బస్టాండ్ ఆవరణలో పరకాల పోలీస్ వారి ఆధ్వర్యంలో పరకాల పట్టణ ప్రజలకు మరియు ప్రయాణికులకు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని దాహాన్ని తీర్చాలని ఉద్దేశంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చలివేంద్రాన్ని పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ ప్రారంభించారు. ప్రజలకు పోలీసు నుంచి విజ్ఞప్తి ఎండాకాలంలో ఎండ లు మండుతున్నాయి. కాబట్టి వాటి నుంచి రక్షణ చర్యలలో భాగంగా ఎక్కువగా నీరు తీసుకుంటే ఆరోగ్యానికి మేలు లేకుంటే ఎండ వేడి తలిగి నీరసించిపోతాము కావున పోలీసు వారు ఏర్పాటుచేసిన చలివేంద్రం అందరూ ఉపయోగించుకోవాలని కోరనైనది. ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన సీఐ పరకాల రవిరాజుని ఏసిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కానిస్టేబుల్ దేవేందర్ , రవీందర్, బస్టాండు సిబ్బంది, ప్రజలు మరియు ప్రయాణికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దంత పరీక్షలు



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నగరంలోని బాలికల ప్రభుత్వ పాఠశాల కోటగల్లీ లో విద్యార్థినిలకు ఉచిత డెంటల్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్ నకు ముఖ్యఅతిథిగా ప్రముఖ డెంటిస్ట్ డాక్టర్ వినోద్ పవార్ విచ్చేసి విద్యార్థులకు దంత పరీక్షలు చేశారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రోజుకు రెండుసార్లు పళు తోముకోవాలని, తిన్న తర్వాత నోరు పుక్కిలించాలని, పాలు తాగాలని, ప్రతి 6 నెలలకు ఒకసారి దంత పరీక్షలు చేయించుకోవాలని, జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులందరికీ డెంటల్ స్క్రీనింగ్ నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. దంత పరిరక్షణ పై విద్యార్థినిలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ జేమ్స్ ప్రాజెక్టు చైర్మన్ కోటగిరి చంద్రశేఖర్, పాఠశాల హెడ్మాస్టర్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే నరేంద్ర మోడీ ప్రధాని కావాలి



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
దేశం సుభిక్షంగా, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే 3వసారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని, అందుకు పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాల్సిన అవసరం ఉందని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ పిలుపునిచ్చారు. జనగామ జిల్లా కొడకండ్లలో (దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల) బిజెపి పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత పది సంవత్సరాల పాలనలో అవినీతి లేని పాలనను అందించి అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోడీ కి దక్కుతుందన్నారు. గతంలో ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించినవారు ఈ ప్రాంత అభివృద్ధికి ఎలాంటి కృషి చేయకపోయినా ఈ ప్రాంత అభివృద్ధికి మోడీ కృషి చేశారని, ఈసారి తనను ఆశీర్వదించి గెలిపిస్తే ప్రధాని మోదీ ఆధ్వర్యంలో వరంగల్ అభివృద్ధికి కృషి చేస్తానని అందులో భాగంగా మామునూరు విమానాశ్రయం, వరంగల్ ఏనుమాములలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ, పాలకుర్తిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ తో పాటు మోడల్ పార్లమెంట్ నియోజకవర్గంగా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా, నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొని, ఈ ప్రాంత అభివృద్ధిలో తన వంతు కృషి చేసేందుకు మీ ఆశీర్వాదాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, డాక్టర్ టి రాజేశ్వరరావు, మార్తినేని ధర్మారావు, జనగామ జిల్లా అధ్యక్షులు దశమంత రెడ్డి, నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి, కుమారస్వామి, శ్రీమాన్, కోటేశ్వర్, మురళీ, మనోహర్, మహేందర్, శివరాజ్ యాదవ్,రాజశేఖర్, సోమన్న, సృజన్, కొడకండ్ల, పాలకుర్తి, దేవరుప్పుల మండలాల అధ్యక్షులు పులివెందుల ఉపేందర్, దుంపల సంపత్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటింగ్ శాతం పెంచడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
సూర్యాపేట జిల్లా కలెక్టరేట్లో ని మీటింగ్ హాల్లో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట రావుతో కలిసి నల్గొండ జిల్లా, సూర్యాపేట జిల్లాకు చెందిన ఎస్పీలు, అదనపు కలెక్టర్లు,సూర్యాపేట జిల్లా ఏఆర్వోలు,నోడల్ ఆఫీసర్స్,సెక్టోరియల్ ఆఫీసర్స్‌తో నల్గొండపార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన" సమీక్ష సమావేశం నిర్వహించారు.ఎన్నికల గడువు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. విభాగలవారీగా సూర్యాపేట జిల్లా పరిధిలోని మూడు నియోజకవర్గాల ఏఆర్ఓ లను నోడల్ ఆఫీసర్లు,సెక్టోరియల్ అధికారులను ఎన్నికల నిర్వహణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.సోషల్ మీడియా ఎస్ ఎస్ టి, వి ఎస్ టి నోడల్ ఆఫీసర్స్ యాక్టివ్ గా ఉండాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించాలని చెప్పారు. 18వ తేదీ నుండి నామినేషన్ల ప్రక్రియ మొదలవుతుందని, ఈలోపే ట్రాన్స్ జెండర్స్, పిడబ్ల్యుడిలతో ఓటరు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద కనీస సౌకర్యాలు అయిన తాగునీరు మరుగుదొడ్లు నీడ ఎండను తట్టుకునే విధంగా అవసరమైతే కూలర్స్ ఉండేలా చూడాలన్నారు. పోలింగ్ స్టేషన్ ల కు సంబంధించి రాండమైజేషన్ ప్రక్రియ పూర్తయిందని, ఈవీఎంల తనిఖీ సైతం పూర్తి చేశామని, ఈ విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. నామినేషన్ ప్రక్రియ అయిపోయిన తర్వాత హోమ్ ఓటింగ్ ప్రక్రియ మొదలవుతుందని, హోమ్ ఓటింగ్ పై పిడబ్ల్యుడి, 85 సంవత్సరాలు నిండిన ఓటర్లలో చైతన్యం తీసుకురావాలని అన్నారు.హీట్ వేవ్ ఉన్న నేపథ్యంలో పోలింగ్ సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా పరిధిలో ఉన్న మూడు నియోజకవర్గాల లో నియోజకవర్గాల వారిగా ఉన్న ఓటర్లు పోలింగ్ స్టేషన్స్,ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ఏ విధంగా చేస్తున్నామనే విషయాలకు సంబంధించి సూర్యాపేట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక నల్గొండ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనకు వివరించారు.సమావేశం అనంతరం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన ఎలక్షన్ ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్, సోషల్ మీడియా పోస్ట్



ట్రైనింగ్ సెంటర్, బ్యాంకు ట్రాన్సాక్షన్ మోనిటరింగ్ సెల్ లను సందర్శించి పనితీరును పరిశీలించారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, నల్గొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి,సూర్యాపేట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక, రెవిన్యూ అదనపు కలెక్టర్ పుష్పలత,నల్గొండ రెవిన్యూ అదనపు కలెక్టర్జె. శ్రీనివాస్, నల్గొండ జిల్లా డిప్యూటీ డిఈఓ నటరాజ్, సూర్యాపేట ఏఎస్పీ నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.

# పరకాలలో పారిశుద్ధ్య కార్మికురాలిపై దాడి

- దాడికి పాల్పడిన వారిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు...



**పరకాల, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
పరకాల పురపాలక సంఘం పరిధిలో పారిశుధ్య కార్మికురాలుగా విధులు నిర్వహిస్తున్న చుక్క కమలపై దాడిని పలు దళిత సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. వివరాల్లోకి వెళితే పరకాల పురపాలక సంఘం 20వ వార్డు పరిధిలో బుధవారం పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న చుక్క కమలపై అదే వార్డు లో నివాసం ఉంటున్న పల్లె బోయిన శశి. పల్లె బోయిన రేఖ లు దాడి చేసి తీవ్రంగా గాయపరచడం జరిగిందని మంచినీటి కోసం ఇంటి ముందుకు వెళ్లగానే ఇద్దరు అక్క చెల్లెలు మా ఇంటి అడుగు తొక్కుతావా నువ్వు మాదిగ దానివంటూ తీవ్రంగా కొట్టి తీవ్రంగా గాయపరిచారని చుక్క కమల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని పత్రికా ముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ20వ వార్డులో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న నాపై ఇద్దరు అక్కా చెల్లెలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని వారిద్దరిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని నాకు న్యాయం చేయాలని అన్నారు అదేవిధంగా తోటి పారిశుధ్య కార్మికులు చుక్క కమలపై దాడిని తీవ్రంగా ఖండిస్తూ దాడి చేసిన వారిని శిక్షించాలని అన్నారు. దళిత మహిళపై దాడిని పలు దళిత సంఘాలు తీవ్రంగా ఖండిస్తూ వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోకుంటే ధర్నాలు నిరసనలు రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలి

- పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య



**పరకాల, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
పరకాల శాసనసభ్యులు మరియు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే రేవూరి అధ్యక్షతన పరకాల టౌన్ బూత్ కమిటీ, సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ కుట్రపూరితమైన స్వార్థ రాజకీయాలు చేసేది బిజెపి. పార్టీ నేనినికుల మత విభేదాలు లేకుండా నాయకత్వం ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ. అని అన్నారు. దేశ ప్రధాని మోడీ పదేళ్ళ లో కులాల కొట్లాటలు తెచ్చాడే తప్ప అభివృద్ధి చేయలేదు. అని అన్నారు.దేవుళ్ల పేరుతో బీజేపీ రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు.భవిష్యత్ తరాలకు బిజెపి ప్రమాదకరంగా మారింది.దీన్ని ప్రజలు గమనించి తగిన బుద్ధి చెప్పాలి. 500 ఉన్న గ్యాస్ సిలిండర్ ను 12 వందలు చేసిన ఘనత మోడీ సర్కార్ కి దక్కింది. దేశ అభివృద్ధి కోసం రాహుల్ గాంధీ అద్భుతమైన మేనిఫెస్టో తయారు చేశారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితేనే అందరి కష్టాలు తీరుతాయి.కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలి. అని తెలిపారు. గ్రామాలలోబూత్ స్థాయి కార్యకర్తలు పార్టీ కి పునాదులు. ప్రజలను కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో, సహనంతో పని చేయాలి అని పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్య అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, పరకాల నియోజకవర్గ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అనిత రామకృష్ణ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీను బూత్ కమీటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**కోదాడ, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ మండల పరిధిలోని నెమలిపురి గురుకుల కళాశాలలో పోలీసు కళాజాత బృందాలచే సైబర్ నేరాల పట్ల నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సోషల్ మీడియా, ఇంటర్నెట్ లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో అభ్యంతరమైన పోస్టులు పెట్టి ఇబ్బందులకు గురి కావద్దని సూచించారు సైబర్ నేరగాళ్ల కు వ్యక్తిగత వివరాలు ఏటీఎం కార్డు బ్యాంకు ఖాతా ఓటిపి వివరాలు తెలపవద్దన్నారు. సైబర్ మోసాలకు గురైన వారు 1930 కు కాల్ చేయాలన్నారు. వేధింపులకు గురైన వారు 100 నెంబర్ కు కాల్ చేయాలన్నారు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా పోలీసు కళాబృందాలచే అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు పోలీసు కళాబృందాలు ఆటపాటలతో విద్యార్థులను సైబర్ నేరాలు చట్టాల రక్షణ అంశాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో గురుకుల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ బి. కవితా రాణి, సూర్యాపేట షీ టీం కానిస్టేబుల్ శివరాం,పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్రీనివరావు, కానిస్టేబుల్ వెంకట్ నారాయణ, చంద్రశేఖర్,శ్రీనివాసు,పోలీస్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపి,నాగార్జున, క్రిష్ణ,చారి, మరియు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురవుతున్న కోదాడ పెద్ద చెరువు...

- దర్జాగా చెరువును ఆక్రమించుకునేందుకు ప్రయత్నం...?
- మట్టి పోసి చదును చేసి కలుపుకునే ప్రయత్నం ..?
- అధికారులు స్పందించకుంటే చెరువు కనుమరుగయ్య ప్రమాదం...



**కోదాడ, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**

నిజం కాలానికి ముందు నుంచి కోదాడ కలపతెరువుగా సాగు తాగునీరు అందిస్తున్న పెద్ద చెరువు కనిపించకుండా పోయే ప్రమాదం ఏర్పడింది... వందలాది మంది మత్స్య కార్మిక కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తున్న చెరువు క్రమంగా కబ్జాదారుల ఆధీనంలోకి వెళ్ళిపోతుంది అధికారుల వృధా శీనతతో కోట్ల విలువైన చెరువు భూమి కబ్జాకు గురవుతున్నాయి ప్రతి ఏటా చెరువు ఆక్రమణకు గురవుతున్న అధికారులు పట్టించుకోకుండా తమకు ఏమీ తెలియదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ ఏడాది సైతం భూగర్భజాలు అడుగంటడంతో చెరువులు ఎండిపోతున్నాయి. ఇదే క్రమంలో కోదాడ పెద్ద చెరువు సైతం పూర్తిగా ఎండిపోవడంతో, అక్రమార్కులకు వరంలా మారింది. దీంతో చెరువు మట్టిని తవ్వి అంచుల వెంబడి పోస్తూ గజాల కొద్ది ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారు. పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని టిడిపి ఆఫీస్ పరిసర ప్రాంతంలో అక్రమార్కులు చెరువును కబ్జా చేసేందుకు మట్టి పోసి చదను చేశారు. దీంతో సుమారు 200 గజాల మేర చెరువును ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ చెరువుని జీవనోపాధిగా చేసుకొని 560 మంది మత్స్య కార్మికుల ఉన్నారని, అధికారులు స్పందించి ఆక్రమణకు గురికాకుండా చూడాలని వారు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**చింతపల్లి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్. సీఈవో. రాజశేఖర్ రెడ్డి కోరారు. మండలంలోని తీదేడు గ్రామ గేటు వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీదేడు క్లస్టర్ రైతు వేదిక కింద ఉన్న గ్రామాలలోని రైతులు తాము పండించిన ధాన్యాన్ని తీదేడు గేటు వద్ద ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మౌనిక, పిఎసిఎస్ సిబ్బంది నల్ల రఘు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలతో పాటు మద్దతు ధర బోనస్‌ను చెల్లించాలి




**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
యాసంగి వరి పంట రైతు చేతికొచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరతో పాటు రైతుకు బోనస్ ధర 500 రూపాయలు చెల్లించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి కోటేశ్వరరావు , అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు ఆకుల పాపయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగర శివారులోని అర్సపల్లిలో బుధవారం అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లి పరిశీలించడం జరిగింది అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలు అమలుపరచడం లేదని వారన్నారు . రాష్ట్రవ్యాప్తంగా 7000 పైచిలుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరకు రైతుల ధాన్యాన్ని కొంటామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు ఇంకా పూర్తిస్థాయిలో కేంద్రాలను తెరవకపోవడం బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు. నిబంధనలో ఉన్న వాటిని ఎక్కడ అమలు జరపడం లేదని కొన్న ధాన్యానికి 48 గంటలలో రైతు ఖాతాలో డబ్బులు వేయాల్సి ఉండగా నెలల తరబడి ఆలస్యం జరుగుతుందని ,తుఖాలు వేయడంలో వారాల తరబడి ఆలస్యం జరుగుతుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, అలాగే రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు జరిపి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేల్పూర్ భూమయ్య, ముక్తి సత్యం, రాజు, సహాయ కార్యదర్శి డేవిడ్ కుమార్, వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు ఆకుల పాపయ్య, డి సాయిరెడ్డి లాల్ కుమార్, గోపాల్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
లోక్సభ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని నల్గొండ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి కలెక్టర్ హరిచంద్ర అన్నారు బుధవారం కలెక్టర్ సమావేశం మందిరంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తో కలిసి సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమని తెలిపారు జిల్లాలో 729 ప్రాంతాలలో 1201 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని 238 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో నిఘా ఉంచాలని సూచించారు. జిల్లా అంతట మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో నందున అన్ని చెక్ పోస్టులలో స్వాధీనం చేసుకున్న నగదు, బంగారం, వెండి, ఇతర వస్తువులను గ్రీవెన్స్ కమిటీ ద్వారా పరిశీలించి బాధితులకు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రియాంక, బిఎస్ లత, నల్గొండ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ , ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్ రాజేష్ మీనా, ఏఎస్పీ నాగేశ్వరరావు, సీఈవో అప్పారావు, డిఆర్డిఓ మధుసూదన్ రాజు, డిఎఫ్ఓ సతీష్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు దంపతుల 35వ వార్షికోత్సవం ప్రత్యేక పూజలు


**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
హనుమకొండ ఐనవోలు మండల కేంద్రం లోని ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారిని ఆలయంలో బుధవారం వర్ధన్నపేట శాసనసభ్యులు, మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు, మల్లేశ్వరి దంపతులు 35వ వివాహ మహోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు.



అనంతరం వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు దంపతులకు 35వ సంవత్సర వివాహ వార్షికోత్సవం సందర్భంగా బోకే శాలువాలతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని బోర్ల గూడెం గ్రామంలో బోడా దేవ్‌సింగ్ అను వ్యక్తి పెద్ద మొత్తంలో గుడుంబా తయారు చేసి ఇతర మండలాలకు సరఫరా చేస్తుండనే సమాచారం మేరకు బోర్ల గూడెం గ్రామానికి చెందిన జంగాపల్లి తిరుపతి అనే వ్యక్తికి చెందిన టేకు చెట్టు తోటలో పెద్ద మొత్తంలో కుటుంబ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు గుర్తించి వాటి తయారీ కేంద్రం పై దాడి చేసి అక్కడ ఉన్నట్టి 25 డ్రమ్ములు చక్కెర మరియు ఈస్ట్ ద్రావణాన్ని కలిపిన 5000 లీటర్ల ద్రవణాన్ని ధ్వంసం చేసి రెండు వందల లీటర్ల గుడుంబాను స్వాధీన పరచుకోవడం జరిగిందని మహాముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్ తెలిపారు. ఇట్టి వ్యక్తికి సహకరించిన జంగపల్లి తిరుపతి, లౌడియా తిరుపతి మరియు గుడుంబా తయారీ కొరకు చక్కర మరియు ఏంజిల్ ఈస్ట్ ప్యాకెట్లను అందించిన కిరాణా షాపు యజమానులైన నరసింహా బోర్ల గూడెం బొమ్మ మహేష్ గ్రామం



కాటారం వారి పైన కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దాడుల్లో సివిల్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలోని అసంక్రమిత వ్యాధుల నియంత్రణ విభాగం నుండి మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సును తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ధర్మారం నందు మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సునకు ఎన్ సీడీ జిల్లా నోడల్ అధికారి, జిల్లా మానసిక వైద్యాన్నిపుణులు డాక్టర్ రవితేజ హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుండే అనేక రకాలైన మానసిక ఒత్తిడి లకు గురవుతున్నారని ముఖ్యంగా పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడి మరింత ఎక్కువ అవుతున్నదని, ఆందోళన ,భయం, కోపం, గుండె దడ, శరీరానికి చెమటలు పట్టడం, కాళ్లు చేతులు వనకడం, ఇలాంటి లక్షణాలు తరచుగా కనిపిస్తూ ఆ సమయంలో తీసుకునే నిర్ణయాలు ఇటు శారీరక మానసిక ఆరోగ్యం పై దుష్ప్రభావాలను కలిగించి వ్యాధిగ్రస్తులవుతున్నారని, ఈ సమయంలో బలహీనులు కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతారన్నారు. కావున చక్కని ప్రణాళికతో మానసిక ధైర్యంతో ప్రతిరోజు చదువుకుంటూ, తనపై తనకు నమ్మకాన్ని పెంచుకున్నప్పుడే మానసిక ఒత్తిడికి గురి కాకుండా వారు అనుకున్న లక్ష్యాన్ని చేరుతారని, మానసిక ఒత్తిడి కలిగినప్పుడు శారీరక వ్యాయామం, ఆటలు, మెడిటేషన్ ఉఛ్వాస నిశ్వాసలతో కూడిన శ్వాస ప్రక్రియను చేస్తూ మనసికంగా ప్రశాంతతను పొందాలన్నారు. అదేవిధంగా చక్కని పోషకాహారము, సరిపడా నిద్ర,వ్యక్తిగత దుర అలవాట్లకు, లోను కాకుండా ఉండాలని తెలిపారు. చరవాణిని సాధ్యమైనంతవరకు తగ్గించడం మేలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ గురుకులాల డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ , ప్రిన్సిపల్ సంగీత మేడం, ఆరోగ్య విద్యా బోధకులు ,ఎన్సిడి డిస్టిక్ కో ఆర్డినేటర్ ఘన్పూర్ వెంకటేశ్వర్లు,




ఆరోగ్య విద్య భోదకులు వేణుగోపాల్, స్వామీ సులోచన మరియు కళాశాల సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంటలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిత్యాన్నదాన సత్రం ప్రారంభం

- నిత్యాన్నదాన సత్రం ఏర్పాటు చేయడం అభినందనీయం
- ఇల్లంతకుంట తహసిల్దార్ రాణి, ఆలయ ఈవో కందుల సుధాకర్






**జమ్మికుంట, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం సమీపంలో ఆర్యవైశ్య అన్నపూర్ణ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో నిత్యాన్నదాన సత్రం ప్రారంభించినట్లు ఆర్యవైశ్య అన్నపూర్ణ సేవ సంస్థాన్ అధ్యక్షులు కాసం నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో ఉన్న అతిపెద్ద ఏకైక దేవాలయం ఇల్లంతకుంట లోని సీతారామచంద్రస్వామి దేవస్థానం అని అన్నారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమికి రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాదిమంది భక్తులు ఇక్కడికి దైవదర్శనానికి వస్తారని అలా వచ్చిన ఆర్యవైశ్య భక్తులకు ఉచితంగా భోజన వసతి ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలోనే ఎంతో పేరుగాంచిన ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వచ్చే ఆర్యవైశ్య భక్తులకు అన్నపూర్ణ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ఈ కార్యక్రమం నేటి నుండే మొదలైందని దీనిని ప్రతి ఒక్క ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు వినియోగించుకోవాలని వారు తెలిపారు. అయితే ఆలయ దర్శనానికి వచ్చిన ఆర్యవైశ్య భక్తులు మొదట సత్రానికి వచ్చి ఎంతమంది సభ్యులు వచ్చారు వారి పేరు గోత్రనామాలు వ్రాయించుకొని దర్శనానికి వెళ్లి వచ్చేసరికి వారికి భోజన సదుపాయం ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ మహత్తరమైన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన వ్యవస్థాపక కార్యవర్గ సభ్యులు ఎలుగూరి రమేష్ అధ్యక్షులు కాసం నాగరాజు ఉపాధ్యక్షులు చిదురాల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి సుద్దాల శ్రీనివాస్ కోశాధికారి దొడ్డ వెంకటేశ్వర్లు ఆర్గనైజర్ కంభంపాటి శివశంకర్ ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ రేణిగుంట రాజు సేవా సంస్థాన్ ఫౌండర్స్ బజ్జూరి శ్రీనివాస్ గుడివాడ వెంకట సతీష్ కండెం వేణు వంగల ప్రవీణ్ కుమార్ జి రవీందర్ జి శ్రీనివాస్ జి ప్రభాకర్ టి సాంబమూర్తి గుండా కేదారి, టి సునీల్ దేవునూరి వెంకన్న చంద శ్రీనివాస్ కె శివకుమార్ మేనేజర్ మాడిశెట్టి రాంబాబు సిహెచ్ వెంకటేశ్వర్లు సిహెచ్ మహేందర్ సుమారు 30 మంది అన్నపూర్ణ సేవా సంస్థ కుటుంబ సభ్యు లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లంతకుంట ఎమ్మార్వో రాణి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో కందుల సుధాకర్ హాజరై మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అలాంటి అందాన్ని స్వామివారి దర్శనానికి వచ్చే ఆర్యవైశ్య భక్తులకు భోజన సదుపాయం ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. అనంతరం వారిని ఆర్యవైశ్య అన్నపూర్ణ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

## జగిత్యాలకు విచ్చేసిన మాజీ సీఎం కేసీఆర్



**జగిత్యాల, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
ఇటీవల జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తండ్రి హనుమంత్ రావు అనారోగ్యంతో మృతి చెందగా, ఎమ్మెల్యే సంజయ్ కుటుంబ సభ్యులను బుధవారం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పరామర్శించి, ఆయన చిత్రపటానికి పులమాల వేసి నివాళులర్పించారు. కెసిఆర్ తో పాటు మాజీ మంత్రులు హరీష్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత తదితరులు ఉన్నారు. కాగా సీనియర్ న్యాయవాది హనుమంతరావు కుటుంబ సభ్యులను పలువురు ముఖ్య నాయకులు పరామర్శించారు.

## కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు



**కరీంనగర్, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయి, జిల్లా కాంగ్రెస్ నేత మాచర్ల ప్రసాద్ సమక్షంలో మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో నేడు నగరానికి చెందిన బిఆర్ఎస్ నేతలు మాజీ కార్పొరేటర్ జక్కని ఉమాపతి, పాల్తేపు కిషన్, పోకల లక్ష్మీనారాయణ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులమై, కాంగ్రెస్ పార్టీ ద్వారా మాత్రమే ప్రజలు మెచ్చిన సుపరి పాలన సాధ్యమవుతుందనే సంపూర్ణ విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని నేతలు తెలిపినారు.

## వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడానికే చలివేంద్రాల ఏర్పాటు




జమ్మికుంట, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)
శ్రీ సత్య సాయి సేవా సమితి, నిత్య యోగ సాధన కమిటీ జమ్మికుంట వారి ఆధ్వర్యంలో మంగళ వారం చలివేంద్రాలను స్థానిక శివాలయం ఎదురుగా గాంధీ చౌరస్తాలో కాలేజ్ రోడ్ అంగడి బజారులో ప్రారంభించినట్లు సత్య సాయి సేవ సమితి కన్వీనర్ గన్ను సతీష్ నిత్య యోగ సాధన కమిటీ గురువు నరహరి ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బాటసారుల కి వివిధ పనులపై పట్టణానికి అంగడికి వచ్చే వర్తక వ్యాపారులకు కొనుగోలుదారుల దాహార్తి తీర్చడం కొరకు చల్లని మినరల్ వాటర్ అందించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ సత్యసాయి సేవా సంస్థల సీనియర్ భక్తులు చందా విశ్వనాథం పారిజాతం డాక్టర్ సత్యం సావిత్రి ఎల్ వి బుక్ స్టాల్ యజమాని సత్యనారాయణ తదితర సత్య సాయి సేవకులందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సంస్థ కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా చెప్పిన విధంగా మీరు మంచి మాటతో ఎదుటివారికి సేవ చేస్తే నేను మిమ్ములను కాపాడుతా అని చెప్పారు అందుకే ప్రతి ఒక్కరూ సమాజసేవలో పాల్గొంటూ భగవంతుని ఆశీస్సులు పొందాలని కోరారు ఈ వేసవి కాలంలో బాటసారులకి అంగడికి వచ్చి పోయే వినియోగదారుల సౌకర్యార్థం దాహార్తి తీర్చడం కొరకు ఈ రెండవ చలివేంద్రాన్ని ప్రతి ఉదయం 11 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు చల్లటి మినరల్ వాటర్ అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలియజేశారు అలాగే ప్రతి ఒక్కరూ ఈ సేవ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు చలివేంద్రం లో సేవలు అందించే ప్రతి సత్య సాయి సేవాదళ్ సభ్యులు నిరంతరం నామస్మరణ చేస్తూ దాహార్తి తీర్చుకోవడం కొరకు వచ్చే ప్రతి ఒక్కరికి ప్రేమతో మంచి నీటిని అందించడం జరుగుతుంది అని తెలియజేశారు ఈరోజు తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలో రెండు చలివేంద్రాలు ప్రారంభించుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిత్య యోగ సాధన సభ్యులు బచ్చు వీర లింగం పొల్లాల బాపు శెట్టి గుడిపాటి వీరారెడ్డి చిటికేసి శివానందయ్య చితురాల శ్రీనివాస్ గారి వెంకటేశ్వర్లు రమేష్ రావికంటి రవీందర్ ఏం జగదీశ్వర్ రమేష్ చందనాల ఉపేందర్ సబ్బతి రాజగోపాల్ భూపతి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మండుటెండలో 'ఉపాధి' కూలీల అవస్థలు



**వెల్గటూర్, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
రోజు రోజుకు పెరుగుతున్న మండుటెండలతో మండలంలో ఉపాధి కూలీలకు అవస్థలు తప్పడం లేదు.ఉమ్మడి వెల్గటూర్ మండల పరిధిలో దాదాపు పదివేల పై చిలుకు జాబ్ కార్డులున్నాయి.కానీ రోజువారి హాజరు శాతం 4 వేలకు అటూ ఇటూగా ఉంటుంది.ఉమ్మడి వెల్గటూర్ మండల పరిధిలోని ప్రతీ గ్రామంలో ఉపాధి పనులు జరుగుతున్నాయి.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు సరైన వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు.పని ప్రాంతాల్లో ఎండ నుండి ఉపశమనం పొందేందుకుగాను టెంట్లు,తాగేందుకు నీటి వసతి,ప్రథమ చికిత్స కిట్లు,ఓఆర్ ఎస్ ప్యాకెట్లు, ఇవేవీ అందుబాటులో లేక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కూలీలకు విధిగా సౌకర్యాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించినా మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు లెక్కచేయడం లేదని తెలుస్తోంది.కూలీల హాజరులో అవకతవకల కట్టడికి మేట్‌లకు లాగిన్ ఇచ్చి ఫోటోతో కూడిన హాజరు విధానాన్ని అమలు చేస్తున్నారు.ప్రారంభానికి ముందు దిగిన ఫోటోకు,పని పూర్తయిన తర్వాత దిగే ఫోటోకు నాలుగు గంటల వ్యవధి ఉంటుంది.నూతన విధానంతో కూలీలకు నిర్దేశించిన పని త్వరగా పూర్తయితే అవస్థలు పడాల్సి వస్తుంది.గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో పనికి వెళ్లాల్సి వస్తే కూలీలకు రవాణా సౌకర్యం కల్పించాల్సి ఉన్నా ఆ విషయం ఎవరూ పట్టించుకోవడం లేదు.గతంలో ఉపాధి కూలీలకు షామియానాలు,ప్రథమ చికిత్స కిట్లు,గడ్డపార,పార వంటి పనిముట్లను ప్రభుత్వమే సరఫరా చేసేది.గ్రామాల్లోని గ్రూపునకు ఒకటి చొప్పున మేట్ లకు అందించేవారు.ఇప్పుడు వీటి ఊసే లేదు.రోజురోజుకు ఎండల తీవ్రత అధికమవడంతో ప్రమాదం పొంచి ఉంది.ప్రభుత్వం యేటా ఉపాధి హామీ పథకంలో వందల కోట్లు ఖర్చు చేస్తున్నా కూలీలకు సౌకర్యాలు కల్పించడంలో మాత్రం విఫలమవుతుందని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వమైన తమకు సౌకర్యాలు కల్పిస్తారని ఉపాధి కూలీలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మంచినీటి ఎద్దడి నివారణకు హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

**కరీంనగర్, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
కొత్తపల్లి మున్సిపాలిటీ పరిధిలో మంచినీటి ఎద్దడి నివారణ లక్ష్యంతో జిల్లా కలెక్టర్ సిడియం, ల ఆదేశముల ప్రకారం హెల్ప్ డెస్కును ప్రారంభించడం జరిగినదని కొత్తపల్లి మున్సిపల్ కమీషనర్ రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా పట్టణ పరిధిలో ఎక్కడ మంచినీటి సమస్య ఏర్పడిన హెల్ప్ డెస్కు సంబంధించిన ఫోన్ నెంబర్స్ 9676420727, 9989593973 లకు ఫోన్ చేయాలని మున్సిపల్ సిబ్బంది సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తారని తెలిపినారు. ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణం చేపడితే ఎంతటివారైనా ప్రభుత్వపరంగా చర్యలు తప్పవని కమీషనర్ రమేష్ హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది

- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్



**కరీంనగర్, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను కాంగ్రెస్ బుట్టదాఖలు చేసిందని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్టపై మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తో కలిసి మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. అనంతరం హమాలీ కార్మికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలకు 9 మాత్రమే నవోదయ పాఠశాలలు ఉన్నాయని బండి సంజయ్ ఒక్క నవోదయ పాఠశాల తీసుకురాలేక పోయారని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే హుస్నాబాద్ కు నవోదయ పాఠశాల తీసుకొస్తానని హామీ ఇచ్చారు.కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఐదు రూపాయలు కూడా తీసుకురాలేదని అన్నారు. ఉపాధిహామీ, అంగన్ వాడి, ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలకు బండి సంజయ్ నిధులు తెచ్చానని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు.బండి సంజయ్ కి ప్రజల మనోభావాలతో ఓట్ల రాజకీయడం చేయడమే తప్ప అభివృద్ధి చేయడం చేతకాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో నోటికి వచ్చిన గ్యారెంటీలను ప్రకటించిందని ఇప్పుడు అమలు చేసేందుకు మాత్రం ఎందుకు వెనుకడుగు వేస్తుందని అన్నారు.రైతులకు ఎకరాకు 15000, మహిళలకు2500, రైతు కూలీలకు12000, ఐదు వందలకు సిలిండర్, ఆసరా పెన్షన్ 4000 ,రైతు రుణమాఫీ 2లక్షలు ఏమైందని ప్రశ్నించారు.యాసంగి పంటకు క్వింటాలుకు 500 ల భోనస్ పై ప్రభుత్వం స్పందించాలని..రైతులకు ఇచ్చిన మాట ప్రకారం భోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు ఇచ్చుడే కానీ ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని ప్రజల్లో నాలుగు నెలల్లోనే ప్రభుత్వం పై వ్యతిరేకత మొదలయిందని పేర్కొన్నారు. 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు. ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఏ శాఖల్లో ఎన్ని ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయో ప్రకటన చేయడం లేదన్నారు. సాగునీళ్లు లేక పంటలు ఎండిపోతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని గత పదేళ్లలో ఎన్నడూ చూడని కరువును ఈ సారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే చూస్తున్నరని పేర్కొన్నారు. ఎండిన పంటలకు ఎకరాకు 25వేల నష్ట పరిహారం ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్ పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు గోవిందు రవి, బొల్లి శ్రీనివాస్, సుప్రజ, గుల్ల రాజు, రవిందర్ రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, మాజీ వైస్ చైర్మన్ సుధాకర్, మాజీ కౌన్సిలర్ సారయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ తిరుపతి రెడ్డి, అక్కన్నపేట ఎంపీపీ లక్ష్మిబీలునాయక్, పార్టీ నాయకులు చిట్టి గోపాల్ రెడ్డి, విజయభాస్కర్, అరుణ్ కుమార్, మహిళ అధ్యక్షురాలు బండి పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీ నల్లపోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



**జమ్మికుంట, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు లో శ్రీ నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది.16 వ వార్డు లో గత 5రోజుల క్రితం శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ భూమి పూజ కార్యక్రమం నిర్వహించగా ఈ దేవాలయం కి భూమి దాత కీ.శే. గొట్టే గోవర్ధన్ ఒక గుంట భూమి విరాళంగా అందించారు.. బుధవారం శ్రీ నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వేద పండితుల మంత్రోశ్ఛరణలు, మంగళ వాయిధ్యాల మధ్య హోమం, బలిహరణ, వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొట్టే హర్షవర్ధన్, వార్డు సభ్యులు కూతాడి రాజయ్య దంపతులు, శ్రీరామ్ రాజబాబు, తిరుపతి, పల్లెపు రవి, శ్రీనివాస్, గండికోట సమ్మయ్య, రేవెల్లి సమ్మయ్య, యాదగిరి, రమేష్, రేవెల్లి రాజేష్, మురళి, తిరుపతయ్య, వార్డు సభ్యులు పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.

## ఎన్నికల నియమావళిని అన్ని పార్టీలు తప్పనిసరిగా పాటించాలి



**జమ్మికుంట, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
రాష్ట్రంలో ఎన్నికల నియామావళి అమల్లో ఉన్నందున ఎన్నికల సంఘం నిబంధనలు తప్పనిసరిగా రాజకీయ పార్టీలు పాటించాలని హుజురాబాద్ ఆర్డీఓ, సహాయ రిటర్నింగ్ అధికారి ఎస్. రమేష్ బాబు అన్నారు. బుధవారం హుజూరాబాద్ శివారులోని కెసి క్యాంపులో ని తన కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ పార్టీల అభ్యర్థులు వారి అనుచరులు పాటించవలసిన అనుసరించవలసిన నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సమావేశాల నిర్వహణ తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని, ప్రచార వాహనాలకు అనుమతి ఉండాలని, ప్రచార సమయంలో ఉపయోగించే వాహనాలను ముందస్తుగానే అనుమతి తీసుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికల ప్రచార సమయంలో అనుసరించవలసిన పలు సూచనలను రాజకీయ పార్టీల నాయకులకు ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు పిల్లలకు దుస్తుల పంపిణీ



**జమ్మికుంట, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మండలంలోని శాయంపేట గ్రామంలో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పేద మహిళలకు పిల్లలకు నూతన చీరలు డ్రెస్సులు పంపిణీ చేశారు. జమ్మికుంట వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ ఆధ్వర్యంలో ఈ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళలకు పిల్లలకు నూతన చీరలు డ్రస్సులతోపాటు ఉగాది పచ్చడిని వారికి అందించారు. సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ మాట్లాడుతూ, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో వివిధ రకాల సేవలను అందించడం జరుగుతుందని అందులో భాగంగానే ఈ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కొంతమంది మహిళలకు పిల్లలకు నూతన వస్త్రాలను మా క్లబ్ సహాయంతో అందించడం జరిగిందని ఆమె అన్నారు. వారికి బట్టలతో పాటు ఉగాది పచ్చడిని అందించి వారికి ఉగాది శు భాకాంక్షలు తెలపడం జరిగిందని ఆమె తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా వాసవి వనిత క్లబ్ ద్వారా మరిన్ని సేవలు అందిస్తామని మని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ కార్యదర్శి భాగ్యలక్ష్మి రీజనల్ చైర్పర్సన్ గంప సురేందర్ ప్రముఖ వ్యాపారి మురికి అమర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలి



**జమ్మికుంట, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా జమ్మికుంట ప్రభు ఆర్ట్స్ గ్యాలరీలో బుధవారం నిరుపేద ముస్లిం సోదరులకు సాంప్రదాయ నూతన దుస్తులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ విభిన్న మతాల కలయికనే భారత దేశమని అభివర్ణిస్తూ, భారత దేశం లౌకిక దేశమని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రిజర్వేషన్ ఫలాల ద్వారా చదువుకొని సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నిరుపేదలకు తన సహాయ సహకారాలు అందిస్తూ హిందూ, ముస్లిం , క్రిస్మస్ పండుగలకు వారిలో ఉండే నిరుపేదలకు నూతన దుస్తులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. కలిసి ఉంటే కలదు సుఖ మని కుల మతాలకు అతీతంగా కష్టసుఖాలలో అందరం సమైక్యంగా ఉన్నప్పుడే దేశం బాగుంటుంది ఆయన అన్నారు.అదేవిధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన మార్గంలో తనకు ఉన్న సంపదలో నుండి ఈ సమాజానికి పే బ్యాక్ చేస్తున్నానని అన్నారు ప్రతి సంవత్సరం కూడా నిరుపేదలను ఎంపిక చేసి వారికి సాంప్రదాయ నూతన దుస్తులను అందజేయడం సంతోషకరమని అన్నారు. దేశ ప్రజలందరూ తమ ప్రాంతాలలో ఉన్నటువంటి నిరుపేద ముస్లింలకు రంజాన్ మాసం సందర్భంగా ఆదుకొని అండగా నిలవాలని కోరారు.

# మీకు ఈ అలవాట్లు ఉంటే
# గుండెపోటు గ్యారెంటీ



**గుండెపోటు సమస్య రోజురోజుకు పెరుగుతోంది.. గుండెపోటు సమస్య వృద్ధుల్లోనే కాకుండా పిల్లలు, యువకులలో కూడా కనిపిస్తోంది. ఇటీవల యువతలో గుండె పోటు కేసులు అధికంగా పెరిగాయి. తరచుగా గుండెపోటు అకస్మాత్తుగా వస్తుందని అనుకుంటారు.. కానీ దాని వెనుక చాలా కారణాలు ఉన్నాయి.. అయితే దీని వెనుక కారణం ఏమిటి అని మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? లేకపోతే ఈ విషయాలను తెలుసుకోవడం మంచిది.. ముఖ్యంగా గుండెపోటుకు కొన్ని అలవాట్లు ప్రభావితం చేస్తాయి. భారతీయ ప్రజలలో క్రమంగా పెరుగుతున్న 7 అలవాట్ల వల్ల గుండెపోటు ప్రమాదం మరింత ఎక్కువగా పెరుగుతోంది.. గుండెపోటు ప్రమాదం వేగంగా పెరగడంతో పాటు.. పలు సమస్యలు కూడా వస్తాయి.ఈ రోజుల్లో యువత గుండెపోటు బారిన పడేలా చేస్తున్న ఆ ఏడు కారకాలు ఏంటో తెలుసుకోండి..**

డెస్క్ ఉద్యోగాలు పెరగడం, శారీరక శ్రమ లేకపోవడంతో, చాలా మంది భారతీయులు అనారోగ్యకరమైన, క్రమరహిత జీవితాలను గడుపుతున్నారు.. ఇవి గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతున్నాయి..భారతదేశంలో అధిక కొవ్వు, చక్కెర, ప్రాసెస్ చేసిన ఆహారాల వినియోగం గణనీయంగా పెరిగింది. ఇవి ఊబకాయం, అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు, అధిక రక్తపోటు, గుండె జబ్బుల లాంటి ప్రమాదకర జబ్బులకు దారితీస్తుంది.భారతదేశంలో మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య ఇటీవలి కాలంలో వేగంగా పెరిగింది. దీని కారణంగా ప్రజలు కూడా గుండె జబ్బు సమస్యలతో పోరాడుతున్నారు.పని ఒత్తిడి, ఆర్థిక సమస్యలు, కుటుంబ సమస్యలు, జీవనశైలి మార్పులు వంటి వివిధ కారణాల వల్ల ఒత్తిడి స్థాయిలు పెరిగుతాయి. ఇవి గుండె సమస్యలకు దోహదం చేస్తాయి.భారతదేశంలో ముఖ్యంగా మెట్రో నగరాలు ఢిల్లీ, ముంబై, బెంగళూరు లాంటి నగరాల్లో పేలవమైన గాలి నాణ్యత సూచిక కారణంగా గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతోంది.ధూమపానం, పొగాకు, మద్యం భారతదేశంలో విస్తృతంగా వినియోగిస్తున్నారు. ఇవి గుండె సమస్యలు, ఇతర ఆరోగ్య సమస్యలకు మూల కారణంగా మారుతున్నాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.శారీరక శ్రమ తగ్గిపోవడం, జన్యువులు, వ్యాయామ లోపం, వ్యాధుల పట్ల నిర్లక్ష్యం, సమయానుకూలంగా చికిత్స పొందకపోవడం లాంటివి కూడా గుండెజబ్బులకు కారణమవుతున్నాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.



## అవని

### డయాబెటీస్ ఉన్నవారు డౌట్ లేకుండా
## ఈ పండ్లను హ్యాపీగా తినొచ్చు

షుగర్ వ్యాధి ఉన్నవాళ్లు ఏమైనా తినాలన్నా అని తెగ ఆలోచిస్తూ ఉంటారు. ఏం తినాలా? ఏంటి తింటే మంచిది? అని హైరానా పడుతూ ఉంటారు. డయబెటీస్ ఉన్నవారు ఎలాంటి డౌట్ లేకుండా..కొన్ని రకాల పండ్లను తినవచ్చు. వీటిని తింటే డయాబెటీస్ కంట్రోల్ అవుతుంది. అవేంటో ఇప్పుడు చూద్దాం.ఆప్రికాట్‌లో తక్కువ కేలరీలు, జీఐ ఉంటాయి. ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తింటే రక్తంలో షుగర్ లెవల్స్ అనేవి పెరగవు. కాబట్టి షుగర్ ఉన్నవాళ్లు ఈ ఫ్రూట్ తినొచ్చు. అలాగే పీచ్ కూడా తినొచ్చు. ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ 42 ఉంటుంది. కాబట్టి ఎలాంటి భయం లేకుండా తినొచ్చు.మధుమేహం ఉన్నవారు చెర్రీలను కూడా తినొచ్చు. ఇందులో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా, గ్లైసెమిక్ తక్కువగా ఉంటుంది. అలాగే బెర్రీలను కూడా తీసుకోవచ్చు. వీటిల్లో ఫైబర్‌తో పాటు పోషకాలు కూడా మెండుగా ఉంటాయి. ఇది తింటే షుగర్ లెవల్స్ పెరగవు.అదే విధంగా డయాబెటీస్‌తో బాధ పడేవారు యాపిల్ కూడా తీసుకోవచ్చు. ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ 40 ఉంటుంది. అదే విధంగా ఫైబర్ కంటెంట్ మెండుగా ఉంటుంది. యాపిల్ తింటే షుగర్ లెవల్స్ అనేవి అదుపులో ఉంటాయి.షుగర్ వ్యాధితో బాధ పడేవారు ప్లమ్ ఫ్రూట్ కూడా తీసుకోవచ్చు.

### సమ్మర్‌లో కొబ్బరి నీళ్లు
## ఏ టైమ్‌లో తాగాలి..?

సమ్మర్ సీజన్ లో ఇష్టమైన పండ్లు తింటే ఆ మజాయే వేరు. మామిడి పండ్లు, ముంజలను తినడానికి చాలామంది ఇష్టం చూపుతారు. అయితే వేసవిలో శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవడం చాలా ముఖ్యం కూడా.అందుకే బాడీని కూల్ చేసే వాటిని తీసుకోవాలి. అందులో మొదటిది కొబ్బరినీళ్లు. ఒక కొబ్బరి బోండం నీళ్లు తాగితే రోజంతా హుషారుగా ఉండవచ్చు. అదే సమయంలో బాడీని కూల్ చేస్తుంది కూడా. కొబ్బరి నీళ్లలో కాల్షియం, మాంగనీస్ లాంటివి ఉంటాయి. సమ్మర్ లో కొబ్బరి నీళ్లు తాగడం వల్ల అనేక రకాల బెనిఫిట్స్ ఉన్నాయి. అయితే చాలామంది సమయ పాలన లేకుండా కొబ్బరి నీళ్లు తాగుతుంటాయి. అయితే సమయంలో తాగడం అనేది కూడా తెలుసుకోవాలి.కొబ్బరినీళ్లు ఏ సమయంలో తాగాలి అనే ప్రశ్న చాలమంది ఉంది. కొంతమంది ఖాళీ కడుపుతో తీసుకుంటే.. మరికొందరు మధ్యాహ్నం తాగడం మంచిదని భావిస్తుంటారు. ఈ విషయమై జైపూర్‌కు చెందిన డైటీషియన్ మాట్లాడుతూ భోజనంతో లేదా తర్వాత అసలు తాగకూడు. గుండెల్లో మంట సమస్య ఉన్నవారు ఖాళీ కడుపుతో కొబ్బరి నీటిని తాగాలి. అయితే, ఖాళీ కడుపుతో ఈ హెల్తీ డ్రింక్ తాగడం వల్ల అనేక ఇతర ప్రయోజనాలు ఉన్నాయి. ఉదయాన్నే తాగడం వల్ల జీవక్రియ పెరుగుతుంది. అంతేకాదు బరువును తగ్గిస్తుంది



కూడా.కడుపు ఆరోగ్యంగా ఉంటే శరీరం అనేక వ్యాధులు, ఇతర అనారోగ్య సమస్యల నుండి రక్షించబడుతుంది. అయితే సమస్యలతో భాధపడేవారు నిపుణుల సలహా మేరకు మధ్యాహ్నం కూడా తాగవచ్చు. సమ్మర్ సీజన్ కాబట్టి కొబ్బరి నీరు తీసుకోవడం ముఖ్యం. కానీ కిడ్నీ సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఇది అధిక మొత్తంలో పొటాషియం ఉంటుంది కాబట్టి మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదం పెరుగుతుంది. అలాంటివారు డాక్టర్ల సలహా తీసుకోవాల్సి ఉంటుంది.

# అన్ని రోగాలకు అమృత ఫలం

**ఆకులూ అద్భుతమే..**

జామపండులో ఎన్నో పోషకాలు, ఔషధ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. జామపండు రుచి చాలా అద్భుతంగా ఉంటుంది.. కావున అందరూ చాలా ఉత్సాహంగా తింటాము. అయితే ఈ పండు రుచికే కాదు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది..ఈ పండులో విటమిన్ బి6, కార్బోహైడ్రేట్లు, పొటాషియం, విటమిన్ సి, కాల్షియం, ఐరన్ వంటి ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఇవి మీ ఆరోగ్యానికి ప్రభావవంతంగా ఉంటాయి. జామకాయలో ఫైటోన్యూట్రియెంట్లు, యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇది ఉదర వ్యాధులకు బాగా సహాయ పడుతుంది. జామపండును క్రమంగా రోజూ తీసుకుంటే మీరు అన్ని కడుపు వ్యాధుల నుంచి ఉపశమనం పొందుతారు. మలబద్ధకం, అసిడిటీ సమస్యలు తొలగిపోతాయి. అనేక రకాల ఆరోగ్య సంబంధిత సమస్యలను



నయం చేయడంలో జామ పండు ప్రభావవంతంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. కానీ మీరు పొట్ట సంబంధిత సమస్యలతో బాధపడుతుంటే ఈ పండు మీకు ప్రాణదాత లాంటిదని, అందుకే దీనిని రెగ్యులర్‌గా తినాలని సూచిస్తున్నారు.జీర్ణవ్యవస్థ బలోపేతం అవుతుంది: జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడంలో జామ చాలా మంచిదని భావిస్తారు. మీరు ఎల్లప్పుడూ జీర్ణ సమస్యలతో బాధపడుతుంటే జామపండు తీసుకోవడం వల్ల మీకు మేలు చేకూరుతుంది. జామ మాత్రమే కాదు, దాని ఆకులు కూడా జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. దీని ఆకులను మెత్తగా నూరి తింటే కడుపునొప్పి నయమవుతుంది. అజీర్ణంలో మేలు చేస్తుంది: మీకు ఎప్పుడూ అజీర్ణం సమస్య ఉంటే మీ ఆహారంలో జామను చేర్చుకోండి. భోజనం తర్వాత జామపండు తీసుకోవడం వల్ల అజీర్ణం నుండి ఉపశమనం లభిస్తుంది. ఇది కాకుండా, మీ జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది. అలాగే ఉడకబెట్టిన జామ అజీర్ణ సమస్య నుండి బయటపడటానికి సహాయపడుతుంది. మలబద్ధకంలో ప్రభావవంతంగా ఉంటుంది: మలబద్ధకం ఉన్న రోగుల పరిస్థితి దారుణంగా ఉంటుంది. మీరు కూడా ఈ సమస్యతో బాధపడుతున్నట్లయితే, దీనిని నియంత్రించడానికి ఉడకబెట్టిన జామకాయను తీసుకోవడం ప్రారంభించండి. ముందుగా జామపండ్లను వేయించాలి. తరవాత ముక్కలుగా కోసి అందులో నల్ల ఉప్పు కలిపిన తర్వాత తినాలి. ఉడకబెట్టిన జామపండు తినడం వల్ల దీర్ఘకాలిక దగ్గు కూడా తగ్గుతుంది.

## మార్కెట్

### ఈ కూలర్లతో
## ఇల్లంతా కూల్.. కూల్

సమ్మర్ సీజన్‌లో ప్రతి ఒక్కరు ఏసీలు, కూలర్ల ముందే గడిపేస్తుంటారు. ఎందుకంటే ఎండ తీవ్రత తాళలేక ఇంట్లోనే చల్లని గాలిలో గడిపేస్తుంటారు. అయితే ఈ సీజన్‌లో ఏసీ లాంటి కూలర్లను కొనుగోలు చేయాలని భావిస్తే తక్కువ ధరల్లో బెస్ట్ ఎయిర్ కూలర్లపై దృష్టి పెట్టాలి.మరి అలాంటి కూలర్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి. అమెజాన్ డీల్స్‌లో లభించే ఈ పోర్టబుల్ ఎయిర్ కూలర్‌లు అందుబాటులో ఉన్నాయి. ఆఫర్లలో భాగంగా తక్కువ ధరల్లోనే లభిస్తున్నాయి. ఆన్‌లైన్‌లో ఆఫర్లలో లభించే 5 ఉత్తమ కూలర్ల గురించి తెలుసుకుందాం.

**రిమోట్‌తో మహారాజా వైట్‌లైన్ బ్లిజార్డ్ డెకో టవర్ ఎయిర్ కూలర్:**
మీరు మంచి బ్రాండ్ ఎయిర్ కూలర్‌ను భారీ తగ్గింపుతో కొనుగోలు చేయాలనుకుంటే మీరు ఈ 54 లీటర్ సామర్థ్యం గల ఎయిర్ కూలర్‌ను కేవలం రూ. 10,329కి కొనుగోలు చేయవచ్చు. ఇది టవర్ ఎయిర్ కూలర్. దీని కెపాసిటీ 54 లీటర్లు. ఈ కూలర్ రిమోట్‌తో ఆపరేటింగ్ చేయవచ్చు. మీరు ఆన్/ఆఫ్ , వేగాన్ని రిమోట్‌తో నియంత్రించవచ్చు.

**క్రాంప్టన్ ఓజోన్ ఎడారి ఎయిర్ కూలర్- 55లీటర్ల ఎవర్లాస్ట్ పంప్‌తో:**
తేనెగూడు ప్యాడ్‌తో కూడిన ఈ ఎయిర్ కూలర్ మీ గదికి అద్భుతమైన కూలింగ్‌ను అందిస్తుంది. దీని రంగు తెలుపు, లేత రంగుల్లో లభిస్తుంది. అలాగే ఇది 54 లీటర్ల నీటి ట్యాంక్ కెపాసిటీ కలిగి ఉంటుంది. మీరు దానిని నీటితో నింపిన తర్వాత, చాలా గంటలు చల్లటి గాలి వీస్తూనే ఉంటుంది మీరు ఎటువంటి టెన్షన్ లేకుండా ప్రశాంతంగా నిద్రపోవచ్చు. ఈ ఎయిర్ కూలర్‌తో మీరు 4వ ఎయిర్ డిఫ్లెక్షన్ పొందుతారు. ఏసీలాంటి కూలింగ్ దీని సొంతం.

**బజాజ్ 97 టార్క్ కొత్త 36 ఎయిర్ కూలర్:**
టర్బోఫాన్ టెక్నాలజీతో కూడిన ఈ బజాజ్ ఎయిర్ కూలర్ 36 లీటర్ల వాటర్ ట్యాంక్ కెపాసిటీని కలిగి ఉంటుంది. ఇది ఎక్కువ



కాలం నీటిని నిల్వ చేయడానికి సరిపోతుంది. ఈ ఎయిర్ కూలర్‌లో ఇన్‌స్టాల్ చేయబడిన హై స్పీడ్ ఫ్యాన్ చాలా వేగవంతమైన గాలిని అందిస్తుంది. ఏసీ లాంటి కూలింగ్ అనుభూతి పొందవచ్చు. మీరు ఈ ఎయిర్ కూలర్ ఫ్యాన్ వేగాన్ని 3 స్పీడ్ కంట్రోల్స్‌తో మీ గాలి అవసరానికి అనుగుణంగా సెట్ చేసుకోవచ్చు.

**సింఫనీ ఐస్ క్యూబ్ 27 ఎయిర్ కూలర్:**
సాంకేతికతతో కూడిన ఈ సింఫనీ ఎయిర్ కూలర్ చల్లటి గాలిని అందిస్తుంది. వేడి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. అయితే దీనితో పాటు, ఈ ఎయిర్ కూలర్ చల్లని గాలి మీకు అనారోగ్యం రాకుండా చేస్తుంది. ఎందుకంటే దాని సాంకేతికత చల్లదనాన్ని అందిస్తుంది. గాలితో పాటు గదిలోకి దుమ్ము, బ్యాక్టీరియా ప్రవేశించదు. ఈ ఎయిర్ కూలర్ కెపాసిటీ 27 లీటర్లు. ఇది వైట్ కలర్ బాడీలో వస్తుంది. ఇది ఇంటి డెకర్‌ను కూడా మెయింటెయిన్ చేస్తుంది.

**ఓరియంట్ ఎలక్ట్రిక్ అల్టిమో 50లీటర్ల ఏసర్ట్ ఎయిర్ కూలర్:**
మీరు 50 లీటర్ల కెపాసిటీ ఉన్న ఈ ఎయిర్ కూలర్‌ని పెద్ద గదిలో కూడా ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు. ఈ ఓరియంట్ ఎయిర్ కూలర్‌తో మీరు వేసవి అంతా చల్లదనాన్ని పొందుతారు. ఈ ఎయిర్ కూలర్‌లో ఐస్ ఛాంబర్ కూడా ఉంది. ఇది దాని గాలిని పోల్చవచ్చు. ఇది 3.7 స్టార్ రేటింగ్‌ను పొందింది. ఈ ఎయిర్ కూలర్‌కు గత నెలలో వినియోగదారులలో మంచి డిమాండ్ ఉంది.

# రైతులకు ఆపద వేళ ఆర్థిక భరోసా

**ఫసల్ బీమాతో పైసల చిక్కులు ఫసక్**

వేసవి కాలంలో పలు ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టపోయే వారి సంఖ్య అధికంగా ఉంటుంది. ముఖ్యంగా అధిక ఎండలు పండ్ల, పూల మొక్కలను నాశనం చేస్తాయి. ఇది దిగుబడిని కూడా ప్రభావితం చేస్తుంది.పంటలు పండక రైతులు ఎక్కువగా నష్టపోతున్నారు. చాలా మంది అప్పుల భారిన పడుతున్నారు. ఆరోగ్య బీమాను ఉపయోగించుకోవడం ద్వారా అనారోగ్యం సంభవించినప్పుడు భరోసా కలిగినట్టే పంట నష్టం జరిగినప్పుడు కూడా మీరు పంటల బీమా ఉంటే పంట నష్టం సంభవించినప్పుడు కూడా ఆర్థిక భరోసా లభిస్తుంది. అందు వల్లే ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పేరుతో రైతులకు కేంద్ర ప్రభుత్వం పంటల బీమాను అందిస్తుంది. అయితే చాలా మంది రైతులకు ఈ పథకంపై అవగాహన లేకపోవడంతో చాలా మంది ఈ



పథకాన్ని ఉపయోగించుకోవడం లేదు. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన గురించి వివరాలను తెలుసుకుందాం.

**కిసాన్ ఫసల్ బీమా యోజన అంటే?**
దేశంలోని రైతులు చాలా మంది ప్రైవేట్ పంటల బీమా ద్వారా లబ్ధి పొందుతున్నారు. అయితే 2016లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కిసాన్ ఫసల్ బీమా యోజన పేరుతో కొత్త పంట బీమాను ప్రవేశపెట్టారు. అందులో రైతులకు పంటల బీమాలో అన్ని ప్రయోజనాలను అందించడానికి అనేక కొత్త నిబంధనలు పేర్కొంటున్నారు. భారీ వర్షాలు, వేడిగాలులు, తుఫానుల వల్ల సంభవించే పంట నష్టానికి రైతులు ఇప్పుడు పరిహారం కోరవచ్చు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు పంట నష్టపోతే పరిహారం అందుతుంది. ఈ బీమా వడగళ్ల తుఫానులు, నీటి ఎద్దడి , కొండచరియలు విరిగిపడటం వంటి వాటికి కూడా పరిహారం అందిస్తుంది. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనలో భాగంగా ఈ తరహా ఘటనలన్నింటినీ స్థానిక విపత్తులుగా పరిగణించి పరిహారం నిర్ణయిస్తారు. మీరు పంటను పండించి, వాటిని పొలంలో ఎండబెట్టడానికి వదిలి వేస్తే, పంట చేతికి వచ్చిన 14 రోజులలోపు వర్షం లేదా ఇతర విపత్తుల వల్ల పంట దెబ్బతిన్నట్లయితే మీకు పరిహారం అందుతుంది. పంట బీమా ప్రయోజనాలను ఉపయోగించుకోవడానికి నష్టపోయిన 72 గంటల్లోగా బీమా కంపెనీకి లేదా స్థానిక వ్యవసాయ కార్యాలయానికి తెలియజేయాలి. ఈ విధంగా బ్యాంకు, బీమా కంపెనీ, వ్యవసాయ కార్యాలయం నష్టాన్ని సులభంగా అంచనా వేయవచ్చు. ఈ విధంగా బ్యాంకు, బీమా కంపెనీ, వ్యవసాయ కార్యాలయం నష్టాన్ని మరింత సులభంగా అంచనా వేయవచ్చు. పొలంలో కనీసం 33 శాతం లేదా అంతకంటే ఎక్కువ పంట నష్టపోతే మాత్రమే పరిహారం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

### వేతనాలలో పోటీ..
## ఇషా, ఆకాష్, అనంత అంబానీల వేతనం ఎంతో తెలుసా?

దేశంలోని అత్యంత సంపన్న పారిశ్రామికవేత్త ఆకాష్ అంబానీ ఈరోజు 29వ ఏట అడుగుపెట్టారు. త్వరలో రాధిక మర్చంట్‌తో పెళ్లి చేసుకోబోతున్నాడు. అయితే అనంత్ అంబానీ తన అక్క ఇషా అంబానీకి ఒక విషయంలో సమానంగా పోటీ పడుతున్నాడు.అదేంటో తెలుసుకుందాం.. అనంత్ అంబానీ పెద్ద తోబుట్టువులు ఇషా, ఆకాష్ కవలలు. వారిద్దరూ అనంత్ కంటే కేవలం 3 సంవత్సరాలు పెద్దవారు. ప్రస్తుతం 32 సంవత్సరాలు. ముగ్గురు సోదరులు, సోదరీమణుల ట్యూనింగ్ అద్భుతంగా ఉంటుంది.

**రిలయన్స్ బోర్డులో ముగ్గురు సోదరులు, సోదరీమణులు:**
పారిశ్రామికవేత్త ముఖేష్ అంబానీ చాలా చిన్న వయస్సులోనే వ్యాపార విషయాలలో తన పిల్లలను తీర్చిదిద్దడం ప్రారంభించాడు. 8 సంవత్సరాల క్రితం 'రిలయన్స్ జియో' ప్రారంభించినప్పుడు, ఆకాష్, ఇషాలు కీలక బాధ్యతలు పోషించారు. అనంత్ అంబానీ ప్రస్తుతం రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన కొత్త ఇంధన వ్యాపారాన్ని మరింతగా విస్తరించడంపై దృష్టి సారించారు. ముగ్గురు సోదరులు, సోదరీమణులు ఇప్పుడు రిలయన్స్ గ్రూప్ డైరెక్టర్ల బోర్డులో చేరారు. ఇషా కంపెనీ రిటైల్ వ్యాపారంపై దృష్టి సారిస్తుండగా, ఆకాష్ జియో ప్లాట్‌ఫారమ్‌లకు బాధ్యత వహిస్తున్నాడు. అనంత్ కంపెనీ కొత్త ఎనర్జీ వ్యాపారాన్ని నడుపుతున్నాడు. అయితే జీతం విషయంలో అనంత్, ఇషా ఒకరికొకరు పోటీ పడుతారని మీకు తెలుసా? అయితే ఆకాష్ జీతం ఇద్దరు తోబుట్టువుల కంటే ఎక్కువ.మీడియా నివేదికల ప్రకారం, ఇషా అంబానీ రిలయన్స్ రిటైల్, రిలయన్స్ జియో, రిలయన్స్ ఫౌండేషన్, ధీరూభాయ్ అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్ అనేక కార్యనిర్వాహక బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

# హెూమ్‌లోన్ రుణ బాధలు వేధిస్తున్నాయా..?

రెపో రేటు విషయంలో ఆర్‌బీఐ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. రెపో రేటు విషయంలో ఈ ఆర్థిక సంవత్సరంలో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొంది. ఈ నేపథ్యంలో మీ హెూమ్ లోన్ ఈఎంఐ త్వరలో తగ్గే అవకాశం లేదని నిపుణులు పేర్కొంటున్నారు.రెపో రేటులో మార్పు రుణ ఖర్చులను ప్రభావితం చేస్తుంది. హెూమ్ లోన్ రీపేమెంట్‌లను మరింత సమర్ధవంతంగా నిర్వహించడానికి గృహయజమానులు హెూమ్ లోన్ ఈఎంఐలను తగ్గించడానికి చురుకైన చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. బ్యాలెన్స్ బదిలీ ఎంపికలను అన్వేషించడం నుంచి రుణదాతలతో చర్చలు జరపడం, వ్యూహాత్మక ముందస్తు చెల్లింపులు చేయడం వరకు పలు చర్యలు తీసుకోవడం ద్వారా రుణ బాధల నుంచి రక్షణ



పొందవచ్చు. ఈ నేపథ్యంలో హెూమ్ లోన్ ఈఎంఐలను తగ్గించుకోవడానికి నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు. అవేంటో ఓ సారి తెలుసుకుందాం.

**రెపో రేటుతో ఈఎంఐ ప్రభావితం?**
రెపో రేటు అనేది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సాధారణంగా బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని నిర్వహించడానికి వాణిజ్య బ్యాంకులకు స్వల్పకాలిక రుణాలు ఇచ్చే రేటు. ఆర్‌బీఐ రెపో రేటును తగ్గించిన పుడు, బ్యాంకులు తక్కువ ధరకు డబ్బు తీసుకోవచ్చు. ఇది వినియో గదారులకు, వ్యాపారాలకు మరింత రుణాలు ఇవ్వడానికి వారిని ప్రోత్సహిస్తుంది. రెపో రేటు పెరిగినప్పుడు, రుణం తీసుకోవడం ఖరీదైనది, తక్కువ రుణాలకు దారి తీస్తుంది. రెపో రేటు గృహ రుణ రేట్లపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. ఎందుకంటే ఇది బ్యాంకుల నిధుల వ్యయాన్ని ప్రభావితం చేస్తుంది. రెపో రేటు తగ్గినప్పుడు బ్యాంకులు సాధారణంగా గృహ రుణాలతో సహా రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించడం ద్వారా రుణగ్రహీతలకు ప్రయోజనాన్ని అందజేస్తాయి.

**హెూమ్ లోన్ బ్యాలెన్స్ బదిలీ**
ఇతర బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలు మీ ప్రస్తుత రుణదాత కంటే తక్కువ వడ్డీ రేట్లను ఆఫర్ చేస్తుంటే తక్కువ రేట్లు పొందడానికి మీ ప్రస్తుత హెూమ్ లోన్ బ్యాలెన్స్‌ని బదిలీ చేయడాన్ని మీరు పరిగణించవచ్చు. అయితే నిర్ణయం తీసుకునే ముందు ఏదైనా అనుబంధిత ప్రాసెసింగ్ ఫీజులు లేదా ఛార్జీలను పరిగణనలోకి తీసుకోండి.

**రుణదాతతో చర్చలు**
కొన్నిసార్లు, రుణదాతలు వడ్డీ రేటుపై చర్చలు జరపడానికి సిద్ధంగా ఉంటారు లేదా ఇప్పటికే ఉన్న కస్టమర్‌లకు వాటిని నిలుపుకోవడానికి ప్రత్యేక పథకాలను అందిస్తారు. అటువంటి ఎంపికలు ఏవైనా అందుబాటులో ఉన్నాయో లేదో చర్చించడానికి మీ రుణదాతను సంప్రదించడం విలువైనదే.

**పార్ట్ ప్రీపేమెంట్‌లు**
మీ వద్ద మిగులు నిధులు ఉంటే, మీ హెూమ్ లోన్‌కి పార్ట్ ప్రీపేమెంట్‌లు చేయడం గురించి ఆలోచించండి. ఇది బాకీ ఉన్న ప్రిన్సిపల్ మొత్తాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా మీ ఈఎంఐ మొత్తం లేదా లోన్ కాలవ్యవధిని తగ్గించవచ్చు.

**లోన్ కాలపరిమితి**
లోన్ కాలపరిమితిని పొడిగించడం వల్ల మీ ఈఎంఐ భారం తగ్గుతుంది. అయితే ఇది నెలవారీ చెల్లింపులను తగ్గించినప్పటికీ రుణం యొక్క జీవితకాలంలో చెల్లించాల్సిన మొత్తం వడ్డీని పెంచవచ్చని గుర్తుంచుకోవాలి.

**ప్రత్యేక పథకాలు**
కొంతమంది రుణదాతలు నిర్దిష్ట సమయాల్లో ప్రత్యేక పథకాలు లేదా తగ్గింపులను అందిస్తారు. అటువంటి ఆఫర్‌ల కోసం వెతకాలి. మీకు ఏవైనా అందుబాటులో ఉన్నాయో లేదో చూడాలి.

**క్రెడిట్ స్కోర్**
మంచి క్రెడిట్ స్కోర్ తరచుగా రుణ వడ్డీ రేట్లపై మీకు మెరుగైన డీల్‌లను పొందవచ్చు. మీ బిల్లులు, ఈఎంఐలను సకాలంలో చెల్లించడం ద్వారా, మీ క్రెడిట్‌ను బాధ్యతాయుతంగా నిర్వహించడం ద్వారా మీరు ఆరోగ్యకరమైన క్రెడిట్ స్కోర్‌ను నిర్వహిస్తున్నారని నిర్ధారించుకోవాలి.

**ఫ్లోటింగ్ రేట్**
మీరు ప్రస్తుతం స్థిర వడ్డీ రేటుపై ఉంటే ఫ్లోటింగ్ రేటుకు మారడాన్ని పరిగణించాలి. ఫ్లోటింగ్ రేట్లు మార్కెట్ పరిస్థితులతో ముడిపడి ఉంటాయి. భవిష్యత్తులో రెపో రేటు లేదా ఇతర బెంచ్‌మార్క్ రేట్లు తగ్గితే తగ్గవచ్చు.

# కాంగ్రెస్ సర్కార్‌లోనే అక్రమంగా ఇసుక తరలింపు

- ప్రెస్‌మీట్‌లో జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



**మంథని, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యేగా, జెడ్పీ చైర్మన్‌గా పని చేసిన తనపై కాంగ్రెస్ నాయకులు లేని పోని ఆరోపణలు చేశారని, ఈ ప్రాంతంలోని ఇసుక క్వారీలు, లారీలన్నీ తనవేనని బదనాం చేశారని, ఇసుక క్వారీలు, లారీల ఆధారాలు చూపించాలని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదంలో ఒకసారి ఎమ్మెల్యేగా, మరోసారి జెడ్పీచైర్మన్‌గా పదవీ బాధ్యతలు నిర్వహించానని, ఆనాడు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత హైదరాబాద్‌కు మకాం మార్చకుండా ఇక్కడే ఉంటూ ప్రజలతో కలిసి వారికి తనవంతు సేవలు అందించానని అన్నారు. ప్రజలకు సేవ చేయడాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు నాటి నుంచి మొన్నటి వరకు తనపై అసత్యపు ఆరోపణలు చేశారని అన్నారు. ఈ ప్రాంతంలో నడుస్తున్న ఇసుక క్వారీలన్నీ తనవేనని, లారీలన్నీ తనవేనని ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టారని అన్నారు.ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న క్వారీలే ఇప్పుడు నడుస్తున్నాయని, ఆనాడు ఇసుక క్వారీలు, ఇసుకకు సంబంధించి డబ్బులు ప్రభుత్వ ఖజానాకు చేరేవని, కానీ ఈనాడు అక్రమ ఇసుక రవాణా జరుగుతోందని అన్నారు. ఇటీవలి కాలంలో భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్, కాటారం, మంథని, ముత్తారం మండలాల్లోని ఇసుక క్వారీల నుంచి అక్రమంగా తరలివెళ్లున్న అనేక లారీలను పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నారని ఆయన అన్నారు. అక్రమ ఇసుక రవాణా ఏ ప్రభుత్వం,ఎవరి హయాంలో జరుగుతుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఆనాడు తనపై అసత్య ప్రచారం చేశారని, ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో తనపై చేసిన ఆరోపణలను ఎందుకు రుజువు చేయడం లేదని ప్రశ్నించారు. కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించి తనను దూరం చేయాలన్నదే కాంగ్రెస్ నాయకుల లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి అధికారం అప్పగిస్తే వంద రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా జెడ్పీ చైర్మన్‌గా తాను ఈ ప్రాంత ప్రజల కోసమే పనిచేశానని, మొట్టమొదటి బీసీ బిడ్డగా అవకాశం వస్తే ఈ ప్రాంతంలోనిపేదవర్గాలకు మేలు చేయాలని తాపత్రయపడ్డానని అన్నారు. నిరాధారమైన ఆరోపణలు చేసి ప్రజల నుంచి దూరం చేసిన కాంగ్రెస్సోళ్లను ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని, మంథని నియోజకవర్గ ప్రజలు తన పక్షాన కాంగ్రెస్ నాయకులను ఆధారాలు చూపించాలని డిమాండ్ చేయాలన్నారు. ఇసుక క్వారీలు, లారీలో కోట్లు సంపాదిస్తున్నాడని, బదనాం చేశారని, కానీ మంత్రి అక్కడ, క్యాడర్ ఇక్కడ వసూళ్లు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. 2018, 2023లో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ నాయకులు రాబోయే ఎన్నికల వరకు ఎదురు లేకుండా చేయాలని కుట్రలు చేస్తున్నారని, రాబోయే రోజులు మంథని నియోజకవర్గంలో ఎవరిని ఎదుగనీయకుండా చేయడంతో పాటు ఎదిగిన తనను ఖతం చేయాలని చూస్తున్నారని ఆయన వాపోయారు. తన గన్‌మెన్‌లు పోయిన వెంటనే తనపై దాడులు చేస్తారని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రజలు చైతన్యవంతులై తనపై చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించాలని కాంగ్రెస్సోళ్లను ప్రశ్నించాలని ఆయన కోరారు.

## సీసీ డ్రైనేజీ పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు



**సుల్తానాబాద్, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలోని చెరువు కట్ట నుండి జగన్ సెట్ ఇంటి వరకు సిసి డ్రైనేజీ పనులను ము న్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మా ట్లాడుతూ మున్సిపాలిటీని సుందరీ కారణంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని అందులో భాగంగానే డ్రైనేజీ పనులు ప్రారంభించామని అన్నారు. అలాగే ప్రతి వార్డులో నూ సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ పనులు ప్రారంభించి జిల్లాలో నెంబర్ వన్ స్థానాన్ని దక్కేలా కృషి చేస్తానని ధీమ వ్య క్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డు ప్రజలు కందునూరి కుమార్,అమీరి శెట్టి శ్రీని వాస్,సత్యనారాయణ తో పాటు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యంగా అవగాహన సదస్సు



**మంథని, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
మంథని మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు లింగ వివక్షత లేకుండా మహిళా సాధికారిత కేంద్ర దిశగా ముందుకు సాగాలని బేటి బచావో బేటి పడావో ముఖ్య ఉద్దేశం అని అన్నారు. మిషన్ శక్తి పథకం, %ూజూచీఱ% గృహింస చట్టం, పనిచేసే చోట లైంగిక వేధింపుల చట్టం, హెల్ప్ లైన్ నెంబర్స్, సఖి కేంద్రం సేవలు, గుడ్,బాడ్ టచ్ వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం : ఎస్. పద్మ ,సీసీ ఇందిరా రాంబాయి నిర్మల ,జహంగీర్, ప్రెసిడెంట్ కార్యదర్శి మంజుల గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## ఇసుక తవ్వకాలు రద్దు అయ్యే వరకు పోరాటం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకాశరావు.....
- మానేరు పరివాహక ప్రాంతాన్ని కాపాడుకుంటాం....
- 5వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు....
- నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన ప్రకాష్ రావు, అన్నయ్య గౌడ్



**సుల్తానాబాద్, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
ఇసుక త్రవ్వకాలు రద్దు అయ్యే వరకు పోరాటం ఆగదని,పోరాటం మరింత ఉధృతం చేస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జెడ్పిటిసి మి నుపాల స్వరూప ప్రకాశ రావు,ఉమ్మడి కరీంన గర్ జిల్లా సర్పంచ్ల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ లు సంఘీభావం తెలి పారు.ఈ మేరకు రిలే నిరాహార దీక్షలు ఐదవ రో జుకుచేరగా దీక్షలకు మద్దతుగా జడ్పిటిసి కాంగ్రె స్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మినుపాల స్వరూప ప్రకాష్ రావు,మాజీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స ర్పంచుల ఫోరంసంఘంజిల్లా అధ్యక్షుడు అంత టి అన్నయ్య గౌడులు దీక్షలకు మద్దతు తెలిపి రిలే నిరాహారదీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ గట్టేపల్లి ఇసుక రీచ్ వ లన మానేరు పరివాహక ప్రాంతం పూర్తిగా ఎడారిగా మారిందని, రైతులకు సాగునీరు అందక పంట పొలాలు సైతం ఎండిపోయాయని ము ఖ్యంగా ప్రజలకు తాగునీటి కష్టాలు ఏర్పడి నా నా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. టిఎ స్ ఎండి, మైనింగ్ శాఖ నిర్లక్ష్య వైఖరి వలన రీ టెండర్ వచ్చాయని ఇక్కడి వాగు పరిస్థితులు అనుకూలంగా అధికారులు రిపోర్ట్ ఇవ్వడంతో రి టైండర్ వచ్చాయని, అధికారులు తప్పుడు నివేదిక అందించారని ఆవేదన వ్యక్తం చేశారు .ఇసుక రీచ్ బంద్ అయ్యేవరకు దీక్షలు కొనసా గుతాయని,అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఆమ రణ దీక్షకు కూడా వెనకాడబోమని స్పష్టం చేశా రు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు దన్నాయక్ దామోదర్ రావు, ఎంపీటీసీ శీలం శంకర్, మాజీ సర్పంచులు నల్లవెల్లి రాజ మౌళి,కోడి కనకయ్య,గుర్రం శ్రీనివాస్ గౌడ్ రైతు లు అఖిలపక్ష సభ్యులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి

- కళాశాల చైర్మన్ డాక్టర్ లయన్ రేకులపల్లి విజయ



**సుల్తానాబాద్, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని క ళాశాల చైర్మన్ డాక్టర్ లయన్ రేకులపల్లి విజయ విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ మేరకు బుధ వారం మండలంలోని నరసయ్య పల్లి విజయ ఏ సి గార్డెన్స్ లో శ్రీవాణి డిగ్రీ పీజీ కళాశాల వార్షికో త్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా డాక్టర్లయన్ రేకులపల్లి విజ య హాజరై మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థు లు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగా లని,భవిష్యత్తు లో ఏం సాధించాలి అనే నినా దంతో ఉన్నతమైన చదువులు చదివి పాఠశాల కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన, ఆ టల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థుల కు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్, జూ నియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ ,పీజీ ఇంచార్జ్ శ్రీనివాస్,సదానందం, బండి కుమార్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు విక్రయించాలి



**మంథని, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
దళారులను నమ్మి మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని ఎంపిఓ భైరి వేణు మాధవ్ రైతులకు సూచించారు. సెర్ఫ్ ఆధ్వర్యంలో ముత్తారం మండలంలోని మచ్చుపేట, హరిపురం, మైదంబండ, కేశనపల్లి, ముత్తారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపిఓ భైరి వేణు మాదవ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయిస్తే ప్రభుత్వం అందించే మద్దత ధర లభిస్తుందని, దళారులను నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. క్వింటాల్కు గ్రేడ్ ఏ ర కంకు 2203 రూపాయలు, సాధారణ రకంకు 2183 రూపాయలను ప్రభుత్వం అందిస్తుందని తె లిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం పద్మ, ఎఇఓ హారిక, సిసిలు తిరుపతి, రాజ్యలక్ష్మి, రాధిక, కమిటీ సభ్యులు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

## అమ్మఒడి ఎన్‌జిఓ అన్నదాత ప్రాజెక్టు 4వ వార్షికోత్సవ వేడుకలు




**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక సింగరేణి కళావేదికలో అమ్మఒడి ఎన్ జి ఓ అన్నదాత ప్రాజెక్ట్ 4వ వార్షికోత్సవం వేడుకలు బెల్లంపల్లి బ్రాంచ్ మేనేజర్ హనుమాన్ల మధు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి ఎసిపి రవికుమార్,అమ్మఒడి ఎన్జీవో వ్యవస్థాపకులు అజ్మీర మోహన్,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ముక్క రమేష్ లు హాజరయ్యారు.అమ్మఒడి వార్షికోత్సవం సందర్భంగా అమ్మ ఒడి సహాయకులను సభ్యులను ఘనంగా సన్మానించారు.అనంతరం రాంజీగోండ్ విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ మాట్లాడుతు అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టు సేవలు అభినందనీయమని అన్నారు.గత 246వారాల నుండి ప్రతి వారం నిరంతరాయంగా అన్నదాన కార్యక్రమాలు,అదేవిధంగా పలు స్వచ్ఛంద కార్యక్రమాలు చేపడతుండడం హర్షణీయమని అన్నారు.ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం గొప్ప మానవతావాదం అని వారి సేవలను కొనియాడారు.అవసరమైనప్పుడు తన వంతు సహాయంగా అమ్మ ఒడి సంస్థకు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు.అమ్మఒడి వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మాట్లాడుతు పట్టణంలో లాక్ డౌన్ సమయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం నిర్విరామంగా ఇన్ని వారాలు పూర్తి చేసుకున్నదంటే హనుమండ్ల మధు,సభ్యుల కృషి,సహకారమని,ముఖ్యంగా దాతల సహకారంతోనే సాధ్యమైందని అన్నారు.అందరి సహకారంతో భవిష్యత్తులోను ఇదేవిధంగా సేవలు అందిస్తామని అన్నారు.రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ముక్క రమేష్ మాట్లాడుతు మానవసేవే మాధవసేవ అన్న సూక్తిని అమ్మఒడి ఎన్ జి ఓ అన్నదాత ప్రాజెక్టు సార్థకత చేసిందని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో అమ్మఒడి కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- యూనియన్ మండల అధ్యక్షులు గజ్జల రాజ్ కుమార్



**మంథని, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి అని యూనియన్ మండల అధ్యక్షుడు గజ్జల రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ముత్తారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ... సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లు, గ్రామ కార్యదర్శిల పాలన 3 నెలలుగా కొనసాగుతుంది. అప్పటినుంచి నేటి వరకు ఒక నెల జీతం కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చాలీచాలని వేతనాలతో పూట గడవడమే కష్టంగా ఉన్న ఈ రోజుల లో ఇచ్చేటటువంటి రూ. 9500 జీతాన్ని కూడా సకాలంలో చెల్లించకపోవడంలో ప్రభుత్వం జాప్యం చేయటం వల్ల కుటుంబాన్ని పోషించడం చాలా భారంగా ఏర్పడుతున్నదని వెంటనే కార్మికులకు జీతాలు చెల్లించి వారిని ఆదుకోవాలని కోరారు.

## నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
మంచిర్యాల నియోజకవర్గంలోని మున్సిపాలిటీ ప్రాంతాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు బుధవారం సంబంధిత అధికారులు,నాయకులతో కలిసి పరిశీలించారు.మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని హమాలివాడలో ప్రభుత్వ నిధులతో నిర్మాణం చేపడుతున్న 60ఫీట్ల రోడ్డు పనులను పరిశీలించారు.అదేవిధంగా నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో డ్రైనేజీ పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నిర్మాణ పనుల్లో ఎలాంటి నాణ్యత లోపం లేకుండా నిర్మాణాలు చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్ కు,అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జోరుగా ప్రచారం



**కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
ఆసిఫాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి ఆత్రం సుగుణ బుధవారం రోజున జోరుగా ప్రచారం నిర్వహించారు. ఆసిఫాబాద్ మండలం బు రుగూడ,రహపల్లి గ్రామాలలో పర్యటించారు. జోరుగా ఎన్నికల ప్రచారం జరిపారు ఈ సందర్భంగా ఆత్రం సుగుణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ,నేను చేసిన సేవలు గుర్తించి మొట్టమొదటిసారిగా ఆదివాసి మహిళకు పార్లమెంటు టికెట్ ఇచ్చిందని తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ తీసుకువచ్చే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పై ఉన్నదని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని భారీ మెజార్టీతో తాను గెలవడం ఖాయమన్నారు. నా గెలుపు కోసం కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్రంగా శ్రమిస్తున్నారని వారికి నేను అన్ని విధాలా అన్నివేళలా అండగా ఉంటానని తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, సంక్షేమ పథకాలు నియోజకవర్గంలోని అర్హులైన అందరికీ అందేలా కృషి చేస్తానన్నారు. రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయాలంటే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మసాజ్ చరణ్, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# హక్కులను అడిగే ముందు బాధ్యతలు నెరవేర్చాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే




**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్)**
హక్కుల కోసం ప్రశ్నించే ముందు అందరం మన బాధ్యతలను నెరవేర్చాలని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం రోజున జిల్లా కేంద్రంలోని ఏ రోజు గార్డెన్ లో ఏర్పాటు చేసిన యువత- ఓటు పై అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.చాలామంది మేధావులు, చదువుకున్న వారు సైతం ఓటింగ్ కు హాజరుకాకుండా విమర్శలు చేస్తుంటారని అది సరైన పద్ధతి కాదన్నారు. తప్పనిసరిగా ఓటు వేసి, అధికారులను, ప్రజాప్రతినిధులను సమస్యలపై ప్రశ్నించవచ్చునని అన్నారు.ఓటు ద్వారానే ప్రజాస్వామ్యం పరిఢ విల్లుతుందని తెలిపారు. మన బాధ్యతలు నెరవేర్చి, హక్కుల గూర్చి నిలదీయాలని అన్నారు. చాలామంది ఓటు వేయడానికి వెనుకంజ వేస్తున్నారని రెండు గంటలు ఓపికతో నిలబడి ఓటుహక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటర్ల కోసం ప్రతి పోలింగ్ కేంద్రంలో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. సమాజంలో మార్పు రావాలని అనడం కాదని అందుకోసం మనం మన బాధ్యతలను పూర్తిగా నెరవేర్చాలన్నారు. అంతేకాకుండా మన ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉందో తెలుసుకోవాలన్నారు దానికోసం ఎన్నికల కమిషన్ ఎన్నో ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ప్రస్తుతం చాలామంది వద్ద స్మార్ట్ ఫోన్లు ఉన్నాయని అందులో ఎన్నికల కమిషన్ ప్రత్యేక యాప్లను రూపొందించిదని %ఱ%దానిని డౌన్లోడ్ చేసుకొని, ఓటు హక్కు వివరాలను తెలుసుకోవాలని అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికలలో 62 శాతం మాత్రమే ఓటింగ్ జరిగిందని ఓటింగ్ శాతం పెంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. 85 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు ఇంటి వద్దనుండే ఓటు వేసే సౌకర్యాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందని తెలిపారు. అదేవిధంగా ఎన్నికల రోజున ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా అవకాశం కల్పించిందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని ఓటు హక్కు కోసం ఇబ్బంది పడకుండా అందరికీ అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. కుటుంబం లో 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలని సూచించారు. ఓటింగ్ శాతం పెరిగేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఇది మన అందరి బాధ్యతగా గుర్తించాలని అన్నారు. యువతకు ఓటు హక్కు గురించి అవగాహన కల్పించడానికి పోలీసులు ముఖ్యంగా ఆసిఫాబాద్ డిఎస్పి సదయ్య చూపిన చొరవ అద్భుతం అని కొనియాడారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు, ఓటు హక్కు అని అన్నారు దానిని తప్పకుండా అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. మన ఐదు సంవత్సరాల భవిష్యత్తును నిర్ణయించేది ఓటు హక్కేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి హక్కులతో పాటు బాధ్యతలు ఉంటాయని అన్నారు. దేశ భవిష్యత్తును నిర్ణయించేది ఓటర్లేనని, ఓటు ద్వారా తమకు నచ్చిన పార్టీని అధికారంలోకి తీసుకు రాగలుగుతారని తెలిపారు. ఓటర్లు చైతన్యవంతులై ఓటును సక్రమంగా వినియోగించుకుని దేశ భవిష్యత్తును నిర్ణయించే అధికారం ఓటర్లకు రాజ్యాంగం కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్లు దాసరి వేణు, దీపక్ తివారి లు ఓటు హక్కు గురించి యువతకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు,యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో
# ఎన్నికలు నిర్వహించుకోవాలి

- ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోండి
- మేము సైతం మీకు అండగా ఎల్బాకలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**జమ్మికుంట, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** శాంతిభద్రతల పరిరక్షణ పోలీసుల లక్ష్యమని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వీణవంక మండలంలోని ఎల్బాక గ్రామంలో మీకు సైతం మేము అండగా ఉన్నామంటూ కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన స్థానిక పోలీసులు. కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి ఆదేశాల మేరకు హుజురాబాద్ ఏసిపి సూచన మేరకు జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్ వీణవంక ఎస్సై తోట తిరుపతి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో ఎల్బాక గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ కిషోర్ మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా రాబోయే ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా శాంతి భద్రతల మధ్య తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు తెలిపారు. ఎన్నికల సమయంలో గ్రామాలలో వ్యక్తిగత కక్షలకు పోకుండా అందరు కలిసిమెలిసి ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని గ్రామాలలో అపరిచిత వ్యక్తులు కనబడితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలు పోస్ట్ చేయకుండా హుందాగా నడుచుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాలతో పాటు స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల శ్రేయస్సే మా ప్రధాన లక్ష్యం

- క్యాంపు కార్యాలయంలో సుదీర్ఘంగా చర్చించిన మేయర్
- కార్మికుల డిమాండ్‌లు పరిష్కరిస్తా-మని హామీ ఇచ్చిన మేయర్
- మా పాలకవర్గం కార్మికుల రక్షణే ధ్యేయంగా పని చేస్తుంది
- యాదావిధిగా తమ విధులకు హాజరు కావాలి
- సంఘం నాయకులకు విన్నవించిన మేయర్ సునీల్ రావు



**కరీంనగర్, ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** పారిశుద్ధ్య కార్మికుల రక్షణ శ్రేయస్సే ధ్యేయంగా మా పాలకవర్గం పని చేస్తుందని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లోని 33 వ డివిజన్ భగత్ నగర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం రోజు నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులు వారి సంఘ నాయకులతో కలిసి మేయర్ యాదగిరి సునీల్ రావు ను కలిశారు. పలు సమస్యల పై సమ్మెకు వెల్తామని మేయర్ యాదగిరి సునీల్ రావు దృష్టికి తేచ్చారు. దీంతో మేయర్ యాదగిరి సునీల్ రావు క్యాంపు కార్యాలయంలో కార్మిక సంఘాల నాయకులు, పారిశుద్ధ్య కార్మికులతో వారి సమస్యల పై గంట పాటు సుదీర్ఘంగా చర్చించారు. సమస్యల పరిష్కారం, డిమాండ్ ల పై కార్మికులకు నచ్చజెప్పి ఒప్పించి సమ్మెకు సిద్ధమైన ఆలోచనను విరమింపజేశారు. కార్మికులు మేయర్ యాదగిరి సునీల్ రావు దృష్టికి తెచ్చిన సమస్యలు, డిమాండ్ల పై సానుకూలంగా స్పందించి... సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించి తమ డిమాండ్ లను నెరవేర్చుతామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలకు కార్మికులు పాల్పడవద్దని ప్రజల శ్రేయస్సు కోసం పనియాలని కార్మికులను కోరుతూ, యదా విధిగా విధులకు హాజరుకావాలని కార్మికులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులను మా పాలకవర్గం కుదుపులో పెట్టుకొని చూస్కుంటుందని అన్నారు. వారి రక్షణ శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తున్నామని ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు తీస్కుంటున్నామని తెలిపారు. చిన్న చిన్న పలు సమస్యల పై కార్మికులు సమ్మె చేస్తామని మా దృష్టికి రావడంతో సమస్యల పై సుదీర్ఘంగా చర్చించి సమ్మె ఆలోచనను విరమింప చేశామన్నారు. నగర ప్రజలను ఇబ్బందులకు గురి చేసే కార్యక్రమాలకు పూనుకోవద్దని పారిశుద్ధ్య కార్మికులకు విన్నవించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కార్మికులు తెలిపిన సమస్యలు, డిమాండ్‌లను కోడ్ అనంతరం పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల ఏరియల్స్ వేతనాల పై గతంలోనే తగన నిర్ణయం తీస్కున్నామని ఆ నిర్ణయం ప్రకారం ఎప్రిల్ మాసం పూర్తయ్యే లోగా పూర్తి స్థాయిలో రావాల్సిన ఏరియల్స్ మొత్తం వేతనాలను చెల్లిస్తామని కార్మికులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు రూప్ సింగ్, శ్రీనివాస్ రెడ్డి, సంపత్ కుమార్, కార్మికులు పాల్గొన్నారు.

# విద్యా అర్హతలు లేకుండా వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటచలం

**కోదాద,ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** జిల్లాలో ఎవరైనా విద్యార్హతలు లేకుండా తప్పుడు డిగ్రీలు చదివినట్లు బోర్డులు పెట్టి వైద్యం నిర్వహిస్తున్నట్లయితే కఠినంగా వ్యవహరిస్తామని అవసరమైతే పోలీసు కేసులు పెట్టి నిరోధిస్తామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటచలం ఉన్నారు. బుధవారం పట్టణంలో ఆకస్మికంగా పలు ఆసుపత్రుల తనిఖీలు నిర్వహించి మాట్లాడారు. ఇతర దేశంలో చదివి ఎండి అని విద్యార్హత బోర్డులు పెట్టిన పలు ప్రైవేట్ ఆసుపత్రిలో తనిఖీ నిర్వహించి విద్య అర్హత బోర్డులను తొలగించినారు.స్థానిక న్యూ నాగార్జున ఆసుపత్రిలో డాక్టర్లు అర్హతలు లేకుండా వైద్యం నిర్వహిస్తున్నట్లు తెచ్చుకొని ఆసుపత్రిని సిజ్ చేసినారు.సాకేత్ కృష్ణ ఆసుపత్రిలో అర్హతలేని జి నాగేశ్వరరావు మందుల పంపిణీ చేస్తున్నట్లు, ఈ మెడికల్ హాల్ యాదగిరి ఫార్మసిస్టు పేరుమీద రిజిస్టర్ అయి ఉన్నట్లు ఇతనే మందుల పంపిణీ చేయాల్సి ఉండగా అతని స్థానంలో అర్హతలు లేని వ్యక్తి మందులు పంపిణీ చేస్తున్నట్లు గుర్తించారు. ఈ విషయము జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ కి ఫిర్యాదు చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపినారు.ప్రతి ఆసుపత్రిలో విధిగా రేట్లు ప్రదర్శించాలని, ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ల వివరాలు , సిబ్బంది వివరాలు ప్రదర్శించాలని ఆదేశించినారు. ఎవరైతే ఈ నిబంధనలు అతిక్రమించిన వారికి నోటీసులు అందజేసి సంజాయిషీ




వివరణ కోరుతున్నట్లు తెలిపినారు. భారత వైద్య మండలి , తెలంగాణ మెడికల్ కౌన్సిల్లో విధిగా రిజిస్టర్ చేసుకోవాలని చేసుకోనట్లయితే వారి ఆసుపత్రులు మూసివేయబడునని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం డి నిరంజన్, జిల్లా వ్యాధి నిరోధకటీకల అధికారి డాక్టర్ పి వెంకటరమణ, జిల్లా క్షయ వ్యాధి నివారణాధికారి డాక్టర్ జి చంద్రశేఖర్ , జిల్లా మీడియా అధికారి ఏ అంజయ్య గౌడ్ పాల్గొనినారు.

# అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి చందన



**నల్గొండ బ్యూరో,ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం,రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి చందన ఆదేశించారు .బుధవారం ఆమె మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, రిసెప్షన్ కేంద్రాన్ని, ఈవీఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూములను, ఈవీఎంల కమీషనింగ్ రూములను పరిశీలించారు. ఈవిఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేయాల్సిన సీసీ కెమెరాలు, భద్రత ఏర్పాట్లు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలను చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇక్కడే డిఆర్ సి కేంద్రాలను, స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేసిన విషయాన్ని తెలుసుకొని గతంలోని అనుభ వాలను దృష్టిలో ఉంచుకొని ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వాటి పరిష్కా రానికి తగు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.జిల్లా కలెక్టర్ తో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాస్ రావు, డిఎస్పి రాజశేఖర్ రాజు, తహసిల్దార్ హరిబాబు ఉన్నారు.



## త్వరలోనే సలార్-2 షూటింగ్



ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'సలార్ పార్ట్-1: సీజ్ ఫైర్' గతేడాదిలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకొని కలెక్షన్ల వర్షం కురిపించింది. దేవాగా ప్రభాస్, వరద రాజమన్నార్‌గా పృథ్వీ రాజ్ సుకుమారన్ ఆకట్టుకున్నారు. దీని రెండో భాగం ఎప్పుడొస్తుందా అని ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. తాజాగా ఈ విషయంపై నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ అప్‌డేట్ ఇచ్చారు. మరికొన్ని రోజుల్లో దీని షూటింగ్ ప్రారంభం కానుంది. ప్రశాంత్ నీల్ చాలా జాగ్రత్తగా ప్లాన్ చేస్తున్నారు. 'సలార్2' కచ్చితంగా 2025లో విడుదలవుతుంది. తేదీ మాత్రం దర్శకనిర్మాతల నిర్ణయంపై ఆధారపడి ఉంది. దీనికి సంబంధించిన కొన్ని సీక్వెన్స్‌లను పూర్తి చేయడానికి నేను 'ఎల్2: ఎంపురాన్' నుంచి కొన్ని రోజులు బ్రేక్ తీసుకోవాలి' అని చెప్పారు. ఇటీవల నటుడు బాబీసింహా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సలార్ పార్ట్2 కథ సిద్ధంగా ఉందని.. ఏప్రిల్‌లో చిత్రీకరణను ప్రారంభించాలని భావిస్తున్నట్లు చెప్పిన విషయం తెలిసిందే. దీంతో త్వరలోనే ఈ ప్రాజెక్ట్ సెట్స్‌పైకి వెళ్తుందని అభిమానులు భావిస్తున్నారు. పార్ట్ 2ను 'శౌర్యాంగ పర్వం' పేరుతో తెరకెక్కించనున్నారు. ఎన్నో ప్రశ్నలతో మొదటి భాగాన్ని ముగించిన ప్రశాంత్ నీల్.. రెండో పార్ట్‌లో వాటికి ఎలాంటి సమాధానాలు చెప్పనున్నారు. ప్రభాస్ ప్రస్తుతం 'కల్కి 2898 ఏడీ'లో నటిస్తున్నారు. దీని చిత్రీకరణ తుది భాగానికి చేరుకుంది. భారీ అంచనాల మధ్య ఈ చిత్రం వేసవి కానుకగా మే 9న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. దీంతోపాటు మారుతి దర్శకత్వంలో 'రాజా సాబ్' లోనూ ప్రభాస్ నటిస్తున్నారు. రొమాంటిక్ హారర్ కామె డీ నేపథ్యంలో ఇది తెరకెక్కుతోంది. హను రాఘవపూడితో ఓ సినిమా లైనప్‌లో ఉంది.

## పెళ్లి గురించి ప్రచారం అక్కర్లేదనుకున్నాం: తాప్సీ

నటి తాప్సీఇటీవలే వివాహబంధంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని సీక్రెట్‌గా ఉంచడంపై ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. అది పూర్తిగా వ్యక్తిగత వ్యవహారమన్నారు. 'నా వివాహానికి సంబంధించిన విషయాలను వెల్లడించి అందరిలో ఆసక్తి పెంచాలని అనుకోవడం లేదు. దాని గురించి అందరూ చర్చించుకోవడం నాకు ఇష్టం లేదు. అందుకే బయటకు చెప్పలేదు. ఇది నా అభిప్రాయం మాత్రమే. ఈ విషయంలో నా భర్తకు మరో అభిప్రాయం ఉండొచ్చు. అందుకే మేము దీని గురించి మీడియా, సోషల్ మీడియాలో చెప్పలేదు. పెళ్లి చేసుకున్న సంగతిని ఎప్పటికీ రహస్యంగా ఉంచాలనే ఉద్దేశం మాకు లేదు. నా సన్నిహితులు, కుటుంబసభ్యులు మొదటి నుంచి దీనిలో భాగమయ్యారు. వాళ్లకు అన్నీ తెలుసు. వాళ్ల అంగీకారంతోనే చేసుకున్నాం. పెళ్లి అనేది జీవితంలో ఒకేసారి జరుగుతుంది. దాన్ని ఆనందంగా చేసుకోవాలని నిర్ణయించుకున్నా. ఆర్భాటాలకు చోటివ్వకుండా కొందరి సమక్షంలో ఒక్కటయ్యాం. నా పెళ్లి ఫొటోలు, వీడియోలను కూడా పంచుకోవడానికి ప్రస్తుతం సిద్ధంగా లేను. భవిష్యత్తులో అందరికీ షేర్ చేయాలనుకుంటే అప్పుడు పోస్ట్ చేస్తాను' అని చెప్పారు. మార్చి 23న ఉదయ్‌పుర్‌లో తాప్సీ-మథియాస్ బో వివాహం జరిగింది. ఇటీవల వీరి పెళ్లి వీడియో లీకవ్వగా అది వైరల్‌గా మారింది



సినిమా నినాదం నిఖార్సైన జర్నలిజం

### హాలీవుడ్ యాక్షన్
## మూవీ జోకర్‌కు సీక్వెల్

హాలీవుడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జోకర్ సినిమాకు సీక్వెల్ రానున్న విషయం తెలిసిందే. 'జోకర్: ఫోలీ ఏ డీక్స్' అంటూ ఈ సినిమా రానుండగా.. టాడ్ ఫిలిప్స్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం గ్రాఫిక్స్ పనుల్లో బిజీగా ఉంది. రీసెంట్‌గా ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా.. జోక్విన్ ఫీనిక్స్‌తో పాటు పాప్‌స్టార్ లేడీగాగా కనిపించి అలరించారు. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. ఇక ఈ టీజర్ గమనిస్తే.. జైల్‌లో ఉన్న జోకర్‌కి లేడిగాగా పరిచయం అవుతుంది. వీళ్ల పరిచయం ప్రేమగా ఎలా మారింది. ఆ తర్వాత ఏం జరిగింది అనే స్టోరీతో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ మూవీ సంగీత నేపథ్యంలో రానున్నట్లు టీజర్ చూస్తే అర్థమవుతుంది. ఈ చిత్రం అక్టోబరు4, 2024న థియేటర్లలోకి రానుంది.

## స్పీడ్ పెంచిన శర్వానంద్

రెండేండ్లుగా సైలెంట్ గా ఉన్న యువ హీరో శర్వానంద్ సినిమాల వేగం పెంచారు. ఏకంగా నాలుగైదుచిత్రాలు లైన్‌లో పెట్టాడు. తాజాగా అదే కోవలో మరో కొత్త చిత్రాన్నికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. చివరగా 2022లో ఒకే ఒక జీవితం సినిమాలో కనిపించిన ఆయన ఇప్పటివరకు మరే సినిమాలోనూ కనిపించలేదు. ఈ చిత్రం తర్వాత పెళ్లి చేసుకుని ఓ ఇంటివాడైన శర్వా తాజాగా తండ్రిగా ప్రమోషన్ కూడా పొందిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మనమే అనే చిత్రం షూటింగ్ లో శర్వా బిజీగా ఉండగా.. ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన పాట మంచి వ్యూస్ దక్కించుకుంది. తాజాగా తన జన్మదినం సందర్భంగా , 37 మరో రెండు చిత్రాలను ప్రకటించారు. ఇప్పుడు అదే కోవలో మరో కొత్త చిత్రాన్నికి గ్రాన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. గతంలో రానాతో ఘాజీ , వరుణ్ తేజ్‌తో అంతరిక్షం , విద్యుత్ జమ్వాల్ అనే బాలీవుడ్ చిత్రం రూపొందించిన యువ దర్శకుడు సంకల్ప్ రెడ్డి తాజాగా చాలా గ్యాప్ తర్వాత మరో సినిమా రూపొందిం చడానికి సిద్దమైనట్లు తెలుస్తోంది.సంకల్ప్ చెప్పిన కథ నచ్చడంతో శర్వానంద్ ఓకే చెప్పాడని ..ఈ చిత్రం పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కున్నట్లు, ఈ యేడాది చివరలో సెట్స్ పైకి రానునన్నట్లు సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి.



## ఓటిటిలోకి వచ్చేస్తున్న గోపీచంద్ భీమా

టాలీవుడ్ మాచో స్టార్ గోపీచంద్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం 'భీమా'. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ సినిమాకు కన్నడ దర్శకుడు ఏ హర్ష దర్శకత్వం వహించగా.. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రం మహా శివ రాత్రి కానుకగా మార్చి 8న ప్రేక్షకుల ముందు కు వచ్చి బాక్సాఫీస్ వద్ద యావరేజ్‌గా నిలిచింది. అయితే ఈ సినిమా తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఏప్రిల్ 25 నుంచి ఈ సినిమా తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. శ్రీసత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ ఈ సినిమాను నిర్మించగా.. 'సలార్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందించాడు. ప్రియాంక భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా అలరించిన ఇందులో వెన్నెల కిషోర్, రఘుబాబు, నాజర్, నరేష్ కీలకపాత్రల్లో నటించారు.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741